ఆంధ్రసాహిత్యపరిషత్ప్రకటితము—౧౨.

శ్రీ

ప్రాకృతభాషోత్పత్తి.

ఇది

విజయనగరము మహారాజావారి కళాశాలలో

సంస్కృతపండితులగు

శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యులవారిచే

రచియింపఁబడినది.

ఆంధ్రసాహిత్యపరిషత్తువారిచే ప్రకటింపఁబడినది.

పరిషత్పత్త్రికనుండి పునర్ముద్రితము.

౩౦౦ ప్రతులు.

చెన్నపురి:

బ్రిటిష్ మాడెల్ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

౧౯౨౧.

వెల, ౧౨ అణాలు.

శ్రీరస్తు.

ప్రాకృతభాషోత్పత్తి.

(పాలీభాషోత్పత్తి.)

ఆర్యమహాశయులార!

పూర్వమం దీపాలీభాష చిరకాల ముచ్ఛస్థితిలో నున్న దైనను బ్రకృత మందుఁ బాఠప్రవచనములు లేక ఖిలమయి యుండుటఁ గని దొరతనమువారు కలకత్తా మొదలగు గొప్పపట్టణములయం దున్న యాంగ్లేయ కళాశాలలలోఁ జదువు విద్యార్థిసంఘమునకు సంస్కృతము మొదలగుభాషలనువలెనె దీనిని గూడ రెండవభాషగా నేర్పాటుచేసియు, నీభాషలో వ్రాయఁబడిన ప్రాచీన గ్రంథముల నచ్చొత్తించియు దీని నుద్ధరించుచున్నారు. ఈభాషయందుఁ గొంత కృషి చేయవలయు నని నాకు నభిలాష గలుగుటచేఁ గొన్నాళ్లనుండి యీభాషా గ్రంథములను సంపాదించి చదివి యిపుడు దానిస్వరూపనిరూపణమును దెలియఁ జేయునొకవ్యాసమును వ్రాసితి. సావధానమనస్కులై చిత్తగింపుఁడు.

మనమతగ్రంథములు, పురాణములు, ఇతిహాసములు, మన్వాదిస్మృతులు, న్యాయవైశేషికాదిశాస్త్రములు, కావ్యములు, చంపువులు, నాటకములు మొదలగునవి యన్నియును సంస్కృతభాషలో వ్రాయఁబడియున్నవి. ప్రతిదినమందును మన మాచరించుసంధ్యావందనాది నిత్యకర్మలయందును, శ్రౌతస్మార్తాది కర్మవిశేషంబులయందును సంస్కృతభాషయే వాడుక చేయఁబడుచున్నది. విద్వాంసులు తర్కవ్యాకరణాదిశాస్త్రములయందు వాదములఁ జేయునపుడు సంస్కృత భాషతోనే వాదింతురు. భాషాపాండిత్యము గలవా రిప్పటికిని సంస్కృతభాషలోఁ గావ్యనాటకాదులను రచించుచున్నారు. ఈసంస్కృతభాష మన మెఱింగినస్థితి నొందునప్పటికి బహుకాలము పట్టినది. తొల్లి యీభాష యార్యుల భాషయై వెలసెను; గావున నార్యభాష యని పేరొందెను. ఈయార్యభాష చిరకాలము లోకమందు జనులు మాటలాడుభాషయై యుండె నని సమర్థించుట కనేకగ్రంథనిదర్శనము లున్నవి. అట్టినిదర్శనములలోఁ బ్రథమగణ్య మగుపాణిని సూత్రసమూహమువలననే యీయంశము స్పష్ట మగుచున్నది. ఆకాలమందు

వాడుకలో నున్నభాషకే సంబంధించిన నియమములను విధించు ననేకసూత్రములు పాణినికృతాష్టాధ్యాయిలోఁ గానవచ్చుచున్నవి. ఎట్లన; వాక్యస్యటేః ప్లుత ఉదాత్తః (౮-౨-౮౨) ప్రత్యభివాదేఽశూద్రస్య (౮-౨-౮౩) దూరాద్ధూతేచ (౮-౨-౮౪) హైహేప్రయోగేహైహయోః (౮-౨-౮౫) గురోరనృతోఽనంత్యస్యాప్యేకైకస్యప్రాచామ్ (౮-౨-౮౬) అప్లుతవదుపస్థితే (౬-౧-౧౨౯) ఇత్యాది సూత్రకదంబములో దూరాహ్వానమందు, అభివాదనమందు, వాక్యావసానమం దుండు నచ్చునకుఁ బ్లుతము వచ్చు నని చెప్పఁబడెను. ఆకాలమందు జనులు దూరస్థు లగువారిని బిలుచునపుడు, నభివాదన మొనర్చునపుడు, నిట్టినియమము లుండవలయు నని విధింపఁబడెను. మహాభాష్యమందుఁ బతంజలి వ్యాకరణమును జదువుటకు ముఖ్యప్రయోజనములఁ జెప్పుచు నసురులు "హేలయోహేలయ" అని యపశబ్దమును బ్రయోగించి పరాజయము నొందిరి. గావున "బ్రాహ్మణేన నమ్లేచ్ఛితవై - నాపభాషితవై, మ్లేచ్ఛోహవా ఏషయ దపశబ్దః" మ్లేచ్ఛమన నపశబ్దము గావున మనము మ్లేచ్ఛుల మనఁగా నపశబ్దముల సంభాషించువారలము కాకుండ వ్యాకరణముఁ జదువవలయు నని వ్రాసెను. ఇంతియకాక "వేదాన్నో వైదికాశ్శబ్దా స్సిద్ధాః లోకా ల్లౌకికాః" వేదమునుండి వైదికశబ్దములు, లోకమునుండి లౌకికశబ్దములు సిద్ధించినవి. "ఆహితాగ్నిరపశబ్దం ప్రయుజ్య సారస్వతీమిష్టిం నిర్వపేత్" ఆహితాగ్ని యపశబ్దముఁ బ్రయోగించినయెడల నందుకుఁ బ్రాయశ్చిత్తముగా సారస్వతేష్టి నొనర్పవలయు నని చెప్పియున్నాఁడు. క్రీస్తుశకమునకుముందు రెండవశతాబ్దములో వింధ్యహిమాచలములకు నడుమ నున్న "ఆర్యావర్త" మనుభూభాగమందు సంస్కృతభాష జనులవాడుకలో నున్నట్లుకూడ గ్రంథప్రమాణము కానవచ్చుచున్నది. ఈభాషను దప్పులు లేకుండ శుద్ధముగా భాషించువారు బ్రాహ్మణులు. వీరికే పతంజలి శిష్టు లని పేరిడెను. ఇది కాక మఱియొకవిశేషము కలదు. ఈసంస్కృతభాష గ్రంథములు వ్రాయుట కుపయోగింపఁబడుభాష (literary language) గా నుండుటయే కాక దీనిలోఁ బూర్వకాలమం దవాంతరభాషాభేదము లుండెనని (Dialectic variations) గూడ నూహించుటకుఁ గొన్నిగుఱుతులు కానవచ్చుచున్నవి. పాణినిసూత్రములలో "ఉదీచాంవృద్ధాదగోత్రాత్ (౧-౪-౧౫౭) ప్రాచామవృద్ధాత్ఫిఙ్బహులమ్(౪-౧-౧౬౦) బహ్వచఇఞః ప్రాచ్యభరతేషు(౨-౪-౬౬) అలంఖల్వోః ప్రతిషేధయోః ప్రాచాంక్త్వా(౩-౪-౧౮) ఉదీచాంమాఙోవ్యతీహారే(౩-౪-౧౯) ప్రాచాంష్ఫతద్ధితః (౪-౧-౧౭) ప్రాచాం

కటాదేః (౪-౨-౧౩౯) మాతరపితరావుదీచామ్ (౬-౩-౩౨) ప్రాచాం క్రీడాయామ్ (౬-౨-౭౪)" అని యౌత్తరీయపౌరస్త్యశాబ్దికుల భాషాభేదనియమములను దెల్పుచున్నాఁడు. "శీలికామిభిక్షాచరిభ్యోణః ఈక్షిక్షమిభ్యాం చేతివక్తవ్యమ్ ఆలస్యసుఖాహరణయోరితివక్తవ్యమ్ కప్రకరణే మూలవిభుజాదిభ్య ఉపసంఖ్యానమ్" ఇత్యాది వార్తికములయందుఁ గాత్యాయనుండు తా నున్న దేశములోఁ దన కాలమందు వాడుకచేయఁబడుభాషను గుఱించిననియమములను దెలుపుచున్నాఁడు. పతంజలి మహాభాష్యములో "శవతిర్గతికర్మా కంబోజేష్వేవ భాషితో భవతి. వికార ఏనమార్యా భాషంతే శవ ఇతి. హమ్మతిస్సురాష్ట్రేషు; రంహతిః ప్రాచ్యమధ్యేషు. గమిమేవ త్వార్యాః ప్రయుంజతే. దాతిర్లవనార్థే ప్రాచ్యేషు దాత్ర ముదీచ్యేషు" "నడచుట" అను నర్థము గల శవధాతువు కంబోజదేశమందే వాడుకచేయఁబడుచున్నది. అది యశుభ మని యార్యులు విడిచిరి. గత్యర్థకము లగు హమ్మధాతువు రహిధాతువు యథాక్రమముగా సౌరాష్ట్రదేశమందుఁ బ్రాచ్యమధ్యదేశమందు వాడుకచేయఁబడును.

ఆర్యులీయర్థమందు "గమ్" ధాతువునే వాడుకచేయుచున్నారు. అశ్వపాలకుఁ డొకఁడు "సారథి" యను నర్థ మిచ్చు సూతశబ్దముయొక్క వ్యుత్పత్తిని గుఱించి యొకవైయాకరణునితో వాదించినట్లు పతంజలి మహాభాష్యములో వ్రాసెను.

ఇదికాక సంస్కృతనాటకములలో నుత్తమమధ్యమనీచపాత్రలకు భాషాసంవిభాగముం జేయుటలో "పురుషాణామనీచానాం సంస్కృతం స్యాత్కృతాత్మనామ్। శౌరసేనీప్రయోక్తవ్యా తాదృశీనాంచ యోషితామ్। ఆసామేవతు గాథాసు మాహారాష్ట్రీం ప్రయోజయేత్। అత్రోక్తా మాగధీభాషా రాజాంతఃపురచారిణామ్। చేటానాం రాజపుత్రాణాం శ్రేష్ఠినాంచార్ధమాగధీ। ప్రాచ్యా విదూషకాదీనాం ధూర్తానాం స్యాదవంతికా." సాహిత్యదర్పణము.

ఉత్తములు విద్వాంసులు నగువారలు సంస్కృతమును, తత్సదృశ లగు స్త్రీలు శౌరసేనీభాషను, వీరే సంగీతగోష్ఠియందు మహారాష్ట్రభాషను రాజాంతఃపురచారులు మాగధీభాషను, చేటులు రాజపుత్రులు వణిగ్జనులు నర్ధమాగధిని, విదూషకాదులు ప్రాచ్యభాషను, ధూర్తు లవంతికను మాటలాడవలయు నని నియమము కలదు. ఈనియమము నాటకప్రణయనకాలముకంటెఁగూడఁ బ్రాచీనమైనట్లు మఱికొన్ని గ్రంథనిదర్శనములవలనఁ గానవచ్చుచున్నది. కా

వునఁ బైని వ్రాసిన హేతువులనుబట్టి చూడఁగా సంస్కృతభాష చిరకాలము లోకవ్యవహారభాషగా నుండె నని నిస్సంశయముగాఁ జెప్పఁగలము. ఏకాలమం దైన నేదేశమం దైనను జనులవాడుకలో నుండుభాష దానిస్వభావమునుబట్టియు జనులయుచ్చారణసౌష్ఠవమునుబట్టియుఁ గాలక్రమమున మార్పు నొందును.

పూర్వము ఋగ్వేదభాషలో వాడుకచేయఁబడినహంతవే, జీవసే, పిబధ్యై మొదలగు తుమున్నంతరూపములు, కరత్, పతత్, తారిషత్ మొదలగు లజ్ రూపములు, వ్యోమన్, నాభా మొదలగు సప్తమ్యేకవచన రూపములు, దేవాసః, విప్రాసః అను ప్రథమ బహువచన రూపములు, దేవేభి స్సుగేభిః మొదలగు తృతీయ బహువచనరూపములు నిప్పటిలౌకికసంస్కృతభాషయం దదృశ్యము లయినవి. పైనుండి వచ్చినయార్యు లీభరతఖండమందు వ్యాపించినతరువాత వీరితోఁ దఱచుసంబంధము గలిగియుండునీదేశపు టాదిమనివాసులు వీరిభాష నుచ్చరించుట కష్టముగాఁ గాన్పించుటచేఁ బలుకవలసిన విధముగాఁ బలుకలేక వర్ణలోపవర్ణవ్యత్యయాదులచే నాభాషను వికృతి నొందింపసాగిరి. ఇట్లు నా నాఁటికి మాఱుచుండెడి తమభాషాస్థితిని జూచి సంస్కరింపఁ దలంచి కొందఱు ఋషులు వర్ణోచ్చారణ, వర్ణసంధి మొద లగువానికి విశేషనియమముల నేర్పఱచి ప్రాతిశాఖ్యలను, మఱికొందఱు శబ్దవ్యుత్పత్తులను దెల్పునిఘంటువులను, మఱికొందఱు వ్యాకరణములను వ్రాసి యప్పటికి నిల్చియున్నభాష కంతకును నియమము లేర్పఱచి పునర్నవీకృతముగా సంస్కరించిరి. ఇది సంస్కరింపఁబడిన భాష యగుటచే "సంస్కృతభాష" యని పేరొందెను. ప్రాచీనార్యభాష యగు వైదికభాషకంటెఁ గొన్నివిషయములలో నిది విభిన్న మైనది గావునఁ బాణిన్యాచార్యుఁడు దీనికి లక్షణముఁ జెప్పునపుడు తన యష్టాధ్యాయిసూత్రములలోఁ బలుచోట్ల దీనిని భాష యనియే వాడెను. ఎట్లన; భాషాయాం సదవసశ్రువః, భాషాయాం శాసియుధిదృశిధృషిమృషిభ్యో యుజ్వాచ్యః, విభాషా భాషాయామ్, వాయద్వైతయోర్భాషాయామభయోచ్ఛాదనయోః (౪-౩-౪౩) పూర్వంతుభాషాయామ్, విభాషా భవద్భగవదఘవతామోచ్చావస్యఛందసిభాషాయాంచ." ప్రాచీనభాషను జెప్పునపుడు "మతువసోరుసంబుద్ధౌ ఛందసి (౮-౩-౧) ఛందసివా, ప్రామ్రేడితయోర్నిత్యంఛందసి (౬-౪-౮) అని ఛందశ్శబ్దమును బ్రయోగించెను. హర్షచరిత్రమందు బాణకవి స్వీయచరిత్రమును జెప్పుటలో "అభవంశ్చాస్యవయసా సమానాస్సుహృదస్సహాయాశ్చ। భ్రాతరౌ పారశవౌ చంద్రసేనమాతృషేణౌ। భాషాకవి రీశానః పరం మిత్రమ్" ఇచ్చట

భాషయనఁగాఁ బైని చెప్పఁబడినదానికే పేరు. శబ్దశాస్త్రతత్త్వనిర్ణేతయు వేదవ్యాకరణాది బహుగ్రంథకర్తయు నగు Macdonel మహాశయుఁడు తాను వ్రాసిన సంస్కృతవాఙ్మయచరిత్రము (History of Sanskrit Literature) లో నీభాషనుగుఱించి యిట్లు వ్రాసియున్నాఁడు.

" The later phase of the ancient language of India was stereotyped by the great grammarian Panini towards the end of the 4th century B. C. It came to be called, ' Sanskrit' the refined or elaborate, a term not found in the older grammarians but occurring in the earliest Epic, the Ramayana, Sundarakanda, 30th Sarga, 17th verse."

"అహం త్వతితనుశ్చైవ వానరశ్చ విశేషతః। వాచం చోదాహరిష్యామి మానుషీ మిహ సంస్కృతామ్। యది వాచం ప్రదాస్యామి ద్విజాతి రివ సంస్కృతామ్। రావణం మన్యమానా మాం సీతా భీతా భవిష్యతి" సంస్కృతాం—గీర్వాణాం గీర్వాణభాషయా వ్యవహారే దోషమాహ యదీతి.

(శ్రీధరీయ గోవిందరాజీయ వ్యాఖ్యానములు.)

The older grammarians, themselves from Yaska onwards, speak of this classical dialect as Bhasha, the speech, in distinction from Vedic." *Weber's History of Sanskrit Literature.*

వీబరుపండితుఁడుగూడఁ దాను వ్రాసిన సంస్కృతవాఙ్మయచరిత్రములో "సంస్కరింపఁబడిన యొకభాష యుండె ననియు దానినుండి ప్రాకృతభాషలు పుట్టిన" వనియు వ్రాసియున్నాఁడు.

" In this way there gradually arose new vernaculars, proceeding directly from the Bhasha, specially so called down even to modern times; whereas the grammatically refined Bhasha afterwards lost this title and substituted for it the name Sanskrita-bhasha.

Weber's History of Sanskrit Literature pp. 177.

పైని జెప్పినరీతిగా నీభాష కాలక్రమమున ననేకవిధములుగా మాఱినది. సంస్కృతవాఙ్మయములోని ప్రాచీనగ్రంథములను నవీనగ్రంథములను బాగుగ విమర్శించినచోఁ బ్రాచీనభాషకు నవీనభాషకు మిగుల వ్యత్యాసము గానవచ్చును. నవీనులలోఁ గొప్పనైయాయికుఁ డనుప్రసిద్ధిఁ గాంచిన గదాధరభట్టాచార్యునిగ్రంథముల శైలికిని న్యాయవైశేషికతంత్రకర్త లగుకణాదగౌతమవాత్స్యాయనుల శైలికి నెంతవ్యత్యాసము గానవచ్చుచున్నదో, శబరస్వామి రచించినపూర్వమీమాంసాసూత్రభాష్యమునకుఁ బార్థసారథిమిశ్రి వ్రాసిన

శాస్త్రదీపికకు నెంతయంతరమొ, పతంజలిమహాభాష్యమునకు నాగోజీభట్టుని గ్రంథభాషకును నెంతభేదమున్నదో బహుశ్రుతు లగుమిముబోటిబుధవర్యులే యెఱుంగుదురు.

భాషను వ్యవహరించుమనుష్యులయుచ్చారణాసామర్థ్యము, అనవధానత, అజాగరూకత, అశిక్షితత్వము మొదలగునవి భాషను మార్చుటకు ముఖ్యమయినహేతువులు. ఇట్లొకభాష యుచ్చారణాసౌష్ఠవముచే వికృతినొంది మఱియొకభాషగా నగుటకుఁ గొన్నిస్వరనియమము లున్నవి. దీనికే స్వరశాస్త్ర (Phonology) మని పేరు. ఇది శబ్దశాస్త్రము (Philology) లో నేకదేశము. నేనిఁక ముందుఁ బ్రతిపాదింపఁబోవువైకృతభాషోత్పత్తి కిదియేమూలము గావున నాయక్షరములమార్పులు, నాస్వరనియమములను గొన్నింటి నిచట నుదాహరించుచున్నాఁడను. "ఊరినడుమ" అని చెప్పుటకు "గ్రామ", "మధ్య" అను రెండుపదము లుండవలెను. ఈపదద్వయమును సమాసముగాఁ జేసినచో "గ్రామమధ్య" అని యగును. యుక్తముగా నుచ్చరించుట కలవాటు లేనివాఁడు, అశిక్షితుఁడు, ప్రమాదముతో నుచ్చరించువాఁడు "మధ్య"కు "మజ్ఝ" యనికాని "మద్ధ" యనికాని పలుకును. మరల నీశబ్దరూపము, "మాజ్ఝ" లేక "మాధ" యని మాఱి యంతతో నిలువక "మా" లేక "మహ" యయి కొనకు "మా" లేక "మే" యయినది. ఇట్లు గ్రామమధ్యశబ్దము "గామమా" లేక "గామమే" యని మాఱినది. గూర్జరీ, హిందీ, మహారాష్ట్రిభాషలలో నిదియే రూపము. ఇట్లే కుంభకారశబ్దము తప్పైనయుచ్చారణచే "కుంభార" యయినది. ఈకుంభారశబ్దమును వాడుకచేయుమనుష్యులు, కుంభ మనఁగా, కడవ, కార యనఁగా దానిని జేయువాఁడు ననుజ్ఞానము లేనివారై "చేయువాఁడు" అనునర్థ మిచ్చునొకప్రత్యయ మని తలంచెదరు. పైనిజూపించిన "గామమే" అనుదానిలో మే అనునది, "కుంభార" అనుదానిలో "ఆర" అనునదియుఁ బూర్వము స్వతంత్రశబ్దములై యుండి కాలక్రమమున నొకరీతిప్రత్యయము లయిపోయినవి. ఈరీతిగా నొకప్పుడు భిన్న మయినయర్థము గలస్వతంత్రశబ్దములు కొంతకాలమునకుఁ దరువాతఁ బ్రత్యయత్వము నొందినవి. సంస్కృత భాషలలోఁ గూడ నిట్టిశబ్దరూపము లున్నవి. ఎట్లన; గోష్ఠ మనఁగా గోవు లుండుస్థానమునకుఁ బేరు. కాలక్రమమున నిది "గోష్ఠజాదయఃస్థానాదిషుపశునామభ్యః" అని పశువాచకము లగుశబ్దములకంటెఁ బరమైన "గోష్ఠచ్" ప్రత్యయము మునుపటియర్థమును బరిత్యజించి "అశ్వగోష్ఠమ్", "ఖరగోష్ఠమ్"

ఇత్యాదులయందుఁ గేవలస్థానపరముగా వాడుకలోనికి వచ్చెను. అట్లే "ద్విత్వే గోయుగచ్" గోయుగ మనునది రెండుగోవు లనుతొంటియర్థమును విడిచి ప్రత్యయమయి ద్విత్వమును దెలియఁజేయునది యయ్యెను. ఉదా. "ఉష్ట్రగో యుగమ్" "షట్త్వేషడ్గవచ్". అశ్వషడ్గవమ్ - ఆఱుగుఱ్ఱము లని యర్థమిచ్చు చున్నది. (అష్టాధ్యాయి ౫-౨-౨౯) ఏభాషలోనైనను సుబంతప్రత్యయము లను గాని తిజంతప్రత్యయములను గాని సరిగా విమర్శించి చూచినయెడల నవి యన్నియు నీరీతిగానే పుట్టిన వని నిశ్చయింపవచ్చును. మనప్రాచీనులు "నే నిపుడు చేయుచున్నాను" అని చెప్పవలసి వచ్చినపుడు (కృ = చేయుట, ను = ఇపుడు, మి = ఉత్తమపురుషప్రత్యయము) అను నీమూఁడుపదములను గలిపి "కృనుమి" అని పలుకుదురు. తరువాతఁ జెవి కింపుగా నుండుటకు దానిని "కృ ణోమి" అని మార్చిరి. ఇట్లు కృణోతి, కృణోషి, కృణుతః మొదలగు రూప ములు సిద్ధించినవి.

సంస్కృతములో లుడర్థమందు (భవిష్యదర్థకము 2nd future) ధాతువు నకు "స్య" అనునది చేర్పఁబడును. దా + స్య + తి, ఈ స్య యనునది ప్రాయిక ముగా 'అస భువి' 'యా ప్రాపణే' అనుధాతుద్వయసంమేళనమునలనఁ బుట్టిన దని మన మూహింపవచ్చును. భవిష్యదర్థకమును దెలియఁజేయుటకు మనప్రా చీను లూహించిన యుపాయమిది. 'దాస్యతి' అనుతిజంతరూపమునకు మొదటి యర్థము "వాఁడిచ్చుచుండుటకుఁ బోవుచున్నాఁడు". వాఁడింక నియ్యలేదు; ఇచ్చుటకుఁ బోవుచున్నాఁ డని యర్థము. ఆంగ్లేయభాషలోఁ గూడ నీజాతీ యము (idiom) ప్రచురముగా నున్నది. ఎట్లనినః— I am not going to stay here to-morrow. (రేపు నే నిచట నుండఁబోను).

ఈసంస్కృతధాతురూపము, ప్రకృతి యగుసంస్కృతమునుండి వికృతి నొంది పుట్టినభాషలలో, దాస్సతి, దాస్సది, పిమ్మట దాస్సఇ, మఱికొంతకాల మునకు దాసఇ, దాహఇ, దాఇ, దే అని క్రమముగా మాఱినది. ఇట్లు సంభ వించెడు నీస్వరనాశము (phonetic decay) మొట్టమొదట దిద్దఁబడకపోయిన యెడలఁ గ్రమముగా బలిష్ఠమయి కొంతకాలమునకు భాషను శుద్ధముగామార్చి పైవారి కెవ్వరి కర్థముగాకుండఁ జేయును. కావున మనుష్యులు స్వభాషను మాటలాడునపు డుచ్చారణలో మిక్కిలి జాగరూకు లయి యుండవలెను. కొన్ని తెగలవారు స్వభాషను గుఱించి మిగుల జాగ్రత్త గలవారై మార్పున కెంత మాత్ర మెడ మియ్యరు. ఒకజాతివారు మఱియొక జాతివారితో గాఢ మగు

సంబంధమును గలిగి యున్నచో వారిభాష వీరికి వీరిభాష వారికి నన్యోన్యము సంక్రమింప నాయాయిభాషాపదముల నుచ్చరించుట వారి కలవాటు లేక మఱి యొకరీతిగా నుచ్చరింపఁగా భాషకు వైరూప్యము సంభవింపక మానదు.

కావునఁ బై నుపపాదింపఁబడిన రీతిగా స్వరవ్యత్యాసము (Phonetic change) స్వరభ్రంశము (phonetic decay) మొదలగువానిచే సంస్కృతశబ్దములు మాఱిమాఱి కాలక్రమమునఁ గ్రొత్తభాషలుగా నేర్పడినవి. ఇవి గూర్జరి, మహారాష్ట్రి, మాగధి, శౌరసేని యని పలుతెఱఁగులుగా నున్నవి. ఆయాయి దేశములయం దవి వ్యవహరింపఁబడుటచే వాని కాదేశనామములు కలిగెను.

ఈభాష లన్నిటిలో "పాలీ" యనునది వ్యాకరణనియమములయందు శబ్దసాదృశ్యమందుఁ దక్కినప్రాకృతభాషలకంటె సంస్కృతభాషకు మిక్కిలి దగ్గఱగా నున్నది. ఈ భాష పూర్వకాలమందు హిందూదేశములో నార్యులు వాడుకొనుభాషలలో నొక టని గాని లేక ప్రాకృతభాషలలో నొక టని గాని చెప్పవచ్చును. దీనిస్వరూపమును విమర్శింపఁగా నిది సంస్కృతభాషనుండి మొదట వెలువడిన భాషగాఁ గానవచ్చును. ఇది మగధదేశవాసుల భాష కావున మాగధి యని కూడ వ్యవహరింపఁబడుచున్నది. సంస్కృతభాషలో పాలీ శబ్దమునకుఁ బంక్తి యని కాని పరంపర యని కాని యర్థము. కొందఱీ శబ్దము పల్ ధాతువునుండి పుట్టిన దనియు మఱికొందఱు ప్ర + ఆళి = ప్రాళి (ప్రకృష్ట మగుసమూహము) యనుశబ్దము చెడి పాలీ యయిన దనియును జెప్పుదురు. దక్షిణమం దుండుబౌద్ధులు తమ పవిత్రమతగ్రంథములకు పాలీ యని పేరిడిరి. ఈ సంజ్ఞ మొదట వారివేదగ్రంథములకే వర్తించి కొంతకాలమునకుఁ దరువాత మూలగ్రంథములకు వ్యాఖ్యానగ్రంథములకుఁ గూడ వ్యాపించెను. ఇపుడు పాలీభాష యనఁగా మూలగ్రంథముల భాష యని పేరు. పాలీశబ్దము ప్రాచీనకాలమందుఁ గేవలమతగ్రంథపరమై యుండెను. ప్రాచీనదక్షిణబౌద్ధ మతగ్రంథములయం దీమతభాషకు మాగధి యనియే పేరు కానవచ్చుచున్నది. ఏకాలమం దేదేశమం దీభాష పుట్టెనో యాసంగతి కూడ నిశ్చయముగాఁ దెలియదు. ఇప్పటికి నాయంశము వివాదాధ్యాసిత మై యున్నది. ఈ విషయమయి Oldenbery, Westergard అను పాశ్చాత్యమహాపండితుల యభిప్రాయము మన కవశ్యముగా స్వీకరణీయము. ఇది సంస్కృతమునుండి పుట్టిన యొకవైకృతభాష యనియు నశోకుని పుత్త్రుఁడగు మహేంద్రపాలుని రాజ్యపరిపాలనకాలమందు మాళవదేశమునకు రాజధాని యైనయుజ్జయినీపట్టణమందు

వ్యవహరింపఁబడుచుండెననియు నీభాషలో వ్రాయఁబడిన "వినయపిటక" మను బౌద్ధమతగ్రంథ మశోకపుత్త్రుఁ డగుమహేంద్రపాలునికి ముందు నూటయేఁబది సంవత్సరము లనఁగాఁ గ్రీస్తుకు ముందు నాల్గవశతాబ్దమం దున్నట్లు బౌద్ధమత గ్రంథనిదర్శనము కల దనియుఁ బూర్వోక్త లగునావిద్వద్వరులు సోపపత్తికముగ సమర్థించిరి. ఎట్లైన నీభాష రెండువేలసంవత్సరములనుండి వాడుకలో లేనిభాష (dead language) యయ్యెను. పాలీ, మాగధీభాషలోనుండి పుట్టిన యొక యవాంతరభాష యనియుఁ బూర్వము గౌతమబుద్ధుఁ డీభాషలోనే తనశిష్యులకు స్వమతమును బోధించె ననియు నొక సంప్రదాయము కలదు. మొదట గ్రామ్య భాషగా నున్నయీమాగధీభాషను దనుమతోద్ధారకుఁ డైనబుద్ధుఁడు తనబుద్ధి ప్రభావముచే శ్రేష్ఠ మయినభాషగాఁ జేసె నని బౌద్ధు లందఱును, యూదియా దేశస్థులు బైబిలులోని మొదటి యధ్యాయపంచకము (pentatench) నెంతభక్తి గౌరవములతోఁ జూతురో యంతభక్తితో నీభాషను జూతురు. వాఙ్మయము వలననే కదా భాష కౌన్నత్యము కలుగుట. ఇప్పు డున్న పాలీవాఙ్మయ మతివిస్తృతముగా నున్నది. శబ్దశాస్త్రజ్ఞుని (philologist) కిఁ జరిత్రకారుని (historian) కిఁ బ్రాచీనకథావళీతత్త్వజిజ్ఞాసువు (student of comparative mythology) నకును నిది మిక్కిలి వినోదకరముగా నుండును. ఇంత వాఙ్మయములో నైరోపాదేశస్థు లెఱింగినది స్వల్పమే. ౧౭వ వర్షశతకమందు లాలోబికి యను ఫ్రెంచిదేశపు విద్వాంసుఁ డొకఁ డిట్టిభాష యొక టున్న దని మొదటఁ గనుఁగొని తక్కిన పాశ్చాత్యపండితుల కందఱకుఁ దెలియఁజేసెను. ఈపాలీవాఙ్మయమును మూఁడు పెద్దతరగతులుగా విభజింపవచ్చును. మొదటిది బౌద్ధుల వేదములు, ఇవి ప్రాచీనతమములు; రెండవది క్రీస్తువెనుక నయిదవశతకమందు బుద్ధఘోషుఁ డనువాఁడు వ్రాసిన సర్వబౌద్ధగ్రంథముల వ్యాఖ్యానములు; మూఁడవది చరిత్రగ్రంథములు మొద లగునవి. క్రీస్తువెనుకఁ దృతీయశతకము మొదలుకొని నేఁటివఱకు వీనికాలము.

బౌద్ధవేదములకు "త్రిపిటిక" లని పేరు. త్రిపిటిక లనఁగా మూఁడు గంపలు. అవి వినయపిటక, సూత్రపిటక, అభిధర్మపిటకయు నని మూఁడు. ఈమూఁడింటిలో వినయపిటకము బౌద్ధమతగురువుల నియమములను దెలుపునది. ఇది మతాధిపతు లెట్లు నడచుకొనవలయునో యాయంశములను దెలియఁజేయుటయే కాక గౌతమబుద్ధుని చరిత్రమును గూడ విపులముగాఁ జెప్పుచున్నది. గౌతమబుద్ధుఁడు నతనిమతబోధకులుఁ బరుల కుపదేశించిన ధర్మ

ములు, జాతకకథలు, తక్కినమతగురువు లప్పు డప్పుడు రచించిన సూత్రములు మొద లగునవి సూత్రపిటకములో నున్నవి. మతాచారనిరతి కపేక్షిత మగు నాన్వీక్షకీవిద్య నభిధర్మపిటక వివరించుచున్నది. ఈత్రిపిటకల కనేకప్రతు లున్న వనియు వానిలోఁ గొనది క్రీస్తుకు ముందు ౩౦౯వ సంవత్సరములో నశోక చక్రవర్తి యధ్యక్షతక్రింద జరుపఁబడిన మూఁడవబౌద్ధమతసభలో సరిగా దిద్దఁ బడె ననియు బౌద్ధచరిత్రకారులు వ్రాసియున్నారు.

త్రిపిటకలకుఁ దరువాతఁ బ్రధానబౌద్ధమతగ్రంథములు, బుద్ధఘోషుని వ్యాఖ్యానములు. మతబోధకుఁ డగుమహేంద్రుఁడు క్రీస్తునకు ముందు ౩౦౭వ సంవత్సరములో సింహళద్వీపమునకుఁ బోవునపుడు త్రిపిటకలనే కాక "అర్థ కథ" యనువేరుగల బుద్ధఘోషవ్యాఖ్యానములను గూడఁ దనతోఁ దీసికొని పోయెను. మహేంద్రుఁడు సింహళద్వీపవాసుల నందఱ బౌద్ధమతములోఁ గలి పినపిమ్మట నీపాలీగ్రంథముల నన్నింటిని సింహళభాషలోనికి మార్చెను. ఇట్లు మార్పఁబడిన యీగ్రంథము లనేకాబ్దశతములకాలము సింహళద్వీపవాసులచేఁ జదువఁబడినవి. ఈహేతువుచేఁ గాలక్రమమున పాలీగ్రంథము లంతరించినవి. బౌద్ధమతస్థులలో లోకాతిశాయి పాండిత్యము గలబుద్ధఘోషుఁడు క్రీస్తుతరు వాత నయిదవశతమందు మహేంద్రుఁడు సింహళభాషలోనికి మార్చిన వ్యా ఖ్యానముల నన్నింటిని మరల పాలీభాషలోనికి విపరిణామము చేసెను. కొంత కాలమున కాసింహళభాషానూదితగ్రంథములు నశింపఁగా బుద్ధఘోషుఁడు మార్చినపాలీభాషాగ్రంథములే యిప్పటికిని మిగిలినవి. పాలీవాఙ్మయములోని శేషించిన గ్రంథములు మీఁదఁ బేర్కొనఁబడిన వానివలె నంత ప్రధాన మయినవి కావు. వానిలో ముఖ్యము లయినవి "దీపవంశము" "మహావంశము" నని ప్రసిద్ధమైన చరిత్రగ్రంథములు. ఇవి క్రీస్తుశకమునకు ముందిభరతఖండపు చరిత్రమును దెలుపుటకు మూలప్రమాణభూతము లయినవి. దీనితరువాతఁ జెప్పఁదగిన గ్రంథము "మిళిందపన్హా" (మిళిందప్రశ్న) ఈప్రసిద్ధగ్రంథ మెట్లు పుట్టినదో మనకుఁ దెలియదు గాని యిది మిగులఁ బ్రాచీన మైన దని నిశ్చయ ముగాఁ జెప్పఁగలము. ఎట్లన; బాక్ట్రియాదేశపు రా జైన "మియాండ" రే యితఁ డని నిశ్చయింపఁబడినది. మిళిందుఁ డనురాజు బౌద్ధమతమును దెలిసికొనఁ గోరి నాగసేనుఁ డనుబౌద్ధమతపండితు నడిగినప్రశ్నలు, వానిసమాధానములు, గ్రీకుదేశపురాజుల నామధేయములు, మొద లగునవి దీనిలో సవిస్తరముగాఁ బ్రతిపాదింపఁబడినవి. ఈమిళిందుఁడు క్రీస్తుకు మున్ను ద్వితీయశతకాంతమందు

భరతఖండములోఁ గొంతభాగమునకుఁ బరిపాలకుఁడై యుండె నని గ్రీకుచరిత్ర కారులు వ్రాసియున్నారు. తరువాతఁ జెప్ప నర్హ మగుగ్రంథము బుద్ధఘోషుని "విశుద్ధిమార్గము". ఇది బౌద్ధమతసిద్ధాంతములను సాకల్యముగ బోధించెడు నొకనిఘంటు వని చెప్పవచ్చును. ఈపాలీభాష కనేకగ్రంథకర్త లనేకవ్యాకరణ ములను వ్రాసియున్నారు. వానిలోఁ గాత్యాయనవ్యాకరణము ప్రాచీనమైనది ముఖ్యమైనది. ఈకాత్యాయనునికాలము నిర్ణయించుట కాధారము లెవ్వియుఁ గానరావు. ౧౨వశతకమందు సింహళదేశపు పండితుఁ డొకఁ డమరసింహుని నామలింగానుశాసనము ననుసరించి "అభిధానప్రదీపిక" యను నొకనిఘంటు వును వ్రాసెను. ఈభాష కి దొకటియే నిఘంటు.

పాలీపద సమూహమును సంస్కృతపదసమూహమును నొకచో టనిడి బాగుగఁ బరీక్షించినయెడల నైదువంతుల పాలీశబ్దజాలమునకు రెండువంతులు శుద్ధసంస్కృతశబ్దములే కానవచ్చును. ఎట్లన; నిదాన, నాగ, బుద్ధ, అనట, అవి, జనపద, గంగ, గంధ మొద లగునవి. సుత్త (సుప్త) పజాపతి (ప్రజాపతి) నగ్గ (నగ్న) సామగ్గి (సామగ్రీ) గిద్ధ (గృధ్ర) మిత్త (మిత్ర) మొదలగునవి యించుకంత మార్పుఁ జెందినవి. హెత్థ (అధస్తాత్) పారుపతి (ప్రావరంతి) అల్లా (ఆర్ద్ర) తాలిస (చత్వారింశత్) మొద లగుశబ్దము లేమూలము నుండి పుట్టినవో మనము పోల్చుకొన లేనంత వికృతి నొందినవి. మొదటి రెండుతరగతుల శబ్దములే పాలీభాషలో హెచ్చుగా నున్నవి. కాని మన యిప్పటి సంస్కృభాషాపదములకంటె మిగులఁ బ్రాచీన మైనవియు, వేదభా షలోఁ గనఁబడునవియు నగు కొన్నిశబ్దరూపము లీపాలీయందుఁ గానవచ్చుచు న్నవి. అవి యెవ్వియన, తుమర్థే సే, సే౯, అసే, అసే౯, క్సే, కసే౯, అధ్యై, అధ్యైన్, కధ్యై, కధ్యై౯, శధ్యై, శధ్యై౯, తవై, తవేజ్, తవేనః. వేదభా షలో నీప్రత్యయములు తుమర్థమందు ధాతువులకుఁ బరముగా వచ్చును. అట్లు రాఁగానే తవే, కేతవే, హేతవే యనురూపములు సిద్ధించును. ఇట్టి తుమున్ప్ర త్యయరూపములు, త్వానప్రత్యయాంతములగు కత్వాన, సుత్వాన మొదలగు ల్యబంతరూపములు, అదశ్శబ్దమునకు షష్ఠ్యేకవచనరూప మగు ఇమస్య (ఇమ స్స) అనునది, గోశబ్దమునకు గోనామ్ అనుషష్ఠీబహువచనరూపము, త్రి అను దానికి త్రీణామ్ అనుషష్ఠీబహువచనరూపము, కృధాతువునకు "కరత్" అను లఙ్ప్రథమపురుషరూపము, బుద్ధేభిః, దేవేభిః అనుతృతీయాబహువచనరూప ములు, దీనిలోఁ దఱచుగా వాడుక చేయఁబడుచున్నవి. ప్రాచీనసంస్కృతభా

షలో గురుశబ్దమునకు "గరు" అని రూపాంతరము కలదు. పాలీలోఁ గూడ నీ శబ్దరూప మున్నది. ఈరూప మెట్లు వచ్చెనో యని మాకు విచికిత్స జనించి నచో సకలభాషలకు మాతృస్థానాపన్న యగు హిందూజర్మానిక్భాషవలనఁ (Indo-Germanic) బుట్టినవి. దీనికి సోదరీభూతములు నైన Latin, Greek, Lethunian, Gothee మొదలగుభాషలలో నీగురుశబ్దరూప మెట్లుండునో విచారింపుఁడు. Greek-Barus, Lat-grarus ఇత్యాదిశబ్దములయం దకారము కాన వచ్చుచున్నది. మొదట లోపించిన అకారముయొక్క జాడ గురుశబ్దమునుండి పుట్టిన గరీయస్, గరిష్ఠ, గరిమ మొదలగు రూపములయందుఁ గానవచ్చు చున్నది. పాలీలో "అస్స" అనునది విధిలిఙ్రూపము (Potential mood) వాఁడుండవలె నని యర్థము. అర్థమందు శబ్దరూపమందు దీనితో సరియైనది అకారము లోపింపనిది యగు గ్రీకుభాషాపదరూపము "అసిక" అనునది "స్యాత్" అనుసంస్కృతధాతురూపమం దున్న అకారము లోపించినది. ఇట్లు మిగులఁ ప్రాచీనము లయినయీపాలీశబ్దవిశేషములు పరసంబంధము గలహిందూజర్మానిక్భాషలసహాయమువలన విమర్శించినచో శబ్దతత్త్వము స్పష్ట మగును. మొదట బుద్ధుఁడు తనశిష్యుల కీభాషలో స్వమతధర్మముల నుపదేశించుటచే నీభాష కిట్టి పావనత్వము, శ్రేష్ఠత, ఔన్నత్యము కలిగిన దని బౌద్ధులు దీనిని శ్లాఘింతురు. Latin భాషతో సంబంధించిన ఇటాలియన్భాషకు సంస్కృతముతో సంబంధించినపాలీభాషకుఁ గలవింత యగుసాదృశ్యము నీప్రస్తావనయందుఁ గొంత వర్ణింపక విడువరాదు. పదుమూఁడవహాయనశతకమం దిటలీదేశములో Latin భాష అత్యుచ్ఛదశలో నుండెను. దానిలో నగణేయము లగుకావ్యములు నాటకములు శాస్త్రములు మొదలగునవి వ్రాయఁబడెను. చిరకాల మది పండితసంఘము మాటలాడుభాష యై యుండి కాలక్రమమున నాయుచ్ఛస్థితిని గోల్పోయి యప్పుడప్పుడు రాజాస్థానములయందు మతకర్మానుష్ఠానసమయములయందు వినియోగింపఁబడునవస్థకు వచ్చెను. ఇట్లు కొంతకాలము కడచినపిమ్మట Piedmontisa భాషయొక్క పారుష్యము, Neapolitan భాషయొక్క అనునాసిక వర్ణముల యుచ్చారణదుశ్శకత్వము టస్కన్భాషయొక్క సారళ్యము, మార్దవము, ధారావాహిత్వము మొదలగు సదసల్లక్షణములతోఁ గూడిన యనేకగ్రామ్య భాషలసమూహ మొకటి ఇటలీదేశపుఁబ్రజలు మాటలాడుభాషగా నేర్పడెను. Latin భాష క్షీణదశ నొందఁగా నీయవాంతరభాషలు చిరకాలము వృద్ధినొందినవి. ఇంతలో గ్రంథములు వ్రాయుటకుఁ దగిననూతనభాషయొక్క జనన

సమయము ప్రత్యాసన్నమాయెను. ఆసమయమందు Dante కవీశ్వరుఁ డనశ్వ రయశఃప్రదాయి యగు Divina Commedia అను నుత్తమగ్రంథమును వ్రాయు టకుఁ దగిననాగరకత, మార్దవము, కోమలవర్ణసందర్భము గలయొకభాష నెంచు కొని దానిని ఘనత నొందించెను. ఆ Latin భాషయే సంస్కృత మనియు, Tuscan భాషయే పాలీ యనియు, ఆ Dante కవిపుంగవుఁడే గౌతమబుద్ధుఁ డనియు నా Divina Commedia అనుగ్రంథమే యీత్రిపిటక లనియు నూ హించుకొనుఁడు. బుద్ధునికాలమందు మగధదేశ మిండియాలో గొప్పనాగరక దేశములలో నొకటియనియును, ఇటలీదేశపుభాషలలో Tuscan భాష యెట్లు సర్వజనాదరణీయ మయ్యెనో యట్లే ప్రాకృతభాష లన్నిటిలో మగధదేశపుభాష సర్వజనశ్లాఘాపాత్ర మయ్యె ననియుఁ జెప్పుటకుఁ బ్రబలప్రమాణములు కలవు.

పాలీకి మాతృభాషాత్వసమర్థనము.

పాలీ, మాతృభాష (vernacular) యని యిదివఱకు మనము చరిత్రము వలనఁ దెలిసికొని యున్నాము. ఇఁక నాభ్యన్తరప్రామాణ్యము (internal evidence) వలన నాయంశము స్థిరీకరింపఁబడును. దీనివ్యాకరణమును శబ్దజాల మును సూక్ష్మదృష్టితో విమర్శించినయెడల దీనిమాతృభాషావిశేషలక్షణము రుజువుచేయఁబడును. ఈభాషను మాటలాడుజనులు తఱచుగా అత్రజ (ఆత్మజ) వీమాంస (మీమాంస) నిసదా (దృషద్) జలాబు (జరాయు) పారుపన (ప్రావరణ) మకస (మశక) అగ్గినీ (అగ్ని) పింజ (పిచ్ఛ) భము (భ్రూ) సుంసు మార (శింశుమార) మొదలగుశబ్దములను వ్యవహారములో నుపయోగించుట వలనను, ఒకరీతిసంధి యున్నను, సంస్కృతసంధికిఁ గల యక్షరవ్యత్యాసము కఠిననియమములు దీనిలో లేకుండుటవలనను, అగ్గిని, అగ్గి, గిని, సాన, సోన, సూన, స్వాన (శ్వాన) చతుద్దశ, చుద్దశీ, చద్దశ (చతుర్దశ) సునిసా, సుంహా, హుసా (స్నుషా) భవిస్సతి, హెస్సతి, హేహితి, భొస్సతి, హొస్సతి (భవిష్యతి) మొదలగు శబ్దములలో నొక్కొకదానికి మూఁడేసినాలుగేసిరూపము లుండుట వలనను, నీభాష మాతృభాష యని దృఢముగా సమర్థింపఁబడుచున్నవి. వీని యందు జాతీయపౌష్కల్యము, జనవ్యవహారోచితసరణియుఁ గూడఁ గలదు.

సంస్కృతవాఙ్మయమందుఁ గావ్యములు, నాటకములు, పురాణములు, శాస్త్రములు, వీనివ్యాఖ్యానములు మొదలగునవియే విశేషముగా వ్రాయఁ బడియున్నవి; కాని ప్రాచీనవాస్తవచరిత్రమును దెలియఁజేయు సుబోధ మగు

నాఖ్యాయికలు, సంవాదములు, నీతికథలు, నుపాఖ్యానములు నంతగా వ్రాయఁబడియుంటలేదు. పాలీవాఙ్మయము దీనికిఁ గడువిజాతీయ మయినది. ఇందులో మూఁడువంతులకంటె నెక్కుడుగా బుద్ధునిచరిత్రము, అతఁడు స్వమతమును శిష్యులకు బోధించినక్రమము, అతనిశిష్యులకథలు, నీతులు, అప్పటిసాంఘికస్థితి, ధర్మము, వైరాగ్యము బోధించెడునుపాఖ్యానములు, ప్రతిమనుజుఁడు ముఖ్యముగాఁ జదివి తెలిసికొనఁ దగినవి విస్తారముగా వ్రాయఁబడియున్నవి. సంస్కృతభాషలోఁగూడఁ గానరాని కొన్నినూతనశబ్దము లిందులోఁ గానవచ్చుచున్నవి. అవి యెవ్వియనిన:—

1. పణ్ణాకార = కానుక.
2. సంగనికా = సభ.
3. సంప్రవక్త్ర = మిత్రుఁడు.
4. వివచనం = పర్యాయపదము.
5. అన్యదస్తు = నిశ్చయముగా.
6. కథికా = సంభాషణము.
7. సహావ్యతా = సహవాసము.
8. సప్రాయ = ఉపకారకమయిన.
9. విభాషా=మాటలచేభయపెట్టుట.
10. ఏకాంసిక = నిశ్చయము.
11. ప్రణీత = మధురమైన.
12. ఆలోకసంధి = గవాక్షము.

మొదలగునవి.

ఈభాష శబ్దజాలమందే హెచ్చుమార్పు నొందినది. దీనియందు ఋ, ౠ, ఌ, ౡ వర్ణములు ఐ ఔలు, హల్లులలో శషసలు, విసర్జనీయమును లేవు. క్రియలయందు నామవాచకములందు ద్వివచనము లేదు. లుట్, ఆశీర్లిఙ్ లు లేవు. సన్నంతరూపములు, కృదంతరూపములు మృగ్యములు. సంయుక్తాక్షరములలో వర్ణసమీకరణము (assimilation) దీర్ఘాచ్చులు హ్రస్వము లగుట, సంయుక్తములలో నొకవర్ణము లోపించుట మొదలగువికృతులచే నీభాష క్షీణదశ నొందెను.

పైని వ్రాసిన వర్ణవ్యత్యయములఁబట్టి వేఱగు రెండుమూఁడుసంస్కృతశబ్దముల కీభాషలో నొక్కరూపమే కానవచ్చుచున్నది.

ద్వేష, దోష	.... దోస.	వర్షతీ, వాస్యతి	.... వస్సతి.
ఉష్ట్ర, ఓష్ఠ	.... ఒత్థ.	కవి, కపి	.... కవి.
ద్విష్ట, దృష్ట	.... దిట్ఠ.	పత్ర, పాత్ర, ప్రాప్త	.... పత్త.
వృక్ష, రూక్ష	.... రుక్ఖ.	శాస్త్ర, శస్త్ర, సార్థ	.... సత్థ.
అర్థ, ఆర్త	.... అత్థ.		

క్రీస్తునకు మున్ను ౨౬౩సంవత్సరమందుఁ బాటలీపుత్రమం దభిషిక్తుఁడై భారతభూమి నంతయును నలువదిసంవత్సరము లనన్యశప్రతాపముతో నేలిన మౌర్యవంశప్రదీపకుఁడు బిందుసారునికుమారుఁడు నగునశోకుఁడు బౌద్ధమతమం దతిమాత్రభక్తి గలవాఁడై యాసమయమం దున్నతస్థితిలోనున్న యీపాలీభాషలో శాసనములను వ్రాయించి పలుచోట్ల నిలిపెను. అశోకుఁడు తనప్రజల కుపదేశించినమతనియమములు, మతధర్మములు నీశాసనములలోఁ దెలుపఁబడియున్నవి. దేశములో నచ్చటచ్చట శిలాస్తంభములపయిఁ జెక్కఁబడి, అయిదుతరగతులుగా విభజింపఁబడిన యీశాసనములు కొన్ని ప్రచురింపఁబడినవి. కఠెవార్ ద్వీపకల్పమందు జూనఘాట్ దగ్గఱనున్న గిర్నరులో నొకటి,కటకమునొద్ద ధాలీలోనొకటి, ఆఫ్గనిస్థానమం దున్న కపర్దగిరిలో మఱియొకటి, గిర్నర్ శాసనపుభాష, అంతయు నుమారుగ పాలీభాషయే. ధాలి, గంజాము, ఖాల్సిమొదలగుస్థలములలోఁ గనిపెట్టఁబడిన శాసనములభాషలో రేఫకు లకారము, ఓకారస్థానమం దెకారము, సప్తమ్యేకవచనమునకు సింఅనునది వాడుకచేయఁబడియుండుటచేఁ దరువాత నుత్పన్నమయినప్రాకృతములఁ బోలి యున్నది. అశోకుని యిట్టిశాసనములలో నొకదాని నాదర్శకముగా నిచటఁ గనఁబఱుచుచున్నాను.

"అతిక్కాంతంఅంతరం రాజానో విహారయాతాంఞయాసు। ఎతమగవ్యాఅఞానిచ ఏతారిసానిఅభిరమకాని అహుంసు। సోదేవానం పియోపియదశీరాజా దసవసాభిసితోసంతో అయాయసంబోధిం। తేనేసాధం మయాతాఏత యసంహోతిబామ్హణ సమణానందసణేచ దానేచ థైరాణందసణేచ హిరంణపటి విధానేచ జానపదస్పచ జనసదసనంధంమానుసట్ఠీచ ధంమపరిపుచ్ఛాచ। తదోపయా ఎసాభూయరతిభవతి దేవానంపియసపియదసినో రాఞో భాగేఅఞ.

ఛాయా। అతిక్రాంతమంతరం రాజానో విహారయాత్రాం నిరయాసిషుః। అత్ర మృగయాన్యాని చైతాదృశాన్యభిరామకాణ్యభూవన్।స దేవానాంప్రియః ప్రియదర్శీ రాజా దశవర్షాభిషిక్తఃసన్నయాసీత్సంబోధిం। తేనైషా ధర్మయాత్రా। అత్రేదంభవతి బ్రాహ్మణశ్రమణానాందర్శనంచ దానంచ స్థవిరాణాం దర్శనంచ హిరణ్యప్రతివిధానంచ జానపదస్యచ జనస్య దర్శనం ధర్మానుశాస్తిశ్చ ధర్మపరిపృచ్ఛాచ। తదాపర్యాదేషా భూయోరతిర్భవతి। దేవానాం ప్రియస్య ప్రియదర్శినో రాజ్ఞో భాగేఽన్యస్మిన్"

గజకుంభజాతకములలోని మఱియొకవాక్యకదంబమును జూడుఁడు.

“అతీతే వారాణసియం బ్రహ్మదత్తే రజ్జం కారేన్తే బోధిసత్తో తస్స అమచ్చరతనం అహోసి। వారాణసీ రాజ ఆలసియజాతికో అహోసి। బోధిసత్తో రాజానం బోధేస్సామీతి ఏకం ఉపాయం ఉపధారేంతో చరతి। అథ ఏకదివసం రాజా ఉయ్యానం గంత్వా అమచ్చపరివుతో తత్థ విచరంతో ఏకం గజకుంభం ఆలసియం పస్సి। తథా హి పాకిర ఆలసియా సకల దివసం గచ్ఛంతాపి ఏకాంగులద్వంగులమత్తం ఏవ గచ్ఛన్తి। రాజా తం దిశ్వా వయస్స కో నామ ఏసోతి పుచ్ఛి। బోధిసత్తో గజకుంభో నామ ఏస మహారాజ ఆలసియో। ఏవరూపో సకలదివసం గచ్ఛన్తోపి ఏకాంగులద్వంగులమత్తం ఏవ గచ్ఛతీతి వత్వా తేన సద్ధిం సల్లపంతో। అమ్భో గజకుంభ తుమ్హాకం గణ్ణ గమనం ఇమస్మిం అరణ్ణే దావాగ్గిమ్హి ఉట్ఠితే కింకరేథాతి వత్వా మథమం గాథం ఆహ”

పాలీ, దేశభాషగా నుండుట చాలించిన తరువాతఁ గ్రీస్తు వెనుక నైదవ శతాబ్దమందు వ్రాయఁబడిన “ధమ్మపాద” మను గ్రంథమునుండి కొన్ని శ్లోకములను బుద్ధఘోషుఁ డను పాలీగ్రంథకర్త వ్రాసిన గ్రంథములనుండి మఱికొన్ని వాక్యములను నిందు వ్రాయుచున్నాను. వీనిలో నీభాషయం దగువర్ణావిపర్యాసములు స్పష్టముగాఁ గానవచ్చును.

౧. సవ్వే తసంతి దండస్స సవ్వే భాయంతి మచ్చునో। అత్తానం ఉపమం కత్వా నహనేయ్యా నఘాతయే। ఛాయా॥ “సర్వే త్రసంతి దండస్య సర్వే బిభ్యతి మృత్యోః। ఆత్మాన ముపమాం కృత్వా నహన్యా న్నఘాతయేత్.

౨. సుఖకామాని భూతాని యోదండేన విహింసతి। అత్తనో సుఖమేసానో పేచ్చసోనలభతే సుఖమ్। ఛాయా॥ సుఖకామాని భూతాని యో దండేనవిహినస్తి। ఆత్మన స్సుఖమిచ్ఛ న్ప్రేత్య సనలభతే సుఖమ్.

3. మావోచం పరుసం కంచి వుత్తాపటివదేయ్యుతం। దుఃఖాహి సారంభకథా పటిదండా ఫుసేయ్యుతమ్॥ ఛాయా॥ మావోచః పరుషం కంచిదుక్తాః ప్రతివదేయుస్త్వాం। దుఃఖాహి సంరంభకథా ప్రతిదండాస్స్పృశేయుస్త్వామ్.

౪. సచే నేరేసి అత్తానం కం సో ఉపహతో యథా। ఏస పత్తేసి నివ్వానం సారంభో తేన విజ్జతి॥ ఛాయా॥ సచే న్నేరయస్యాత్మానం కాంస్య ముపహతం యథా। ఏష ప్రాప్తోసి నిర్వాణం సంరంభస్తే నవిద్యతే।

“సావత్థియం కిర అదిన్నపువ్వకో నామ బ్రాహ్మణో అహోసి। తేన కస్సచి కించిదదిన్నపువ్వం తేన తం అదిన్నపువ్వకో త్వేవ సంజానింసు। తస్సేకపుత్తకో అహోసి పియో మనాపో। తస్స సోళసవస్స కాలే పండురోగో ఉదపాది। మాతా

పుత్తం ఆలోకేత్వా బ్రాహ్మణ పుత్తస్స తే రోగో ఉప్పన్నోతి చికిత్సా వేహి నంతిఆహ। భోతి నచే వెజ్జం ఆనేస్సామి భత్తవేతనం దాతవ్వం। భవిస్సతి। త్వం మమ ధనచ్ఛేదనం నఆలోకేసీతి। అథం కిం కరిస్ససి। బ్రాహ్మణాతి। యథా ధనచ్ఛేదో నహోతి తథా కరిస్సామీతి। సో వెజ్జానం నంతికం గన్త్వా అమూకరోగస్సనామ తుమ్హే కిం భేసజ్జం కరోథాతి పుచ్ఛి। అథస్స తేయం వాతంవారుక్ఖతం చాదింఆచిక్ఖంతి। సోతం ఆహరిత్వా పుత్తస్స భేసజ్జం కరోతి। తం కరోంతస్సేవస్సరోగో బలవా అహోసి॥

ఛాయా॥ శ్రావస్త్యాంకిల అదత్తపూర్వకోనామ బ్రాహ్మణోఽభూత్। తేన కస్మైచిత్కించి దదత్తపూర్వం తేన త మదత్తపూర్వకస్త్వేవ సమజ్ఞానత। తస్యైకపుత్రకోఽభూత్ప్రియోమనాపః। తస్య షోడశవర్షకాలె పాండురోగ ఉదపాది। మాతా పుత్ర మవలోక్య బ్రాహ్మణ పుత్రస్య తే రోగ ఉత్పన్నః। చికిత్సైవ మిత్యాహ। భవతి నచేద్వైద్యమానేష్యామి భక్తవేతనం దాతవ్యం భవిష్యతి। త్వం మమ ధనచ్ఛేదనం నావలోకయసి। అథ కింకరిష్యసి బ్రాహ్మణేతి। యథా మే ధనచ్ఛేదో నభవతి తథా కరిష్యామీతి। స వైద్యానా మంతికం గత్వా అముకరోగస్య నామ యూయం కింభైషజ్యం కురుథే త్యప్రాక్షీత్। అథాస్య తే యద్వాతద్వా వృక్షత్వగాద్యాచక్షతే। స తదాహృత్య పుత్రస్య భైషజ్యం కరోతి। తత్కుర్వత ఎవాస్య రోగో బలవానభూత్॥

శబ్దరూపములను మార్చుటకు ముఖ్యహేతువు లగుస్వరవ్యత్యయము (Phonetic change) స్వరనాశము (Phonetic decay) స్వరవికృతి (Phonetic corruption) మొదలగునవి పైవాక్యములయం దెంతమట్టుకుఁ బనిచేసినవో యిటుపైని గొంత విచారించి చూచెదము.

పూర్వోక్తవాక్యములలో నున్నపుత్ర, భక్త, ప్రాప్త, అనుశబ్దములలో నున్న "త్ర", "క్త", "ప్త", అనుద్విత్వాక్షరములు "త్త" గాను "ఉత్పన్న" శబ్దములలో నున్న "త్ప", "ప్ప" గాను, "పూర్వ" అనుపదములో నున్న "ర్వ" "వ్వ" గాను, "కస్య" అనుదానిలోనున్న "స్య" "స్స" గాను మాఱినవి. ఈ మార్పునకు శబ్దశాస్త్ర (Philology) మందు హల్సామ్యాపత్తి (Assimilation of consonants) అని పేరు. సాధారణముగాఁ బ్రాకృతభాష లన్నింటిలో నిట్లు సంయుక్తములలోఁ బైనున్నవర్ణము లోపించి శేషించిన క్రిందియక్షర మినుమడించును.

1. ఉపరిలోపః క గ ట డ త ద ప ష సామ్ (వరరుచిప్రాకృతప్రకాశిక 3 పరి. ౧ సూ).

ద్విత్వాక్షరములలోఁ బైనున్న క గ ట డ త ద ప ష స అనువానికి లోపము కలుగును.

క	భుక్తం	....	భుత్తం.	ద	ముద్గః	....	ముగ్గో.
గ	దుగ్ధం	....	దుద్ధం.	ప	సుప్తం	....	సుత్తం.
ట	షట్పదః	....	సప్పఓ.	శ	నిశ్చలః	....	ణిచ్చలో.
డ	ఖడ్గః	....	ఖగ్గో.	ష	గోష్ఠీ	....	గోట్ఠీ.
త	ఉత్పలం	....	ఉప్పలో.				

2. మధ్య, వధ్య, అధ్యాయ, ఉపాధ్యాయ, నిధ్యానం, ఇత్యాదిశబ్దముల యందున్న ధ్య అనుదానికి, "ధ్యస్యఝ" అనుసూత్రప్రకారము ఝకారము రాఁగా మజ్ఝ, వజ్ఝ, ఉవజ్ఝాయ, అజ్ఝాయ, నిజ్ఝాణ, ఇత్యాదిరూపములు వచ్చును.

3. సంస్కృతపదములలో రేఫతోఁ గలిసియున్న దంత్యవర్ణములకు మూర్ధన్యాక్షరము లాదేశ మగును. ఉ. "వర్ధతే - వడ్ఢతి - వర్తతే - వట్టతి, ఛర్దయతి - చడ్డేతి.

4. సంయుక్తాక్షరములలో ద్వితీయవర్ణము 'యరలవ' లలో నొకటిగాని "మ, న" మొదలగుననునాసికవర్ణములలో నొకటిగాని యున్నయెడల నది దుర్బల మయి ప్రథమాక్షరమునకే ప్రాధాన్యము కలుగును. ఉ. పుత్ర - పుత్త, కల్య - కల్ల, యుగ్మం - జగ్గం, నగ్న - నగ్గో.

5. స్క, ష్క, శ్చ, ష్ట, స్త, స్ప, ష్ప అనుద్విత్వాక్షరములలో నుండు క చ ట త పలు ఖ ఛ ఠ, థ, ఫ లుగా మారును.

స్పృశేయుః=ఫుసేయ్యు. పశ్చాత్=పచ్ఛా. పుష్ట=పుట్ఠ.
పుష్కర=పొక్ఖర. ఆశ్చర్య=అచ్ఛరియ. మస్తక=మత్థక.

6. శ్న, ష్ణ, స్న, శ్మ, ష్మ, అనుద్విత్వాక్షరములకు ణ్హ, మ్హ అనునవి ఆదేశ మగును. ఉ. ప్రశ్న - పణ్హ, ఉష్ణ - ఉణ్హ, అస్మి - అమ్హి, అశ్మ - అమ్హ, గ్రీష్మ - గిమ్హ.

7. సంస్కృత యకారమునకు జకారము వకారమునకు బకారము వచ్చును. ఇట్టివాడుక తఱచుగా బంగాలీభాషలోను, హిందీభాషలోను గలదు. యమునా-జమునా, వంశ - బాంస, వంధ్యా - బాంఝ.

7. క్య, గ్య, ఖ్య, ప్య, భ్య, శ్య, స్య, క్ర, గ్ర, త్ర, ద్ర, ధ్ర, ప్ర, భ్ర, శ్ర, స్ర, క్ల, క్క, జ్వ, త్వ, ద్వ, ధ్వ, శ్వ, గ్న, త్మ, ద్మ, ష్న అను వానిలో మొదటియిరువదిమూఁడు ద్విత్వవర్ణములలో ద్వితీయవర్ణము లయియున్నయరలవలు, కొసనాల్గింటిలో నున్న మ,న అను ననునాసికవర్ణములు దుర్బలములయి ప్రథమవర్ణమునకుఁ బ్రాధాన్యము గలిగించును.

1. శక్య - సక్క, 2. ఆఖ్యాన - అక్ఖాన, 3. యోగ్య - యొగ్గ 4. కుప్య - కుప్ప, 5. అభ్యంతర - అబ్భంతర, 6. పశ్యతి - పస్సతి, 7. తస్య - తస్స, 8. శక్ర - శక్క, 9. అగ్ర - అగ్గ, 10. మిత్ర - మిత్త, 11. ఆర్ద్రక - అద్దక, 12. గృధ్ర - గిద్ధ, 13. విప్ర - విప్ప, 14. అభ్ర - అబ్భ, 15. ఆశ్రమ - ఆస్సమ, 16. ఆస్రవ - ఆస్సవ, 17. శుక్ల - సుక్క, 18. పక్వ - పక్క, 19. ప్రజ్వలతి - పజ్జలతి, 20, నీలత్వ - నీలత్త, 21. విద్వేష - విద్దేస, 22. అధ్వా - అద్ధా, 23. అశ్వ - అస్స.

1. అగ్ని - అగ్గి, 2. ఆత్మా - అత్తా, 3. ఛద్మా - చద్ద, 4. స్వప్న - సొప్ప.

8. క్షకారము కొన్నిపదములయందు చ్ఛకారముగాను, మఱికొన్నిపదములయందు క్ఖకారముగాను, మాఱును. ఉ. తక్షక - తచ్ఛక, లక్షణ - లక్ఖణ.

9. మఱికొన్నిసంయుక్తాక్షరములలోఁ బైనిఁజూపింపఁబడినమార్పు కనఁబడదు. బ్రహ్మా, బ్రవీతి మొదలగువానిలోఁ బ్ర అనుదానికి వ్యాధి, వ్యగ్ర మొదలగువానిలో "వ్య" అనుదానికి ప్లవంగ, ప్లవ, ప్లవతి, ఇత్యాదులలో "ప్ల" అనుదానికి స్నేహాశబ్దమందున్న "స్నే", అనుదాని మార్పు లేదు.

10. సాంస్కృతికశషసలు పాలీలో సకార మగును. ఉ. శక్ర - సక్క, కృషి - కసి.

11. ఋకార మకార మగును. ఉ. కృషి - కసి, తృష్ణా - తణ్హా, గృహ - గహ, మృత్యు - మచ్చు. కొన్నియెడల నికార మగును. ఉ. దృష్ట - దిట్ఠ, తృణ - తిణ, మృగ - మిగ.

12. ర్య, ర్హ అనునవి రియ్, రహాగా మాఱును. ఉ. కార్య - కారియ, సూర్య - సూరియ, అర్హ - అరియ.

13. ద్విత్వాక్షరమునకు ముందుండు దీర్ఘాచ్చు హ్రస్వ మగును. ఉ. మార్గ - మగ్గ, ప్రాప్త - పత్త, కీర్తి - కిత్తి, తీవ్ర - తివ్వ, సూత్ర - సుత్త.

14. తెత్తిస (త్రయత్రింశత్) సెట్ఠి (శ్రేష్ఠిన్) నెత్త (నేత్ర) యొగ్గా (యోగ్యా) ఇత్యాదిపాలీశబ్దములయం దుండు ఎ ఒ లు హ్రస్వములు.

సంస్కృతములోని యచ్చులు పాలీభాషలో నీక్రిందిగా మాఱును.

1. అకారము.—1. ఎకారముగాను: అత్ర - ఎత్థ, శయ్యా - సెయ్యా, ఫల్గు - ఫెగ్గు, 2. ఇకారముగాను: త్రపు - తిపు, పలాల - పిలాల, తమస - తిమస, తమిస్రా - తిమిస్సా, 3. ఉకారముగాను: సమ్మార్జనీ - సమ్ముజ్జనీ, అర్జక - అజ్జుక, 4. ఒకారముగాను: తిరస్క - తిరోక్ఖ, అంతర్ - అంతో, మాఱును.

2. 1. ఆకారము.—ఎకార మగును. ఉ. మాతృక - మెత్తిక, పారావత - పారేవత, 2. ఓకార మగును. ఉ. పారావార - పారోవార, ధావతి - ధోవతి, 3. ఉకార మగును. ఉ. వదాన్య - వదాన్ను.

3. ఇకారము.—1. ఇకార మకార మగును. ఉ. గృహిణీ - ఘరణీ, పతంగ - పదింగ, పుష్కరణీ - పొక్ఖరణీ, 2. ఎకార మగును. ఉ. కిరాత-కెరాత, విహార - వెహార, విమతికా - వెమతికా, 3. ఉకార మగును. ఉ. కిష్కు - కుక్కు, రాజిల - రాజుల, 4. ఏకార మగును. ఉ. క్రీడా - ఖేల, ఆపీడ - ఆవేలా,

4. ఈకారము.—1. ఈకార మకార మగును. ఉ. కౌసీద్య - కోసజ్జ, భీష్మ - భస్మ, 2. ఆకార మగును. ఉ. తిరశ్చీన - తిరశ్చాన, 3. ఏకార మగును. ఉ. క్రీడా - ఖేలా, ఆపీడా - ఆవేలా, 4. ఉకార మగును. ఉ. ష్ఠీవు - ధుబు.

5. ఉకారము.—1. అకార మగును. ఉ. శష్కులీ - శక్ఖలీ, దుందుభి - దుద్రభి, 2. ఇకార మగును. ఉ. శుక్తి - సిప్పి, ఋవతి - ఖవతి, 3. ద్విత్వాక్షరము ముందఱివర్ణము ఒకార మగును. ఉ. ఉల్కా - ఒక్కా, పుష్ట - పొత్థ, ప్రముఖ్య-పమోక్ఖ, అనూపమ - అనోపమ.

6. ఊకారము.—1. ఊకార మకార మగును. ఉ. మసూరక - మసారక, భ్రూకుటి - భాకుటి, 2. ఇకార మగును. ఉ. భూయస్ - భియో, నూపుర - నియుర, 3. ఓకార మగును. ఊర్జస్ - ఓజ.

7. ఏకారము.—1. ఏకార మకార మగును. ఉ. మ్లేచ్ఛ - మిలక్ఖ, 2. అకార మగును. ఉ. కేయూర - కాయూర, 3. ఒకప్పుడు ద్విత్వాక్షరములకు ముందు ఇకారముగా మాఱును. ఉద్వేల - ఉబ్బిల్ల, ప్రతివేశిక - పతివిస్సక, 4. కొన్నిచోటుల ఓకారముగాఁగూడ మాఱును. ఉ. మత్కృతే - మంకతో.

8. ఓకారము.—ఇది ద్విత్వాక్షరమునకు ముందు ఉకారముగాను, విడి యక్షరముౘముందఱ ఊకారముగాను మాఱును. ఉ. జ్యోత్స్నా - జుహ్నా, తోత్ర - తూత్త, విశోక - విసూక, ఆరోగ్య - ఆరూగ్య.

ఈభాషలో ననుస్వారమునకు "నిగ్గహీత" అని పేరు. ఇది ప్రతిహల్లు నకు ముం దుండవచ్చును. కొన్నిహల్లులముం దావర్గములోని యనునాసికముగా మాఱును. ఉ. "కుంకుమ" అనుశబ్ద మనుస్వారముతోను జకారముతోనుగూడ వ్రాయవచ్చును. కుఙ్కుమ.

పదమధ్యమం దున్నయచ్చు లోపించును. ఉ. దుహితా - ధీతా, మహే - మ్హే. పదాదియం దుండు నచ్చు లోపించును. ఉ. అలంకార - లంకార, అనుమతి - నుమతి. పదాదియం దచ్చు చేర్పఁబడుశబ్ద మొక్కటియే కలదు. స్త్రీ - ఇత్థీ, ఇది యాత్తరీయబౌద్ధుల గాథాభాషలోనిది.

ఇటుపై హల్లులకుఁ గలుగుమార్పులు నిరూపింపఁబడును.

1. కకారమునకు చకారము వచ్చును. ఉ. కుంద - చుంద.

2. తాలవ్యము కంఠ్య మగును. భిషజ్ - భిషక్క, మ్లేచ్ఛ - మిలక్ఖ, ప్రభంజన - ప్రభంగున.

పాలీభాషలోనే కాక తక్కినప్రాకృతములలోఁగూడఁ దాలవ్యములు దంత్యములుగా మాఱుట ప్రచురముగా నున్నది. ఉ. సంస్పృజ్ - సంశ్రిద్భిః.

సింహళదేశపుభాషలో జకారము డకారముగాను, చకారము సకారము గాను మాఱును. ఉ. జుగుప్సతి - దిగుచ్ఛతి, సముచ్ఛ్రిత - సముస్సిత, ఉచ్ఛ్రిత - ఉస్సిత, ఉచ్ఛ - ఉస్స.

తక్కిన ప్రాకృతభాషలయందువలె నంతవిస్తారముగా లేకపోయినను బాలీభాషలో మూర్ధన్యములు దంత్యములుగా మాఱుట కలదు. ఉ. క్రోష్టు - కొత్థుక, కుర్వాణ - కుబ్బాణ, ఘ్రాణ - ఘాన.

దంత్యలకారముకంటె వేఱైనమూర్ధన్య మగుళకార మొకటి వేదభాష యందువలె దీనిలో నున్నది. రెం డచ్చులమధ్యమున నుండెడుళకారము డకారఢకారములఁ దెలియఁజేయును. ఉ. గాళ - గాఢ.

పదస్థ మగు రేఫను నిమిత్తముగాఁ జేసికొని దంత్యము మూర్ధన్య మగును. ఉ. పర్జన్య - పజ్జణ్ణ. కొన్నిచోట్ల రేఫనిమిత్త మపేక్షింపకుండ దంత్యము మూర్ధన్యమగును. ఉ. స్నూనా - ష్ణూనా, దత్త - దిణ్ణ, శోభన - షోభణ.

తఱచుగా దకారము లకార మగును. ఉ. కోవిదార - కోవిలార, ఉదార - ఉలార.

కొన్నిచోట్ల ధకారమునకు లకారము వచ్చును. ఉ. గృహగోధికా - ఘరగోలికా.

1. నకారము లకార మగును. ఉ. ఏనక - ఏల. 2. దకారమునకు యకారము ఉ. స్వదతే - సయతి, గోదాన - గోయాన. 3. పకారమునకు మకారము ఉ. ధూపాయతి - ధూమాయతి, స్వపంతి - సుమంతి. 4. యకారమునకు వకారము ఉ. కండూయతి - కండూవతి. 5. కొన్నిచోట్ల యకారము రేఫ మగును. ఉ. బాహ్య - బాహిర, అంతరయతి - అంతరరతి. 6. వకారము యకారమగును. ఉ. దావ - దాయ. 7. రేఫకుఁ దఱచుగా లకారము ఉ. పారిభద్ర - పాలిభద్ద, అగరు - అగలు. 8. రేఫకు దకారము ఉ. పురందర - పురిందద. 9. లకారమునకు నకారము ఉ. లలాట - నలాట, లాంగూల - నంగల, దేహాళీ - దేహనీ. 10. శవర్ణమునకు చకారము ఉ. శవ - చవ, 11. హకారమరుదుగా సకార మగును ఉ. గోలిహా - గోలిస.

సంస్కృతవర్ణము లీరీతిగాఁ బాలీభాషలో మాఱినవి. ఈభాషలో హ్రస్వము లగు ఏ ఓ లుండుట, వానియం దీభాషావ్యాహర్తల కున్నయభిమానము, నిర్నిమిత్తముగా దంత్యవర్ణములు మూర్ధన్యములుగా మాఱుట మొదలగునవి మనుష్యుల యుచ్చారణాసౌష్ఠవమువలనఁ గలిగిన వని మన మూహించుకొన వచ్చును. ఈధ్వను (sounds) లీభాషయం దనాదికాలమునుండి రూఢమూలములయి యుండవచ్చును. కావుననే యీభాష మాటలాడువారు తమకంటె నెవ్వరెక్కుడునాగరకత కలవారో యెవ్వరితోఁ దాము నిరంతరసహవాస సల్లాపనిరతులై మెలంగిరో యట్టి యార్యులభాషఁ దాము నేర్చుకొని స్వభాషఁ బరిత్యజించినను "ఎ ఒ" అనుధ్వనులను సవాసనగా విడువఁ జాలరైరి. ఆదిమపాలీభాషావ్యవహర్త లిప్పటిదక్షిణహిందూస్థానమందు నివసించు ద్రావిడులకు సజాతీయులయినచో వారిభాషలో నీయక్షరము లున్నవని మనము నమ్ముటకు వీలున్నది. ఏల యన నీయక్షరములు ద్రావిడభాష (Tamil)లో నున్నవి. ఉ. ఎఴిల్, తొఴిల్.

ఈభాషలో మఱియొకవిశేషము కలదు. పైనుదాహరింపఁబడిన వాక్యములలో సంస్కృతభాషలో లేనివి, సంస్కృతధాతునిష్పన్నము లయినవి యగు కొన్నినూతనశబ్దములు కానిపించుచున్నవి. ఇందు కుదాహరణముగా "తస్సైక పుత్రి ఆసీత్పి యోమనాపః" అనువాక్యములో "మనాపః" అనుశబ్దము "మనః ఆప్నోతీతి" అని నిష్పన్నమయి, "హృద్యుఁడు, మనోజ్ఞుఁడు"ననునర్థ మిచ్చుచున్నది. అట్టులే సంతికశబ్దము మఱియొకటి తస్సఅంతికం, బ్రాహ్మణస్సఅంతికం అని సర్వనామశబ్దముయొక్కగాని షష్ఠీవిభక్తిప్రత్యయముతోఁ గలిపి పలుకఁగా

గొన్నాళ్లకు ముం దున్నశబ్దము లోపింపఁగా "సంతిక" అని యయినది. ఇది కాలక్రమమున స్వతంత్రశబ్ద మయి ప్రయోగసరణి నారోహించెను. ఫాసుక (స్పార్శుక) అనుశబ్దముగూడ నిట్టిదియె. ఇది "లషపతపదస్థాభూవృషహనకమగమశౄభ్యఉకఞ్ (3-2-154) అనుసూత్రప్రకారము సిద్ధించిన లాషుక, పాతుక, పాదుకు, కాముకఇత్యాదిశబ్దములమ్ముపాసాదృశ్యము (false analogy) ననుసరించి స్పృశ్ ధాతువునుండి నిర్మింపఁబడినశబ్దము. స్పర్శుకు మనోహర మయిన దని దీనియర్థము.

ఇట్లు సంస్కృతధాతూత్పన్నములు, సంస్కృతభాషయందు వాడుకలో లేనివి యగు నక్తక, (మలినవస్త్రము) చివాటికా (కత్తియెఱ) న్యవసర్గ (పద్మము) మొదలగు క్రొత్తశబ్దము లీపాలీభాషలోఁ గానవచ్చుచున్నవి.

ఇటపై నీభాషావ్యాకరణాంశములగుఱించి కొంత చర్చింతము. నామ వాచకములకుఁగాని క్రియలకుఁగాని ద్వివచనము లేదు. సంస్కృతములో నికారాంతోకారాంతనపుంసకలింగముల కజాదిప్రత్యయము పరంబగునపుడు మధ్యను నకారము చేర్పఁబడును. ఉ. వారిణోః - మధునోః, ఈభాషలోఁ బుంలింగములకుఁగూడ నట్లె రూప మగును. పూర్వోదాహృతవాక్యములో "మచ్చునో" (మృత్యోః) అనురూపముం జూడుఁడు. అకారాంతనపుంసకలింగములకు "అతోఽమ్" అనుసూత్రమునుబట్టి ప్రథమావిభక్తికి (సంస్కృతములో) "అమ్" వచ్చినట్లు యద్, తద్ అనువానికిఁ బ్రథమవిభక్తిలో "యమ్" అని యగును. సంస్కృతభాషలో శబ్వికరణియం దున్నధాతువులకు లట్, లఙ్, లోట్, విధిలిఙ్ లయందు మి - వస్ - మస్ - మొదలగుప్రత్యయములు పర మయినపుడు ధాత్వంగము (Base)నకు అకారము చేర్పఁబడును. శ్యన్వికరణిలో (దివాది) యకారము, శ్నువికరణిలో "ను", శవికరణిలో "అ", శ్నవికరణిలో "న", మొదలగు వికరణసంజ్ఞలను జేర్చుట విధి. ఇందుకుఁ గ్రమముగా పఠతి, తుదతి, పశ్యతి, అనక్తి, చినోతీత్యాదు లుదాహరణములు.

ఈ భాషలోఁ గ్రియల కట్టివికరణసంజ్ఞాప్రత్యయము లేమియుఁ జేర్పఁ బడవు సరే కదా సకలధాతువులు భ్వాదిధాతురూపసామ్యము నవలంబించి హింస్ ధాతువునకు హినస్తియనుటకు బదులుగా హింసతి అనియు, పశ్యతి అనుదానికి మాఱుగా పస్సతి అనియు నగును. క్ర్యాదులలోనిది యగు 'జ్ఞా' ధాతువునకు "క్ర్యాదిభ్యశ్శ్నా (3-1-81) అనుసూత్రముచే విధింపఁబడిన - నా - కారము రాఁగా "జానా" అని యంగ మేర్పడును. దీనికి మివస్మస్ మొద

లగునుత్తమపురుషాదిప్రత్యయములఁ జేర్పఁగా జానామి, జానీవః, జానీమః అని రూపము లగును. ఇట్టిరూపము లీధాతువునకు సార్వధాతుకములలో నేగాని (Conjugational tenses) ఆర్ధధాతుకములయందనఁగా లిట్, లుఙ్, మొదలగు వానియందుండవు ఈపాలీభాషలో నన్నిలకారములలో నిదియే (జానా) అంగముగా నేర్పడి యన్నిరూపములు దీనిపైనే పుట్టును. ఉ. సంజానింసు - లుఙ్ప్రథమపురుషబహువచనము. లృటులో జ్ఞాస్యతి అనురూపమునకు బదులుగా "జానిస్సది" అని యగును. భిన్నవికరణములధాతువు లగు ఇచ్ఛ, పశ్య, శృణ, బుధ్య, మొదలగువాని కన్నిటికి ఇస్సది, పస్సతి, సుణతి, బుజ్ఝతి, అని భ్వాది రూపములే వచ్చును. సంస్కృతభాషలో ణ్యర్థమందు అర్తి హ్రీ బ్లీ రీక్నూ యీక్ష్మా య్యాతాం పుఙ్ణౌ (౭-3-3౬) అనుసూత్రమునుబట్టి ఋ, హ్రీ, ల్లీ, రీ, క్నూయీ, క్ష్మాయీ అనుధాతువులకు దాధా మొదలగు ఆకారాంతధాతువులకు 'ణి' పరమయియుండఁగా పుగాగమము వచ్చునని విధింపఁబడెను. ఉ. అర్పయతి - హ్రేపయతి, దాపయతి ఇత్యాదులు. ఈశాస్త్రవిధానము నవలంబించి పైవాక్యములో నుండెడుచికిత్సాపేహి అనురూపము సిద్ధించినది. ఈభాషలోఁ జతుర్థికి మాఱుగా షష్ఠియును, పంచమికి మాఱుగాఁ దృతీయయును వాడుక చేయఁబడును. అజంతపుంలింగనపుంసకలింగముల సప్తమ్యేకవచనమునకు సర్వనామములకువలె స్మిన్ అనునది, స్మాత్ అనుదానిరూపాన్తరము లయిన "స్మా", "హ్మా" అనునవి పంచమికిఁ జేర్పఁబడును. అకారాంతపుంలింగశబ్దముల ప్రథమైకవచనము తక్కినప్రాకృతభాషలయందువలె ఓకారాంతమై యుండును. ఉ. దేవో, ద్వితీయాబహువచనము ఏకారాంతమై యుండును. ఉ. బుద్ధే-తృతీయాబహువచనము వైదికతృతీయాబహువచనరూపమే. ఉ. దేవేభిః-బుద్ధేభిః, ఇకారాంతో కారాంతశబ్దములకుఁ బ్రథమాద్వితీయాబహువచనరూపములు రెండు. ఉ. అగ్గీ - అగ్గయో, భిక్ఖూ - భిక్ఖవో.

అగ్గినో - అగ్గిస్స, భిక్ఖునో - భిక్ఖుస్స—షష్ఠ్యేకవచనరూపములు.

అగ్గిని - అగ్గిస్మిం, భిక్ఖుని - భిక్ఖుస్మిం—సప్తమ్యేకవచనరూపములు.

అగ్గయో - భిక్ఖవో —సంబోధనప్రథమవిభక్తి.

ఋకారాంతశబ్దములకొన్నిరూపములు సంస్కృతఋకారాంతశబ్దరూపమువలె. ఉ. సత్థా - సత్థారో, (శాస్తా - శాస్తారః) ప్రథమాద్వితీయాబహువచనముల కొక్కటియే రూపము. ఉ సత్థారో - సత్థారో, షష్ఠీబహువచనము సత్థానం (శాస్తౄణాం) తృతీయైకవచనము సత్థారా - సత్థు, సత్థుస్స - సత్థునో

ఈమూఁడును షష్ఠ్యేకవచనరూపములు. ద్వితీయైకవచనము షష్ఠ్యేకవచనము సంస్కృతభాషయందువలెనే సద్ధారం - సద్ధరి - సద్ధ - సద్ధా - సంబుద్ధి.

ప్రతిహలంతశబ్దమునకును గొనను హల్లు తప్పక లోపించుటచే నీ భాషలో నజంతము లేగాని హలంతములు తఱచుగాఁ గానరావు. "ఆత్మన్" శబ్ద మొకటి హలంతముగా నుదాహరింపఁబడవచ్చును. ఈశబ్దమునకు అత్త - అత్తన- అని రెండురూపములు కలవు. వీనిలో అత్తయనురూపము ద్వితీయైకవచనమందు షష్ఠీ సప్తమీ బహువచనములయందును వచ్చును.

అత్తా - ప్ర. ఏ. వ.	అత్తనో - పం. షష్ఠ్యేకవచనము.
అత్తానో - ప్ర. ద్వి. బ. వ.	అత్తానం - షష్ఠీబహువచనము.
అత్తానం - ద్వితీయైకవచనము.	అత్తని - సప్తమ్యేకవచనము.
అత్తనా - తృతీయైకవచనము.	అత్త - అత్తా, సంబుద్ధి.
అత్తనేహి - అత్తనేభి, తృతీయాబహువచనము.	

అజంతశబ్దములలో అకారాంతములు.

ధమ్మో (పుంలింగము) అకారాంతము.

	ఏకవచనము.	బహువచనము.
ప్రథమ.	ధమ్మో	ధమ్మా, ధమ్మాసే.
ద్వితీ.	ధమ్మమ్	ధమ్మే.
తృతీ.	ధమ్మేన	ధమ్మేభి, ధమ్మేహి.
చతు.	ధమ్మస్స (ధమ్మాయ)	ధమ్మాణమ్.
పంచ.	ధమ్మా, ధమ్మస్మా, ధమ్మమ్హా	ధమ్మేభి, ధమ్మే—.
షష్ఠీ.	ధమ్మస్స	ధమ్మాణమ్.
సప్త.	ధమ్మే, ధమ్మస్మిమ్, ధమ్మమ్హి	ధమ్మేసు.
సంబో.	ధమ్మ, ధమ్మా	ధమ్మా.

అకారాంతనపుంసకము—రూపశబ్దము.

ప్ర.	రూపమ్	రూపాని, రూపా.
సంబో.	రూపమ్	రూపాని, రూపా.
ద్వి.	రూపమ్	రూపాని, రూపే.
తృ.	రూపేన	రూపేభి, రూపేహి.
చతు.	రూపస్స (రూపాయ)	రూపానమ్.

	ఏకవచనము.	బహువచనము.
పంచ.	రూపా, రూపస్మా, రూపమ్హా	రూపేభి, రూపేహి.
షష్ఠీ.	రూపస్స.	రూపానమ్.
సప్త.	రూపే - రూపస్మిమ్, రూపమ్హి	రూపేసు.

ఆకారాంత స్త్రీలింగము—కన్యాశబ్దము.

ప్రథ.	కణ్ణా	కణ్ణా, కణ్ణాయో.
సంబో.	కణ్ణే	కణ్ణా, కణ్ణాయో.
ద్వితీ.	కణ్ణామ్	కణ్ణా, కణ్ణాయో.
తృతీ.	కణ్ణాయ	కణ్ణాభి, కణ్ణాహి.
చతు.	కణ్ణాయ	కణ్ణానమ్.
పంచ.	కణ్ణాయ	కణ్ణాభి, కణ్ణాహి.
షష్ఠీ.	కణ్ణాయ	కణ్ణానమ్.
సప్త.	కణ్ణాయమ్, కణ్ణాయ.	కణ్ణాసు.

ఇకారాంతపుంలింగము—అగ్నిశబ్దము.

ప్ర.	అగ్గి	అగ్గయో, అగ్గీ.
ద్వి.	అగ్గిమ్	అగ్గీ, అగ్గయో.
తృ.	అగ్గినా	అగ్గీభి, అగ్గీహి.
చతు.	— అగ్గినో, అగ్గిస్స	అగ్గీనమ్.
పంచ.	అగ్గినా, అగ్గిస్మా, అగ్గిమ్హా	అగ్గీభి, అగ్గీహి.
షష్ఠీ.	అగ్గినో, అగ్గిస్స	అగ్గీనమ్.
సప్త.	అగ్గిస్మిమ్, అగ్గిమ్హి	అగ్గీసు.

ఇకారాంత నపుంసకము—అక్ఖి (అక్షి).

ప్ర.	అక్ఖి, అక్ఖిమ్	అక్ఖీని, అక్ఖీ.
ద్వి.	అక్ఖిమ్	అక్ఖీని, అక్ఖీ.
తృ.	అక్ఖినా	అక్ఖీభి, అక్ఖీహి.
చతు.	అక్ఖినో, అక్ఖిస్స	అక్ఖీనమ్.
పంచ.	అక్ఖినా, అక్ఖిస్మా, అక్ఖిమ్హా	అక్ఖీభి, అక్ఖీహి.
ష.	అక్ఖినో, అక్ఖిస్స	అక్ఖీనమ్.

	ఏకవచనము.	బహువచనము.
సప్త.	అక్ఖిస్సిమ్, అక్ఖిమ్మి	అక్ఖీసు.

ఇకారాంత స్త్రీలింగము—రత్తి (రాత్రిః)

ప్ర.	రత్తి	రత్తియో, రత్తీ.
ద్వి.	రత్తిమ్	రత్తీ, రత్తియో.
తృ. పం.	రత్తియా	రత్తీభి, రత్తీహి.
చ. ష.	రత్తియా	రత్తీనమ్.
సప్త.	రత్తియమ్, రత్తియా	రత్తీసు.

ఈకారాంత స్త్రీలింగము—నదీశబ్దము.

ప్ర.	నదీ	నదియో, నజ్జో, నదీ.
ద్వి.	నదిమ్	నదీ, నదియో, నజ్జే.
తృ. పం.	నదియా, నద్యా, నజ్జా	నదీభి, నదీహి.
చ. ష.	నదియా, నద్యా, నజ్జా	నదీనమ్.
సప్త.	నదియం, నజ్జం, నదియా	నదిసు.

ఉకారాంతపుంలింగము—భిక్ఖు (భిక్షుః)

ప్ర.	భిక్ఖు	భిక్ఖవో, భిక్ఖూ.
సంబో.	భిక్ఖు	భిక్ఖవో, భిక్ఖవే, భిక్ఖూ.
ద్వి.	భిక్ఖుమ్	భిక్ఖూ, భిక్ఖవో.
తృ.	భిక్ఖునా	భిక్ఖూభి, భిక్ఖూహి.
చ. ష.	భిక్ఖునో, భిక్ఖుస్స	భిక్ఖూనమ్.
పం.	భిక్ఖునా, భిక్ఖుస్మా, భిక్ఖుమ్హా	భిక్ఖూభి, భిక్ఖూహి, భిక్ఖుమ్హా.
సప్త.	భిక్ఖుస్మిమ్, భిక్ఖుమ్హి	భిక్ఖూసు.

ఊకారాంతస్త్రీలింగము—ధేనుశబ్దము.

ప్ర.	ధేను	ధేనువో, ధేనుయో, ధేనూ.
ద్వి.	ధేనుమ్	ధేనూ, ధేనుయో.
తృ. పం.	ధేనుయా	ధేనూభి, ధేనూహి.
చ. ష.	ధేనుయా	ధేనూనమ్.
సప్త.	ధేనుయమ్	ధేనుయ్యా, ధేనుసు.

	ఏకవచనము.	బహువచనము.
పంచ.	రూపా, రూపస్మా, రూపమ్హా	రూపేభి, రూపేహి.
షష్ఠీ.	రూపస్స.	రూపానమ్.
సప్త.	రూపే - రూపస్మిమ్, రూపమ్హి	రూపేసు.

ఆకారాంత స్త్రీలింగము—కన్యాశబ్దము.

ప్రథ.	కణ్ణా	కణ్ణా, కణ్ణాయో.
సంబో.	కణ్ణే	కణ్ణా, కణ్ణాయో.
ద్వితీ.	కణ్ణామ్	కణ్ణా, కణ్ణాయో.
తృతీ.	కణ్ణాయ	కణ్ణాభి, కణ్ణాహి.
చతు.	కణ్ణాయ	కణ్ణానమ్.
పంచ.	కణ్ణాయ	కణ్ణాభి, కణ్ణాహి.
షష్ఠీ.	కణ్ణాయ	కణ్ణానమ్.
సప్త.	కణ్ణాయమ్, కణ్ణాయ.	కణ్ణాసు.

ఇకారాంతపుంలింగము—అగ్నిశబ్దము.

ప్ర.	అగ్గి	అగ్గయో, అగ్గీ.
ద్వి.	అగ్గిమ్	అగ్గీ, అగ్గయో.
తృ.	అగ్గినా	అగ్గీభి, అగ్గీహి.
చతు.	— అగ్గినో, అగ్గిస్స	అగ్గీనమ్.
పంచ.	అగ్గినా, అగ్గిస్మా, అగ్గిమ్హా	అగ్గీభి, అగ్గీహి.
షష్ఠీ.	— అగ్గినో, అగ్గిస్స	అగ్గీనమ్.
సప్త.	అగ్గిస్మిమ్, అగ్గిమ్హి	అగ్గీసు.

ఇకారాంత నపుంసకము—అక్ఖి (అక్షి).

ప్ర.	అక్ఖి, అక్ఖిమ్	అక్ఖీని, అక్ఖీ.
ద్వి.	అక్ఖిమ్	అక్ఖీని, అక్ఖీ.
తృ.	అక్ఖినా	అక్ఖీభి, అక్ఖీహి.
చతు.	అక్ఖినో, అక్ఖిస్స	అక్ఖీనమ్.
పంచ.	అక్ఖినా, అక్ఖిస్మా, అక్ఖిమ్హా	అక్ఖీభి, అక్ఖీహి.
ష.	అక్ఖినో, అక్ఖిస్స	అక్ఖీనమ్.

	ఏకవచనము.	బహువచనము.
సప్త.	అక్ఖిస్మిమ్, అక్ఖిమ్హి	అక్ఖీసు.

ఇకారాంత స్త్రీలింగము—రత్తి (రాత్రిః)

ప్ర.	రత్తి	రత్తియో, రత్తీ.
ద్వి.	రత్తిమ్	రత్తీ, రత్తియో.
తృ. పం.	రత్తియా	రత్తీభి, రత్తీహి.
చ. ష.	రత్తియా	రత్తీనమ్.
సప్త.	రత్తియమ్, రత్తియా	రత్తీసు.

ఈకారాంత స్త్రీలింగము—నదీశబ్దము.

ప్ర.	నదీ	నదియో, నజ్జో, నదీ.
ద్వి.	నదిమ్	నదీ, నదియో, నజ్జే.
తృ. పం.	నదియా, నద్యా, నజ్జా	నదీభి, నదీహి.
చ. ష.	నదియా, నద్యా, నజ్జా	నదీనమ్.
సప్త.	నదియం, నజ్జం, నదియా	నదీసు.

ఉకారాంతపుంలింగము—భిక్ఖు (భిక్షుః)

ప్ర.	భిక్ఖు	భిక్ఖవో, భిక్ఖూ.
సంబో.	భిక్ఖు	భిక్ఖవో, భిక్ఖవే, భిక్ఖూ.
ద్వి.	భిక్ఖుమ్	భిక్ఖూ, భిక్ఖవో.
తృ.	భిక్ఖునా	భిక్ఖూభి, భిక్ఖూహి.
చ. ష.	భిక్ఖునో, భిక్ఖుస్స	భిక్ఖూనమ్.
పం.	భిక్ఖునా, భిక్ఖుస్మా, భిక్ఖుమ్హా	భిక్ఖూభి, భిక్ఖూహి, భిక్ఖుమ్హా.
సప్త.	భిక్ఖుస్మిమ్, భిక్ఖుమ్హి	భిక్ఖూసు.

ఉకారాంతస్త్రీలింగము—ధేనుశబ్దము.

ప్ర.	ధేను	ధేనువో, ధేనుయో, ధేనూ.
ద్వి.	ధేనుమ్	ధేనూ, ధేనుయో.
తృ. పం.	ధేనుయా	ధేనూభి, ధేనూహి.
చ. ష.	ధేనుయా	ధేనూనమ్.
సప్త.	ధేనుయమ్	ధేనుయా, ధేనుసు.

ఓకారాంతము—గోశబ్దము.

	ఏకవచనము.	బహువచనము.
ప్ర.	గో	గవో, గావో.
ద్వి.	గవమ్, గావమ్, గావుమ్	గవో, గావో.
తృ.	గవేన, గావేన	గోభి, గోహి.
చ. ష.	గవస్స, గావస్స	గవమ్, గవామ్, గున్నమ్
పంచ.	గవా, గావా, గవస్మా, గావస్మా, గవమ్హా, గావమ్హా	గోభి, గోహి.
సప్త.	గవే, గావే, గవస్మిమ్, గావస్మిమ్, గవమ్హి, గావమ్హి	గోసు, గవేసు, ఆవేసు.

హలంతశబ్దములు—అత్తన్ (ఆత్మన్.)

ప్ర.	అత్తా	అత్తానో.
సం.	అత్త, అత్తా	అత్తానో.
ద్వి.	అత్తానమ్, అత్తమ్	అత్తానో.
తృ.	అత్తనా, అత్తేన	అత్తనేభి, అత్తనేహి.
చ. ష.	అత్తనో	అత్తానమ్.
పంచ.	అత్తనా	అత్తనేభి, అత్తనేహి.
సప్త.	అత్తని	అత్తనేసు.

నకారాంత పుంలింగము—రాజన్ శబ్దము.

ప్ర.	రాజా	రాజానో.
సం.	రాజ, రాజా	రాజానో.
ద్వి.	రాజానమ్, రాజమ్	రాజానో.
తృ.	రాణ్ణా, రాజేన	రాజాభి, రాజాహి, రాజేభి, రాజేహి.
చ. ష.	రాణ్ణో, రాజినో, రాజస్స	రాజానమ్.
పంచ.	రాణ్ణా	రాజాభి, రాజాహి.
సప్త.	రణ్ణే, రాజని	రాజాసు, రాజేసు.

యువన్ శబ్దము.

ప్ర.	యువా	యువానో, యువానా.

	ఏకవచనము.	బహువచనము.
సం.	యువ, యువా, యువాన, యువానా	యువానో, యువానా.
ద్వి.	యువానమ్, యువమ్	యువానే, యువే.
తృ.	యువానా, యువానేన	యువానేభి, యువానేహి, యువేభి, యువేహి.
చ. ష.	యువానస్స, యువస్స	యువానానమ్, యువానమ్.
పంచ.	యువానా, యువానస్మా, యువానమ్హా	యువానేభి, యువానేహి, యువేభి, యువేహి.
సప్త.	యువానే, యువానస్మిమ్, యువే, యువస్మిమ్, యువమ్హి	యువానేసు, యువాసు, యువేసు.

మతుబంతము లగుగుణవత్, ధీమత్ ఇత్యాదిశబ్దముల ప్రథమా, ద్వితీయా, షష్ఠీ వీని యేకవచనములందు, ద్వితీయా, తృతీయా, షష్ఠి, సప్తమీ వీనిబహువచనములందు, అకారాంతశబ్దమునకువలెనె రూపములు. ఉ. గుణవంతో, గుణవంతం, గుణవంతస్స, గుణవంతె, గుణవంతేభి, గుణవంతానం, గుణవంతేసు, గుణవంతేన, గుణవంతస్మి.

సర్వనామములు.

సర్వనామప్రత్యయములు నామవాచకములకు నామవాచకప్రత్యయములు సర్వనామములకుఁ బరస్పరవినిమయము నొందుటచే నీరెంటికిని రూపనిష్పత్తి యేకరూపముగా నుండునని యెఱుంగునది.

అస్మచ్ఛబ్దము.

ప్ర.	అహమ్	వయం, మయం, అమ్హే.
ద్వి.	మం, మమం	అస్మే, అమ్హే, అమ్హాకం.
తృ. పం.	మయా	అమ్హేభి, అమ్హేహి.
చ. ష.	మమ, మమం, మహ్యం, అమ్హం	అమ్హాకం, అమ్హం.
సప్త.	మయి	అమ్హేసు.

యుష్మచ్ఛబ్దము.

ప్ర.	త్వం, తువం	తుమ్హే.
ద్వి.	త్వం, తువం	తుమ్హే, తుమ్హాకం.

	ఏకవచనము.	బహువచనము.
తృ. పం.	త్వయా, తయా	తుహ్మేభి, తుహ్మేహి.
చ. ష.	తవ,తవం,తుభ్యం,తుహ్మం	తుహ్మాకం, తుహ్మం.
సప్త.	త్వే, తయి	తుహ్మేసు.

తృతీయా. చతుర్థీ, షష్ఠీవిభక్తుల యేకవచనమం దస్మచ్ఛబ్దమునకు 'మే' అనియు, యుష్మచ్ఛబ్దమునకు 'తే' అనియు, ద్వితీయా, చతుర్థీ, షష్ఠీవిభక్తుల బహువచనమం దస్మచ్ఛబ్దమునకు 'నో' అనియు యుష్మచ్ఛబ్దమునకు "వో" అనియు రూపములు కలవు.

తచ్ఛబ్దము (మూఁడులింగములు)—ఏకవచనరూపములు.

	పుం.	నపుం.	స్త్రీ.
ప్ర.	సో, స	తమ్, తద్	సా.
ద్వి.	తమ్	తమ్, తద్	తమ్.
తృ.	తేన	తేన	తయా.
చ. ష.	తస్స	తస్స	తస్సా, తస్సాయా, తిస్సా, తిస్సాయా.
పంచ.	తస్మా, తహ్మా	తస్మా, తహ్మా	తాయ.
సప్త.	తస్మిఀ, తహ్మి	తస్మిఀ	తస్సమ్, తిస్సమ్, తా యమ్.

బహువచనరూపములు.

ప్ర. ద్వి.	తే	తాని	తా, తాయో.
తృ. పం	తేభి, తేహి	తేభి, తేహి	తాభి, తాహి.
చ. ష.	తేసమ్, తేసానమ్	తేసమ్, తేసానమ్	తాసమ్, తాసానమ్.
సప్త.	తేసు	తేసు	తాసు.

ఇదంశబ్దము—ఏకవచనరూపములు.

ప్ర.	అయం	ఇదం, ఇమం	అయం.
ద్వి.	ఇమం	ఇదం, ఇమం	ఇమం.
తృ.	ఇమినా, అనేన	ఇమినా, అనేన	అమాయా.
చ. ష.	ఇమస్స, అస్స	ఇమస్స, అస్స	ఇమిస్సా,అస్సా,ఇమాయ, అస్సాయ.

	పుం.	నపుం.	స్త్రీ.
పంచ.	ఇమస్మా	అస్మా, ఇమ్హా	ఇమాయ.
సప్త.	ఇమస్మి, ఇమమ్హి	అస్మిఁ, ఇమమ్హి	ఇమిస్సం, ఇమాసం, ఇమాయం.

బహువచనరూపములు.

ప్ర. ద్వి.	ఇమే	ఇమాని	ఇమా, ఇమాయో.
తృ. పం.	ఇమేభి, ఇమేహి	ఏభి, ఏహి	ఇమాభి, ఇమాహి.
చ. ష.	ఇమేసమ్	ఇమేసనాం	ఇమాసం.
సప్త.	ఇమేసు	ఇమేసు	ఇమాసు.

యచ్ఛబ్దము — ఏకవచనరూపము.

ప్ర.	యో	యమ్, యద్	యా.
ద్వి.	యమ్	యమ్, యద్	యమ్.
తృ.	యేన	యేన	యాయ.
చ. ష.	యస్స	యస్స	యస్సా, యాయా.
పంచ.	యమ్హా	యమ్హా	యాయా.
సప్త.	యస్మిఁ, యమ్హి	యస్మిఁ, యమ్హి	యస్సం, యాయం.

బహువచనరూపములు.

ప్ర.	యే	యాని	యా, యాయొ.
ద్వి.	యే	యాని	యా, యాయో.
తృ.	యేభి, యేహి	యేభి, యేహి	యాభి, యాహి.
చ. ష.	యేసమ్	యేసమ్	యాసమ్
పంచ.	యేభి, యేహి	యేభి, యేహి	యాభి, యాహి.
సప్త.	యేసు	యేసు	యాసు.

అజంతము లగువిశేషణములలోఁ గొన్నింటికి తరప్, తమప్ ప్రత్యయములు మఱికొన్నిటికి ఇయో, యో, ఇట్ఠ ప్రత్యయములును చేర్పంబడును. ఉ. పాప, పాపతర, పాపతమ, పాపీయో, పాపిట్ఠ.

మత్, వత్, విఁ మొదలగు మతుప్ప్రత్యయము లంతమందుఁ గల విశేషణములకు ఇయో, ఇట్ఠ ప్రత్యయములు చేర్చునపు డామతుప్ప్రత్యయ

ములు లోపించును. ఉ. గుణవా, గుణియో, గుణిట్ఠ; మేధావీ, మేధియో, మేధిట్ఠ. తారతమ్యవివక్షయందుఁ గొన్నివిశేషణవాచకములకు భిన్నరూపము లాదేశమగును.

అంతిక	. నేదియో, నేదిట్ఠ.	అప్ప, యువ	. కనీయో, కనిట్ఠ.
బాఢ	. సాధీయో, సాధిట్ఠ.	పశత్థ	. సేయో, సేట్ఠ.
వుడ్ఢో	. జెయ్యో, జేట్ఠ.		

ప్రశ్నార్థకసర్వనామములు—వీనిలో "కిమ్" శబ్దము ప్రధానము. దీనికి యచ్ఛబ్దమునకువలెనే రూపనిష్పత్తి. నపుంసక ప్రథమవిభక్త్యేకవచనము "కిమ్" పుంలింగ నపుంసకలింగములలోఁ జతుర్థ్యేకవచన షష్ఠ్యేకవచనముల యందు కస్స, కిస్స అనియును, కస్మిమ్, కమ్హి, కిస్సిమ్, కిమ్హి అని రూపములు.

సంఖ్యావాచక సర్వనామములు.

1. ఏక, 2. ద్వి, 3. తి, 4. చతు, 5. పంచ, 6. ఛ, 7. సత్త. 8. అట్ఠ, 9. నవ, 10. దశ, 11. ఏకాదశ, 12. ద్వాదస, 13. తెరస, 14. చతుద్దస, 15. పంచదశ, 16. సోడశ, 17. సత్తదస, సత్తరస, 18. అట్ఠాదస, అట్ఠారస, 19. ఏకానవింసం, ఎకానవిశతి, 20. వీసమ్, వీసతి. 30. తింసం, తింసతి, 40. శత్తారింసమ్, సతలిసమ్, తలిసమ్, 50. పన్నాసమ్, పన్నాస, 60. సట్ఠి, సట్ఠిమ్, 70. సత్తతి, సత్తరి, 80. అసీతి, 90. నవతి, 100. శతమ్, 1000. సాహస్సమ్.

ఏకశబ్దమునకు సర్వనామములవలె నిష్పత్తి.

ప్ర. ద్వి.	ద్వే, దువె.	చ. ష.	ద్విన్నం, దువిన్నమ్.
తృ. పం.	ద్విభి, దూహి.	సప్త.	ద్విసు.

ఉభశబ్దము.

ప్ర. ద్వి.	ఉభో, ఉభె.	చ. ష.	ఉభిన్నమ్.
తృ. పం.	ఉభోభి, ఉభోహి, ఉభేభి, ఉభేహి,	సప్త.	ఉభోసు, ఉభేసు.

త్రిశబ్దము.

	పుం.	నపుం.		పుం.	నపుం.
ప్ర. ద్వి.	తయో	తీని.	చ. ష.	తిన్నమ్	తిన్నన్నమ్.
తృ. పం.	తీభి	తీహి.	సప్త.	తిసు	తీసు.

త్రిశబ్ద స్త్రీలింగరూపములు.

ప్ర. ద్వి.	తిణ్ణో.	చ. ష.	తిణ్హన్నమ్.
తృ. పం.	తిభి, తిహి.	సప్త.	తీసు.

చతుశ్శబ్దము.

	పుం.	నపుం.
ప్ర. ద్వి.	శత్తారో, శతురో.	శత్తారి.
తృ. పం.	శతుభి, శతూహి, శతుహి.	శతుభి, శతూహి, శతుహి.
చ. ష.	శతున్నమ్.	శతున్నమ్.
సప్త.	శతసు.	శతసు.

స్త్రీలింగరూపములు.

ప్ర. ద్వి.	శతస్సో.	చ. ష.	శతస్సన్నమ్.
తృ. పం.	శతూభి, శతుభి, శతుహి.	సప్త.	శతూసు.

పంచ అనుదానికి తృతీయాపంచమీవిభక్తులలో "పంచహి" అనియు, చతుర్థీషష్ఠీవిభక్తులలో "పంచన్నమ్" అనియు, సప్తమిలో "పంచసు" అనియు రూపములు. అకారాంతము లగుసంఖ్యావాచకముల కన్నిటికి నీతీరుననే రూపసిద్ధి యని యెఱుంగవలయును. ఇకారాంతసంఖ్యావాచకములు సంస్కృతభాషలో నికారాంతస్త్రీలింగశబ్దములవలెను, శతమ్, సహస్సం మొదలగునవి అకారాంతనపుంసకలింగములవలెను రూపసిద్ధి.

సంధి—అచ్‌సంధి మిశ్రసంధి యని పాలీభాషలో సంధి రెండువిధములు. ఈభాషలో హల్సంధి లేదు. అచ్చుతో నచ్చున కైనసంధి అచ్‌సంధి యనంబడును. అచ్చునకు హల్లునకు నైనసంధి మిశ్రసంధి. ఈసంధిప్రకరణమందుఁ జెప్పవలసిన దంతయు బాహ్యసంధిని (exteranal sandhi) గుఱించియే కాని ఆంతరసంధి (internal sandhi) నిగూర్చి కాదు. లోఁగడఁ బ్రతిపాదింపఁబడిన యక్షరశిక్షలోనే (phonetics) యాంతరసంధి సూచింపఁబడినది. సంస్కృతభాషలోవలె దీనియందుఁ బదసంధి ముఖ్యము కాదు. కాదాచిత్కముగా నుండును. గద్యభాగములయందుఁ గ్రియాపదములకు నామవాచకములకు, నవ్యయములకు సర్వనామములకుఁ దఱచుగా సంధి చేయఁబడును. ఉ. తస్స + ఏవ = తస్సేవ, యద్ + నూన = యన్నూన. చ, ఇతి (తి) అపి (పి) ఏవ మొదలగునవి ముఖ్యముగా సంధిలోఁ గానవచ్చును. ఉ. కించిద్ + ఏవ = కించిఏవ, తథా + అపి = తథాపి. కథం + చ = కథంచ. నఞ్ తరువాత నచ్చు వచ్చినయెడల నఞ్‌లో అకారము లోపించును. ఉ. న + అస్తి = నాస్తి, న + ఏవ = నేవ.

ములు లోపించును. ఉ. గుణవా, గుణియో, గుణిట్ఠ; మేధావీ, మేధియో, మేధిట్ఠ. తారతమ్యవివక్షణయందుఁ గొన్నివిశేషణవాచకములకు భిన్నరూపము లాదేశమగును.

అంతిక . నేదియో, నేదిట్ఠ. అప్ప, యువ . కనీయో, కనిట్ఠ.
బాఢ . సాధీయో, సాధిట్ఠ. పశత్థ . సేయో, సేట్ఠ.
వృద్ధో . జెయ్యో, జేట్ఠ.

ప్రశ్నార్థకసర్వనామములు—వీనిలో "కిమ్" శబ్దము ప్రధానము. దీనికి యచ్ఛబ్దమునకువలెనే రూపనిష్పత్తి. నపుంసక ప్రథమవిభక్త్యేకవచనము "కిమ్" పుంలింగ నపుంసకలింగములలోఁ జతుర్థ్యేకవచన షష్ఠ్యేకవచనముల యందు కస్స, కిస్స అనియును, కస్మిమ్, కమ్హి, కిస్మిమ్, కిమ్హి అని రూపములు.

సంఖ్యావాచక సర్వనామములు.

1. ఏక, 2. ద్వి, 3. తి, 4. చతు, 5. పంచ, 6. చ, 7. సత్త. 8. అట్ఠ, 9. నవ, 10. దశ, 11. ఏకాదశ, 12. ద్వాదస, 13. తెరస, 14. చతుద్దస, 15. పంచదశ, 16. సోడశ, 17. సత్తదస, సత్తరస, 18. అట్ఠాదస, అట్ఠారస, 19. ఏకానవింసం, ఎకానవిశతి, 20. వీసమ్, వీసతి. 30. తింసం, తింసతి, 40. శత్తారింసమ్, సతలిసమ్, తలిసమ్, 50. పన్నాసమ్, పన్నాస, 60. సట్ఠి, సట్ఠిమ్, 70. సత్తతి, సత్తరి, 80. అసీతి, 90. నవతి, 100. శతమ్, 1000. సాహస్సమ్.

ఏకశబ్దమునకు సర్వనామములవలె నిష్పత్తి.

ప్ర. ద్వి. ద్వే, దువె. చ. ష. ద్విన్నం, దువిన్నమ్.
తృ. పం. ద్విభి, దూహి. సప్త. ద్విసు.

ఉభశబ్దము.

ప్ర. ద్వి. ఉభో, ఉభె. చ. ష. ఉభిన్నమ్.
తృ. పం. ఉభోభి, ఉభోహి, ఉభేభి, ఉభేహి, సప్త. ఉభోసు, ఉభేసు.

త్రిశబ్దము.

	పుం.	నపుం.		పుం.	నపుం.
ప్ర. ద్వి.	తయో	తీని.	చ. ష.	తిన్నమ్	తిన్నన్నమ్.
తృ. పం.	తీభి	తీహి.	సప్త.	తిసు	తీసు.

త్రిశబ్ద స్త్రీలింగరూపములు.

ప్ర. ద్వి.	తిణ్ణో.	చ. ష.	తిస్సన్నమ్.
తృ. పం.	తిభి, తిహి.	సప్త.	తీసు.

చతుశ్శబ్దము.

	పుం.	నపుం.
ప్ర. ద్వి.	చత్తారో, చతురో.	చత్తారి.
తృ. పం.	చతుభి, చతూహి, చతుహి.	చతుభి, చతూహి, చతుహి.
చ. ష.	చతున్నమ్.	చతున్నమ్.
సప్త.	చతసు.	చతసు.

స్త్రీలింగరూపములు.

ప్ర. ద్వి.	చతస్సో.	చ. ష.	చతస్సన్నమ్.
తృ. పం.	చతూభి, చతుభి, చతుహి.	సప్త.	చతూసు.

పంచ అనుదానికి తృతీయాపంచమీవిభక్తులలో "పంచహి" అనియు, చతుర్థీషష్ఠీవిభక్తులలో "పంచన్నమ్" అనియు, సప్తమిలో "పంచసు" అనియు రూపములు. అకారాంతము లగుసంఖ్యావాచకముల కన్నిటికి నీతీరుననే రూపనిష్పత్తి యని యెఱుంగవలయును. ఇకారాంతసంఖ్యావాచకములు సంస్కృతభాషలో నికారాంతస్త్రీలింగశబ్దములవలెను, శతమ్, సహస్సం మొదలగునవి అకారాంతనపుంసకలింగములవలెను రూపనిష్పత్తి.

సంధి—అచ్‌సంధి మిశ్రసంధి యని పాలీభాషలో సంధి రెండువిధములు. ఈభాషలో హల్సంధి లేదు. అచ్చుతో నచ్చున కైనసంధి అచ్‌సంధి యనంబడును. అచ్చునకు హల్లునకు నైనసంధి మిశ్రసంధి. ఈసంధిప్రకరణమందుఁ జెప్పవలసిన దంతయు బాహ్యసంధిని (exteranal sandhi) గుఱించియే కాని ఆంతరసంధి (internal sandhi) నిగూర్చి కాదు. లోఁగడఁ బ్రతిపాదింపఁబడిన యక్షరశిక్షలోనే (phonetics) యాంతరసంధి సూచింపఁబడినది. సంస్కృతభాషలోవలె దీనియందుఁ బదసంధి ముఖ్యము కాదు. కాదాచిత్కముగా నుండును. గద్యభాగములయందుఁ క్రియాపదములకు నామవాచకములకు, నవ్యయములకు సర్వనామములకుఁ దఱచుగా సంధి చేయఁబడును. ఉ. తస్స + ఏవ = తస్సేవ, యద్ + నూన = యన్నూన. చ, ఇతి (తి) అపి (పి) ఏవ మొదలగునవి ముఖ్యముగా సంధిలోఁ గానవచ్చును. ఉ. కించిద్ + ఏవ = కించిఏవ, తథా + అపి = తథాపి. కథం + చ = కథంచ. నఞ్ తరువాత నచ్చు వచ్చినయెడల నఞ్‌లో అకారము లోపించును. ఉ. న + అస్తి = ణత్థి, న + ఏవ = నేవ.

ములు లోపించును. ఉ. గుణవా, గుణియో, గుణిట్ఠ; మేధావీ, మేధియో, మేధిట్ఠ. తారతమ్యవివక్షణయందుఁ గొన్ని విశేషణవాచకములకు భిన్నరూపము లాదేశమగును.

అంతిక . నేదియో, నేదిట్ఠ. అప్ప, యువ . కనీయో, కనిట్ఠ.
బాఢ . సాధీయో, సాధిట్ఠ. పశత్థ . సేయో, సేట్ఠ.
వుడ్ఢో . జెయ్యో, జేట్ఠ.

ప్రశ్నార్థకసర్వనామములు—వీనిలో "కిమ్" శబ్దము ప్రధానము. దీనికి యచ్ఛబ్దమునకువలెనే రూపనిష్పత్తి. నపుంసక ప్రథమవిభక్త్యేకవచనము "కిమ్" పుంలింగ నపుంసకలింగములలోఁ జతుర్థ్యేకవచన షష్ఠ్యేకవచనముల యందు కస్స, కిస్స అనియును, కస్మిమ్, కమ్హి, కిస్మిమ్, కిమ్హి అని రూపములు.

సంఖ్యావాచక సర్వనామములు.

1. ఏక, 2. ద్వి, 3. తి, 4. చతు, 5. పంచ, 6. చ, 7. సత్త. 8. అట్ఠ, 9. నవ, 10. డశ, 11. ఏకాదశ, 12. ద్వాదస, 13. తెరస, 14. చతుద్దస, 15. పంచదశ, 16. సోడశ, 17. సత్తదస, సత్తరస, 18. అట్ఠాదస, అట్ఠారస, 19. ఏకానవింసం, ఎకానవిశతి, 20. వీసమ్, వీసతి. 30. తింసం, తింసతి, 40. శత్తారింసమ్, సతలిసమ్, తలిసమ్, 50. పన్నాసమ్, పన్నాస, 60. సట్ఠి, సట్ఠిమ్, 70. సత్తతి, సత్తరి, 80. అసీతి, 90. నవతి, 100. శతమ్, 1000. సాహస్సమ్.

ఏకశబ్దమునకు సర్వనామములవలె నిష్పత్తి.

ప్ర. ద్వి. ద్వె, దువె. చ. ష. ద్విన్నం, దువిన్నమ్.
తృ. పం. ద్విభి, దూహి. సప్త. ద్విసు.

ఉభశబ్దము.

ప్ర. ద్వి. ఉభో, ఉభె. చ. ష. ఉభిన్నమ్.
తృ. పం. ఉభోభి, ఉభోహి, ఉభేభి, ఉభేహి. సప్త. ఉభోసు, ఉభేసు.

త్రిశబ్దము.

	పుం.	నపుం.		పుం.	నపుం.
ప్ర. ద్వి.	తయో	తీని.	చ. ష.	తిన్నమ్	తిన్నన్నమ్.
తృ. పం.	తీభి	తీహి.	సప్త.	తిసు	తిసు.

త్రిశబ్ద స్త్రీలింగరూపములు.

ప్ర. ద్వి.	తిస్సో.	చ. ష.	తిస్సన్నమ్.
తృ. పం.	తిభి, తిహి.	సప్త.	తీసు.

చతుశ్శబ్దము.

	పుం.	నపుం.
ప్ర. ద్వి.	చత్తారో, చతురో.	చత్తారి.
తృ. పం.	చతుభి, చతూహి, చతుహి.	చతుభి, చతూహి, చతుహి.
చ. ష.	చతున్నమ్.	చతున్నమ్.
సప్త.	చతసు.	చతసు.

స్త్రీలింగరూపములు.

ప్ర. ద్వి.	చతస్సో.	చ. ష.	చతస్సన్నమ్.
తృ. పం.	చతూభి, చతుభి, చతుహి.	సప్త.	చతూసు.

పంచ అనుదానికి తృతీయాపంచమీవిభక్తులలో "పంచహి" అనియు, చతుర్థీషష్ఠీవిభక్తులలో "పంచన్నమ్" అనియు, సప్తమిలో "పంచసు" అనియు రూపములు. అకారాంతము లగుసంఖ్యావాచకముల కన్నిటికి నీతీరుననే రూపనిష్పత్తి యని యెఱుంగవలయును. ఇకారాంతసంఖ్యావాచకములు సంస్కృతభాషలో నికారాంతస్త్రీలింగశబ్దములవలెను, శతమ్, సహస్సం మొదలగునవి అకారాంతనపుంసకలింగములవలెను రూపనిష్పత్తి.

సంధి—అచ్సంధి మిశ్రసంధి యని పాలీభాషలో సంధి రెండువిధములు. ఈభాషలో హల్సంధి లేదు. అచ్చుతో నచ్చిన నైనసంధి అచ్సంధి యనంబడును. అచ్చునకు హల్లునకు నైనసంధి మిశ్రసంధి. ఈసంధిప్రకరణమందుఁ జెప్పవలసిన దంతయు బాహ్యసంధిని (exteranal sandhi) గుఱించియే కాని అంతరసంధి (internal sandhi) నిగూర్చి కాదు. లోఁగడఁ బ్రతిపాదింపఁబడిన యక్షరశిక్షలోనే (phonetics) యాంతరసంధి సూచింపఁబడినది. సంస్కృతభాషలోవలె దీనియందుఁ బదసంధి ముఖ్యము కాదు. కాదాచిత్కముగా నుండును. గద్యభాగములయందుఁ గ్రియాపదములకు నామవాచకములకు, నవ్యయములకు సర్వనామములకుఁ దఱచుగా సంధి చేయఁబడును. ఉ. తస్స + ఏవ = తస్సేవ, యద్ + నూన = యన్నూన. చ, ఇతి (తి) అపి (పి) ఏవ మొదలగునవి ముఖ్యముగా సంధిలోఁ గానవచ్చును. ఉ. కించివ్ + ఎవ = కించిఎవ, తథా + అపి=తథాపి. కథం + చ=కథంచ. నఞ్ తరువాత నచ్చు వచ్చిన యెడల నఞ్ లో అకారము లోపించును. ఉ. న + అస్తి = నత్థి, న + ఎవ = నేవ.

ములు లోపించును. ఉ. గుణవా, గుణిెయో, గుణిట్ఠ; మేధావీ, మేధియో, మేధిట్ఠ. తారతమ్యవివక్షయందుఁ గొన్నివిశేషణవాచకములకు భిన్నరూపము లాదేశమగును.

అంతిక .	నేదియో, నేదిట్ఠ.	అప్ప, యువ .	కనీయో, కనిట్ఠ.
బాధ .	సాధీయో, సాధిట్ఠ.	పశత్థ .	సేయో, సేట్ఠ.
వుడ్ఢో .	జెయ్యో, జేట్ఠ.		

ప్రశ్నార్థకసర్వనామములు—వీనిలో "కిమ్" శబ్దము ప్రధానము. దీనికి యచ్ఛబ్దమునకువలెనే రూపనిష్పత్తి. నపుంసక ప్రథమవిభక్త్యేకవచనము "కిమ్" పుంలింగ నపుంసకలింగములలోఁ జతుర్థ్యేకవచన షష్ఠ్యేకవచనముల యందు కస్స, కిస్స అనియును, కస్మిమ్, కమ్హి, కిస్సిమ్, కిమ్హి అని రూపములు.

సంఖ్యావాచక సర్వనామములు.

1. ఏక, 2. ద్వి, 3. తి, 4. చతు, 5. పంచ, 6. చ, 7. సత్త. 8. అట్ఠ, 9. నవ, 10. డశ, 11. ఏకాదశ, 12. ద్వాదస, 13. తెరస, 14. చతుద్దస, 15. పంచదశ, 16. సోడశ, 17. సత్తదస, సత్తరస, 18. అట్ఠాదస, అట్ఠారస, 19. ఏకానవింసం, ఎకానవిశతి, 20. వీసమ్, వీసతి. 30. తింసం, తింసతి, 40. శత్తారింసమ్, సతలిసమ్, తలిసమ్, 50. పన్నాసమ్, పన్నాస, 60. సట్ఠి, సట్ఠిమ్, 70. సత్తతి, సత్తరి, 80. అసీతి, 90. నవతి, 100. శతమ్, 1000. సాహస్సమ్.

ఏకశబ్దమునకు సర్వనామములవలె నిష్పత్తి.

ప్ర. ద్వి.	ద్వే, దువె.	చ. ష.	ద్విన్నం, దువిన్నమ్.
తృ. పం.	ద్విభి, దూహి.	సప్త.	ద్విసు.

ఉభశబ్దము.

ప్ర. ద్వి.	ఉభో, ఉభె.	చ. ష.	ఉభిన్నమ్.
తృ. పం.	ఉభోభి, ఉభోహి, ఉభేభి, ఉభేహి,	సప్త.	ఉభోసు, ఉభేసు.

త్రిశబ్దము.

	పుం.	నపుం.		పుం.	నపుం.
ప్ర. ద్వి.	తయో	తీని.	చ. ష.	తిన్నమ్	తిన్నన్నమ్.
తృ. పం.	తీభి	తీహి.	సప్త.	తిసు	తీసు.

త్రిశబ్ద స్త్రీలింగరూపములు.

ప్ర. ద్వి.	తిస్సో.	చ. ష.	తిస్సన్నమ్.
తృ. పం.	తిభి, తిహి.	సప్త.	తీసు.

చతుశ్శబ్దము.

	పుం.	నపుం.
ప్ర. ద్వి.	చత్తారో, చతురో.	చత్తారి.
తృ. పం.	చతుభి, చతూహి, చతుహి.	చతుభి, చతూహి, చతుహి.
చ. ష.	చతున్నమ్.	చతున్నమ్.
సప్త.	చతసు.	చతసు.

స్త్రీలింగరూపములు.

ప్ర. ద్వి.	చతస్సో.	చ. ష.	చతస్సన్నమ్.
తృ. పం.	చతూభి, చతుభి, చతుహి.	సప్త.	చతూసు.

పంచ అనుదానికి తృతీయాపంచమీవిభక్తులలో "పంచహి" అనియు, చతుర్థీషష్ఠీవిభక్తులలో "పంచన్నమ్" అనియు, సప్తమిలో "పంచసు" అనియు రూపములు. అకారాంతము లగుసంఖ్యావాచకముల కన్నిటికి నీతీరుననే రూపనిష్పత్తి యని యెఱుంగవలయును. ఇకారాంతసంఖ్యావాచకములు సంస్కృతభాషలో నికారాంతస్త్రీలింగశబ్దములవలెను, శతమ్, సహస్సం మొదలగునవి అకారాంతనపుంసకలింగములవలెను రూపనిష్పత్తి.

సంధి—అచ్సంధి మిశ్రసంధి యని పాలీభాషలో సంధి రెండువిధములు. ఈభాషలో హల్సంధి లేదు. అచ్చుతో నచ్చున కైనసంధి అచ్సంధి యనంబడును. అచ్చునకు హల్లునకు నైనసంధి మిశ్రసంధి. ఈసంధిప్రకరణమందుం జెప్పవలసిన దంతయు బాహ్యసంధిని (exteranal sandhi) గుఱించియే కాని ఆంతరసంధి (internal sandhi) నిగూర్చి కాదు. లోఁగడఁ బ్రతిపాదింపఁబడిన యక్షరశిక్షలోనే (phonetics) యాంతరసంధి సూచింపఁబడినది. సంస్కృతభాషలోవలె దీనియందుఁ బదసంధి ముఖ్యము కాదు. కాదాచిత్కముగా నుండును. గద్యభాగములయందుఁ గ్రియాపదములకు నామవాచకములకు, నవ్యయములకు సర్వనామములకుఁ దఱచుగా సంధి చేయఁబడును. ఉ. తస్స+ఏవ = తస్సేవ, యద్+నూన = యన్నూన. చ, ఇతి (తి) అపి (పి) ఏవ మొదలగునవి ముఖ్యముగా సంధిలోఁ గానవచ్చును. ఉ. కించిద్+ఎవ = కించిఎవ, తథా+అపి=తథాపి. కథం+చ=కథంచ. నఞ్ తరువాత నచ్చు వచ్చినయెడల నఞ్ లో అకారము లోపించును. ఉ. న+అస్తి = ణత్థి, న+ఎవ = నేవ.

ములు లోపించును. ఉ. గుణవా, గుణియో, గుణిట్ఠ; మేధావీ, మేధియో, మేధిట్ఠ. తారతమ్యవివక్షణయందుఁ గొన్నివిశేషణవాచకములకు భిన్నరూపములాదేశమగును.

అంతిక . నేదియో, నేదిట్ఠ. అప్ప, యువ . కనీయో, కనిట్ఠ.
బాఢ . సాధీయో, సాధిట్ఠ. పశత్థ . సేయో, సేట్ఠ.
వుడ్ఢో . జెయ్యో, జేట్ఠ.

ప్రశ్నార్థకసర్వనామములు—వీనిలో "కిమ్" శబ్దము ప్రధానము. దీనికి యచ్ఛబ్దమునకువలెనే రూపనిష్పత్తి. నపుంసక ప్రథమవిభక్త్యేకవచనము "కిమ్" పుంలింగ నపుంసకలింగములలోఁ జతుర్థ్యేకవచన షష్ఠ్యేకవచనముల యందు కస్స, కిస్స అనియును, కస్మిమ్, కమ్హి, కిస్మిమ్, కిమ్హి అని రూపములు.

సంఖ్యావాచక సర్వనామములు.

1. ఏక, 2. ద్వి, 3. తి, 4. చతు, 5. పంచ, 6. చ, 7. సత్త. 8. అట్ఠ, 9. నవ, 10. దశ, 11. ఏకాదశ, 12. ద్వాదస, 13. తెరస, 14. చతుద్దస, 15. పంచదశ, 16. సోడశ, 17. సత్తదస, సత్తరస, 18. అట్ఠాదస, అట్ఠారస, 19. ఏకానవింసం, ఎకానవిశతి, 20. వీసమ్, వీసతి. 30. తింసం, తింసతి, 40. శత్తారింసమ్, సతలిసమ్, తలిసమ్, 50. పన్నాసమ్, పన్నాస, 60. సట్ఠి, సట్ఠిమ్, 70. సత్తతి, సత్తరి, 80. అసీతి, 90. నవతి, 100. శతమ్, 1000. సాహస్సమ్.

ఏకశబ్దమునకు సర్వనామములవలె నిష్పత్తి.

ప్ర. ద్వి.	ద్వే, దువె.	చ. ష.	ద్విన్నం, దువిన్నమ్.
తృ. పం.	ద్విభి, దూహి.	సప్త.	ద్విసు.

ఉభశబ్దము.

ప్ర. ద్వి.	ఉభో, ఉభె.	చ. ష.	ఉభిన్నమ్.
తృ. పం.	ఉభోభి, ఉభోహి, ఉభేభి, ఉభేహి,	సప్త.	ఉభోసు, ఉభేసు.

త్రిశబ్దము.

	పుం.	నపుం.		పుం.	నపుం.
ప్ర. ద్వి.	తయో	తీని.	చ. ష.	తిన్నమ్	తిన్నన్నమ్.
తృ. పం.	తీభి	తీహి.	సప్త.	తిసు	తీసు.

త్రిశబ్ద స్త్రీలింగరూపములు.

ప్ర. ద్వి. తిస్సో. చ. ష. తిస్సన్నమ్.
తృ. పం. తిభి, తిహి. సప్త. తీసు.

చతుశ్శబ్దము.

పుం.		నపుం.
ప్ర. ద్వి.	శత్తారో, శతురో.	శత్తారి.
తృ. పం.	శతుభి, శతూహి, శతుహి.	శతుభి, శతూహి, శతుహి.
చ. ష.	శతున్నమ్.	శతున్నమ్.
సప్త.	శతసు.	శతసు.

స్త్రీలింగరూపములు.

ప్ర. ద్వి. శతస్సో. చ. ష. శతస్సన్నమ్.
తృ. పం. శతూభి, శతుభి, శతుహి. సప్త. శతూసు.

పంచ అనుదానికి తృతీయాపంచమీవిభక్తులలో "పంచహి" అనియు, చతుర్థీషష్ఠీవిభక్తులలో "పంచన్నమ్" అనియు, సప్తమిలో "పంచసు" అనియు రూపములు. అకారాంతము లగుసంఖ్యావాచకముల కన్నిటికి నీతీరుననే రూపనిష్పత్తి యని యెఱుంగవలయును. ఇకారాంతసంఖ్యావాచకములు సంస్కృతభాషలో నికారాంతస్త్రీలింగశబ్దములవలెను, శతమ్, సహాస్సం మొదలగునవి అకారాంతనపుంసకలింగములవలెను రూపనిష్పత్తి.

సంధి—అచ్సంధి మిశ్రసంధి యని పాలీభాషలో సంధి రెండువిధములు. ఈభాషలో హల్సంధి లేదు. అచ్చుతో నచ్చున కైనసంధి అచ్సంధి యనంబడును. అచ్చునకు హల్లునకు నైనసంధి మిశ్రసంధి. ఈసంధిప్రకరణమందుఁ జెప్పవలసిన దంతయు బాహ్యసంధిని (exteranal sandhi) గుఱించియే కాని ఆంతరసంధి (internal sandhi) నిగూర్చి కాదు. లోఁగడఁ బ్రతిపాదింపఁబడిన యక్షరశిక్షలోనే (phonetics) యాంతరసంధి సూచింపఁబడినది. సంస్కృతభాషలోవలె దీనియందుఁ బదసంధి ముఖ్యము కాదు. కాదాచిత్కముగా నుండును. గద్యభాగములయందుఁ గ్రియాపదములకు నామవాచకములకు, నవ్యయములకు సర్వనామములకుఁ దఱచుగా సంధి చేయఁబడును. ఉ. తస్స + ఏవ = తస్సేవ, యద్ + నూన = యన్నూన. చ, ఇతి (తి) అపి (పి) ఏవ మొదలగునవి ముఖ్యముగా సంధిలోఁ గానవచ్చును. ఉ. కించిద్ + ఎవ = కించిఎవ, తథా + అపి = తథాపి. కథం + చ = కథంచ. నఞ్ తరువాత నచ్చు వచ్చినయెడల నఞ్‌లో అకారము లోపించును. ఉ. న + అస్తి = ణత్థి, న + ఎవ = నేవ.

మఱికొందఱు వైయాకరణులు పదసంధిని మూఁడుతెరగతులుగా విభజించిరి. ఎట్లన:

1. అజాది యగుసంబోధ్యవాచకమునకుఁ బూర్వమందు దజంత మగుపద మున్నచో సంధి యగును. ఉ. గచ్ఛ + వృష = గచ్ఛావుసో.

2. క్రియాపదమునకు ముందుగాని వెనుకఁగాని నామవాచక మున్నయెడల సంధి యగును. ఉ. ఉత్థాయ + ఆసన = ఉత్థాయాసనా, ఆసన + ఉత్థాయ = ఆసనావుత్థాయ.

3. పరస్పరసంబంధము గలరెండునామవాచకములకు సంధి యగును. ఉ. దుఃఖస్స + అంతం = దుఃఖస్సాంతం.

అచ్‌సంధి—1. అకారమునకు అకారము పరమగునపుడు ఆకార మేకాదేశ మగును. ఉ. న + అసక్ఖి = నాసక్ఖి.

2. అకారమున కికారముగాని ఈకారముగాని పరమగునపుడు ఏకార మేకాదేశ మగును. (సంస్కృతభాషలో దీనికి గుణసంధి యని పేరు). ఉ. కోకిలాయ + ఇవ = కోకిలాయేవ. అకారముకంటె "ఇతి" అనునది పరమగునపుడు ఏకారము రాక ఆకారమే వచ్చును. ఉ. తిస్స + ఇతి = తిస్సాతి.

3. అకారమునకు ఉకారము పరమగునపుడు ఓకారము వచ్చును. ఉ. న + ఉపేతి = నోపేతి. పక్ఖండితా + ఉదధిం = పక్ఖండితోదధిం.

4. ఇకారమునకు ఓకారమునకుఁ బూర్వమందున్న అకారము తఱచుగా లోపించును. ఉ. గహ్నాత + ఎతమ్ = గహ్నాతేతమ్, ఇ + ఓతతమ్ = ఇవోతతమ్.

5. ఇకారమున కికారము పరమైనపుడు ఈకార మేకాదేశ మగును. ఉ. పలుజ్జ + ఇతి = పలుజ్జీతి.

6. అచ్చుముందఱి ఉకారము లోపించును. ఉ. సమేతు + ఆయస్మ = సమేతాయస్మ.

7. దీర్ఘాచ్చునకుఁగాని హ్రస్వాచ్చునకుఁగాని ముందున్నఎకారము లోపించును. ఉ. మే + ఆసి = మాసి

మిశ్రసంధి—1. పదాదియందు హల్సామ్యాపత్తివలన నేకాక్షరము లయినద్విత్వాక్షరములు అజంతము లయినపదములతరువాత మరల ద్విత్వాక్షరము లగును. ఉ. యత్ర + స్థితం = యత్రథితమ్ = యత్రత్థితం.

2. కొన్నిస్థలములయందు లోపించినకొనహల్లు మఱియొకహల్లుముందఱ మరల నుదయించును. ఉ. యావాత్ + చ + ఇదమ్ = యావాచఇదమ్ = యావాచ్చిదమ్.

3 వృత్తపాదమందొకవర్ణమును లఘువుగా మార్పవలసివచ్చినప్పుడు హల్లుముందఱ ననుస్వారము లోపింపఁజేయఁబడును. ఉ. ముంచెయ్యామ్ (ముంచేయమ్) అనుటకు - నోచెముంచెయ్యచండినుమ్ - ఇచట ముంచెయ్యం అనునిధిలిత్రూపమం దున్నయనుస్వారము లోపించి ముంచెయ్య యని యైనది.

4. మఱికొన్నిచోట్ల ననుస్వారమునకుఁ బరముగానున్న యచ్చు లోపించును. ఉ. సోవన్నమయం, అనున్నతమ్ - అనునది సోవన్నమయంనున్నతమ్ - అని మాఱినది.

క్రియలు—పాలీభాషలోనిధాతువులు సంస్కృతధాతువులవలెనే విభజింపఁబడి యున్నవి. ఇవి యేడు తరగతులు. వీనిలో మొదటిది నాలుగు తరగతులుగా విభజింపఁబడియున్నది. ఈనాలుగుతరగతులు క్రమముగా భ్వాది అదాది జుహోత్యాది తుదాది. మిగిలిన ఆఱుతరగతులు శేషించిన రుధాది, దివాది, స్వాది, క్ర్యాది, తనాది, చురాది.

౧. 1. మొదటితరగతిధాతువులకు ఈకారముగాని ఊకారముగాని హల్లుగాని అంతమం దుండును. వీనికి గుణము వచ్చును. అకారము (వికరణసంజ్ఞ) చేర్పఁబడును. ఉ. భూ - భవామి.

2. ఈతరగతిలోనిహలంతధాతువులకు అకారము చేర్పఁబడునుగాని గుణము రాదు. ఉ. తుద్ - తుదామి.

3. ఈతరగతిలోనిధాతువు లజాదిధాతువులు. గుణము వచ్చునుగాని వికరణసంజ్ఞ రాదు. ఉ. ఇ - ఎమి.

4. ఈతరగతిధాతువులప్రథమాక్షరమునకు ద్విరుక్తి (reduplication) వచ్చును. ఉ. హు - జుహోమి.

౨. 1. రెండవగుంపులోనిధాతువులు కొనహల్లునకు ముందు నకారము కలిగియుండును. అకారము చేర్పఁబడును. ఉ. రుధ్ - రుంధామి.

2. మూఁడవగుంపులోనిధాతువులకు య, యా అనునవి చేర్పఁబడును. ఉ. దివ్ - దిబ్బామి.

3. నాల్గవగుంపులోనిధాతువులకు నా, నూ, ఉనా, మొదలగునవి చేర్పఁబడును. ఉ. శ్రు - సునామి - లేక సునోమి, ఆప్ - పాపునామి.

4. అయిదవగుంపులోనిధాతువు లజంతములు 'నా' అనువికరణ సంజ్ఞ చేర్పఁబడును. ఉ. క్రీ - కినామి.

5. ఆఱవగుంపులోనిధాతువులు హలంతములు. ఉ అనువికరణ సంజ్ఞ చేర్పఁబడును. ఉ. తన్ - తనోమి.

6. ఏడవగుంపులోనిధాతువులకు "అయ" అనునది చేర్పఁబడును. ఉ. చుర్ - చోరయామి చోరేమి. పాలీధాతువులు పరస్మపదములు (పరస్మైపదములు) లేక సకర్మకము లనియు, అత్తనోపదములు (ఆత్మనేపదము) లేక అకర్మకము లనియు రెండుతెగలు. సంస్కృతభాషకంటె నీభాషలో నాత్మనేపదధాతువుల వాడుక తక్కువగా నున్నది. తఱచుగా నీభాషలో నాత్మనేపదములకుఁ బరస్మైపద ప్రత్యయములు చేర్పఁబడును.

సంస్కృతమందువలెనే యీభాష యందును సార్వధాతుకములు ఆర్ధధాతుకములు నని రెండువిధముల లకారములు కలవు. సార్వధాతుకములలో లట్, లోట్, ఆశీర్లిఙ్, విధిలిఙ్, మొదలగునవి యంతర్భూతము లయియున్నవి. ఆర్ధధాతుకములలో లిట్, లుఙ్, ల్భట్, లుట్, మొదలగునవి.

లట్ప్రత్యయములు.

పరస్మపద.		అత్తనోపద.	
ఏక.	బహు.	ఏక.	బహు.
మి	మ.	ఎ	మ్హే.
సి	థ.	సే	వ్హే.
తి	న్తి.	తే	న్తే, రే.

సంస్కృతభూధాతువు హుగా మాఱఁగా—హోమి - హోమ, హోసి - హోథ, హోతి - హోన్తి, అని రూపము లగును.

ఈతరగతిలోని తక్కినధాతువులు యా, వా, మొదలగువానివలె నాకారాంతములు. యాధాతువు లట్టు ప్రథమపురుషబహువచనమందు "యాంతి" అగుటకు బదులుగా "యంతి" అగును. థా (స్థా) లట్టు ప్రథమపురుషైకవచనము, థాతి, దాధాతువునకు దాతి;

బ్రూ ధాతువు.

పరస్మపద.		అత్మనేపద.	
ఏక.	బహు.	ఏక.	బహు.
బ్రూమి	బ్రూమః.	బ్రువే	బ్రూమ్హే
బ్రూసి	బ్రూథ.	బ్రూసె	బ్రూహ్వే.
బ్రూతి, బ్రవీతి	బ్రువంతి.	బ్రూతె	బ్రనన్తె.

అస్ ధాతువు.

	ఏక.	బహు.		ఏక.	బహు.
ఉ - పు	అస్మి, అమ్హి	అస్మ, అమ్హ.	ప్ర - పు	అత్థి	సన్తి.
మ - పు	అసి	అత్థ.			

హుధాతువు.

ఏక.	బహు.	ఏక.	బహు.
జుహోమి	జుహోమ.	జుహోతి, జుహ్వతి	జుహోన్తి, జుహ్వన్తి.
జుహోసి	జుహోథ.		

గాథాభాష.

మనము పైనిఁ జేసిన విమర్శమువలనఁ దక్కిన ప్రాకృతభాషలకంటెఁ బాలీభాష సంస్కృతమునుండి మొట్టమొదట వెలుఁవడినభాష యని కొంత కాలముక్రిందటివఱకు శబ్దశాస్త్రజ్ఞులు కృతసిద్ధాంతులైయుండిరి. కాని విద్వ ద్వర్యుఁడగు Hodgsonమహాశయుఁడు నేపాళ దేశములో నున్నసంస్కృతబౌద్ధమత గ్రంథములను గ్రొత్తగాఁ గనిపెట్టి పాలీభాషకంటెఁ గూడ సంస్కృతముతో నధికతరసాదృశ్యము గలమఱియొకభాషను లోకమునకుఁ బ్రకాశింపఁజేసెను. ఈభాషకు గాథ యనిపేరు. "ఉషికుషి గర్తిభ్యఃస్థన్"అను ఔణాదికసూత్రముచే "గైశబ్దే" అనుధాతువునకు స్థక్ప్రత్యయము రాఁగా "గాథ" అని అయినది. "గాథా వాక్యభేదవృత్తయోః" అని మేదిని. పరిశుద్ధ మగుసంస్కృతభాషలో వచనరూపముగా వ్రాయఁబడినబౌద్ధమతగ్రంథములలో నచ్చటచ్చట గీతరూప ముగాఁ గొంతగ్రంథము వ్రాయఁబడియున్నది. నేపాళదేశచరిత్రకారు లీ జాతి కావ్యములకు గాథ లని పేరిడిరి. పూర్వకాలమం దివి వందులచే గానముచేయఁ బడునవి. వ్యాకరణనియమములను ఛందోనియమములను నతిక్రమించి గ్రంథ కర్తలు గ్రంథరచనముఁజేయుటచే నీ భాష చెడినది. బుద్ధునిచరిత్ర మగులలిత విస్తరము, ప్రజ్ఞాపారమిత, మహావైపుల్యసూత్రము, కారండవ్యూహము మొద

లగు గ్రంథము లీగాథాభాషలో వ్రాయఁబడియున్నవి. ఈ భాషాస్వరూపమును విమర్శించిచూడఁగాఁ గ్రొత్తగా మార్పు మొదలిడినస్థితిలో నున్నట్లు కాన్పించును. తాను సంస్కృతశబ్దమయ మయియున్నను శాస్త్రనియమములకుఁ గట్టువడదు. కొన్నిచోట్ల శ్లోకములయందు ఛందోభంగము, కొన్నిచోట్ల హ్రస్వములకు దీర్ఘము, కొన్నిచోట్ల దీర్ఘములకు హ్రస్వము, అచ్చులు లోపించుట, హల్లులు లోపించుట, ద్విత్వాక్షరములకు ద్విత్వభ్రంశము, మొదలగునవి లలితవిస్తరాది గ్రంథములయందు మెండుగాఁ గానవచ్చుచున్నవి.

1. ఛందోభంగమున కుదాహరణము బుద్ధుని జన్మసమయవర్ణనలోని మాలినీవృత్తము.

ఋతుప్రవరవసంతో యోషితాం మండనీయో భ్రమరవరవిఘుష్టాః కోకిలాంబహిఙ్గీతాః। సుచిరచిరవిచిత్రా భ్రామ్యతే పుష్పరేణుః సాధుదధతిహి ఆజ్ఞాం గచ్ఛామో మావిలంబమ్" "ననమయయయుతేయం మాలినీ భోగిలోకైః" అని మాలినీవృత్తలక్షణము; ప్రతిపాదమునకు రెండు నగణములు, ఒకమగణము, రెండుయగణములు, ఎనిమిదవయక్షరమందు, 1,7నయక్షరమందు యతియు (విరామము) నుండవలెను. ఈవృత్తలక్షణము పైశ్లోకములోఁ బ్రథమ చతుర్థచరణములయందుఁ బట్టలేదు. ఇంతియకాక రేణుశబ్దము పుంలింగ మైనను దానివిశేషణ మగు "సుచిరచిరవిచిత్రా" అనునది స్త్రీలింగములోనున్నది. "భ్రామ్యతి" అనుటకు "భ్రామ్యతే" అని ప్రయోగింపఁబడెను.

2. హ్రస్వమునకు మాఱుగా దీర్ఘము—కోటీశతంగంగాస్రోతసామ్. ఇచట "కోటిశతమ్" అని యుండవలయును. వ్యాధీభయముపగతః అనుచో "వ్యాధిభయ" మని యుండవలెను.

3. దీర్ఘాక్షరము లుండవలసినచోట హ్రస్వము—ఉ. వదతథమమశీఘ్రం సర్వమేతద్విదాయ. ఇచట తథా అనుటకు "తథ" అని యున్నది. తపోవనంప్రవిష్టోమాయదేవీంపృచ్ఛతి. మాయాదేవి అనుటకు "మాయదేవీ" అని యున్నది.

4. బహువచనమున కేకవచనము—సురవధుగగనేఽస్మింస్తంరథంప్రేక్షయంతే. ఇచట సురవధ్వః అనుటకు "సురవధు" అని వ్రాసినాఁడు.

5. అచ్చులు హల్లులు లోపించుట—ఇమదృష్టవస్థామ్. ఇది "ఇమాం దృష్ట్వా అవస్థామ్" అని యుండవలెను. జానామి అనుటకు జానమి.

6. ద్విత్వాక్షరభ్రంశము—ఏషోహి దేవపురుషఃపరమంగిలానః. ఇచట గ్లాన అనుటకు "గిలాన" అని ప్రయోగింపఁబడినది. పూజార్హామ్ అనుటకుఁ "బూజారాహం" అని ప్రయోగము.

7. లింగవచనవిభక్తుల నుపేక్షించుట—

(i) లింగవ్యత్యయము—కృత్వాత్రిలోకీం దుఃఖితాంహ్యానాథామ్ అనుటకు "కృత్వాత్రిలోకం దుఃఖితం హ్యానాథమ్" అని ప్రయోగింపఁబడినది.

నపుంసకలింగబహువచనమునకు స్త్రీలింగైకవచనము. కారణాని అనుటకు "కారణా".

(ii) వచనవ్యత్యయము—తానపిజహిత్వనిర్గతః. ఇచట తావపి యనుటకు "తానపి" యని యున్నది.

(iii) విభక్తివ్యత్యయము—నచ ఉత్థితః ఆసనినాచభూమీ. ఇచట ఆసనాత్ అనుటకు "ఆసనినా" అని యున్నది.

నామవాచకములకుఁ గ్రియాపదములకు నంతమందుఁ జేర్పఁబడుప్రత్యయములకు బదులుగా ననేకస్థలములయందు "ఉ"కారము చేర్చుట యీభాషలోఁ బ్రసిద్ధమైనవైచిత్రి. దిగువను వ్రాసినయుదాహరణములలోఁ జూడుఁడు.

1. లఘుప్రజద్రుమవరుస్పృశయ
2. సుతృపితనరవరుజినగుణరహితా
3. జగతియహితకరుజినగుణ
4. నృపనచమనుక్షుభితో
5. కృతుస్సరిపురిమాం

పై వాక్యములలో నామవాచకములగు "ద్రుమవరు, నరవరు, హితకరు, మను శబ్దములకు, కృతు అను క్రియాపదమునకుఁ గొనను "ఉ"కారము చేర్పంబడినది. కాని సంస్కృతభాషాజ్ఞాన మల్పముగాఁ గలవారి కిట్టివి యర్థము కావు. ఈభాషలో సప్తమ్యేకవచనప్రత్యయ మగుఇకార మెప్పుడును మారదు. సంబోధనప్రథమైకవచనమునకు "ఆ"కారము వచ్చును. కొన్నిశబ్దముల కంతమందు విభక్తిప్రత్యయములు లోపించును. ఉ. 1. అమోఘదర్శిసాలపుష్పపూజితో వైరోచనఃప్రసన్నచిత్త ప్రేక్షితత్ క్షణాంతరమ్. 2. సమస్తదర్శిదృష్టవ వాచభాషితామహార్చిస్కంధి.

పైవాక్యములలో అమోఘదర్శి అనుచో "అమోఘదర్శినా" తృతీయావిభక్తిప్రత్యయము లోపించినది; ప్రసన్నచిత్త అనుచోట సప్తమీవిభక్తి లోపించినది. ప్రేక్షి అనుదానికి ప్రేక్షితవాన్ అని యుండవలెను. మహార్చికి బదులుగా మహార్చిషి యని యుండవలెను.

లలితవిస్తరమందుఁ బ్రయోగింపఁబడిన సర్వనామరూపము లెట్టివికృతిని జెందెనో చూడుఁడు.

సంస్కృతమ్.	గాథా.	సంస్కృతమ్.	గాథా.
మమ, మత్తః	- మహ్యా.	మహ్యాం, మయా	- మి.
త్వయా, త్వాం, తవ	- తుభ్య.	త్వయా -	- తి.
ఏషః -	- అయు.	తస్య -	- తసా.
తాః -	- తే.	ఏభిః -	- అనభిః.
కుత్ర, కేన	- కహిం.		

క్రియలు—ఈభాషలోని క్రియాపదముల కొకనియమము శాస్త్రము లేదు. ఈభాష నుచ్చరించువారలు శబ్దములను బలుకలేక తమయిచ్చకొలఁది మార్చినట్లు కానవచ్చుచున్నది.

సంస్కృతమ్.	గాథా.	సంస్కృతమ్.	గాథా.
దదామి -	- దదమి, దేమి.	బుద్ధ్వా -	- బుద్ధిత్వా.
భవతి -	- భోతి.	శృణ్వంతి	- శృణువంతో.
భవసి -	- భోసి.	పశ్యామి	- ప్రేహామి.
భవంతి -	- భోంతి.	శ్రుత్వా	- శృణియ.
అభూః -	- అభూవిః	దర్శయంతి	- దర్శేంతి.
భవేత్ -	- భవియ.	దదస్వ -	- దద.
భవ -	- భోహి.	జనయ -	- జనేహి.
అవరుహ్య	- ఓరుహిత్వా.	ఉపయన్తి	- ఉపేంతి.
భూత్వా	- భవియా.	పూరయ	- పూరేహి.

కొన్నిహలంతశబ్దముల కజంతరూపములు కానవచ్చుచున్నవి.

జగతః	- జగస్య.	అనంతయశసం	- అనంతయశం.
జగతి	- జగే.	కర్మణః	- కర్మస్య.
నామ్నా	- నామేన.	దుహితరం	- దుహితామ్.
మహాత్మానం	- మహాత్మం.		

పాలీభాషయందువలెనే యీభాషయందును సప్తమ్యేకవచనమందుండు "ఏ"కారము తఱచుగా "ఇ"కారముగా మాఱును.—ఉదరే - ఉదరి. గేహే - గేహి. లోకే-లోకి. ఈరీతిగాఁ బైనుదాహరింపఁబడినవికృతిరూపము లాకాలమందుత్పత్స్యమానము లగుప్రాకృతభాషాపదముల కగ్రగాములని (precursors)

యూహింపఁబడుచున్నవి. ఎట్లన; సంస్కృతభాషలో భూధాతువునకు లట్టులోఁ బ్రథమపురుషైకవచనము భవతి, గాథాభాషలో నారూపము భోతి అయినది. బహువచనము భోంతి, మధ్యమపురుషైకవచనము భోసి, ఈరూపములనుండి హోతి - హోసి, హోన్తి అని మాగధీభాషలోను, ఆహే, అహేత్ - అహేస్, అని మహారాష్ట్రభాషలోను, రూపములు పుట్టినవి. హిందీలో హోతాహే; శ్రుత్వా అనుదానికి సునిత్వా అని ప్రాకృతభాషారూపము. ఇదియే సునియ అనువంగభాషాపదమునకు మూలము.

గాథాభాష, పదరచనయందు సంస్కృతకారకనియమములను సరిగా ననుసరించియున్నను సమాసవిధానమందుఁ బాణినిసూత్రముల కత్యంతవిరుద్ధముగా నున్నది. ఇట్టివి క్రియ, శీఘ్రోచ్చారణము, అజాగరూకత, గ్రామ్యత మొదలగువానిచేఁ గలిగినవిగాని భాషావైచిత్రి యనఁగూడదు. ఛందోభంగదోషమునకుఁగూడ నిదియే కారణము.

గాథాభాషోత్పత్తినిగుఱించి నిశ్చయముగా మన కేమియుఁ దెలియదు. వైపుల్యసూత్ర మనుగ్రంథముయొక్క యన్నిభాగములభాషాభేదముఁ బరిశీలింపఁగా నిట్టిదోషములతోఁ గూడిన యీశ్లోకరూపగ్రంథమును వ్రాసినగ్రంథకర్త సూత్రములు వ్రాసినవానికంటె భిన్నుఁ డని స్పష్టమగుచున్నది, గాని, యిట్టి భాషాభేదము గలయీగ్రంథభాగములవలన దీనియుత్పత్తిని దెలిసికొనుట కవకాశము లేదు. శాక్యముని స్వమతబోధ నారంభించినతరువాత సంస్కృతభాషకుఁ బాలీభాషకు మధ్య నొకదేశభాషగా నేర్పడిన దని మన మూహింపవచ్చునా లేక సంస్కృతభాషతో మంచిపరిచయము లేనివారు కొందఱు సంస్కృతములో గ్రంథములు వ్రాయుటకుఁ బ్రయత్నింపఁగా నవి యీరీతిగాఁ జెడినవని మన మూహింపవలయునా? ఈ రెండంశములలో నేది నిజమో దాని నేర్పఱుచుట చరిత్రవలనఁ గావలెను. ఆలోచింపఁగా నాబుద్ధికి రెండవపక్షమే సంభావ్యముగా నున్నట్టు తోఁచుచున్నది. నేపాళదేశాధిగతగ్రంథసంచయమందీసంగతు లెవ్వియుఁ గానరావు. ఈవిషయమును బాగుగఁ దెలిసికొనవలయు నన్నచో దక్షిణబౌద్ధుల మతసంప్రదాయములను, సింహళదేశపుగ్రంథములను, మొదటఁ జక్కఁగాఁ దెలిసికొనుట యావశ్యకము. అట్లొనర్చినచో నామత గ్రంథములు బ్రాహ్మణులభాష యగుసంస్కృతమునుండి పుట్టిన "పాలీ" యను నొకభాషలో వ్రాయంబడిన వనియు, నాభాషకు బౌద్ధులచైత్యాలయముల యందు వ్రాయంబడినభాషకు లేశము భేదము లేదనియు మనము తెలిసికొనఁ

గలము. వైపుల్యసూత్రములో నున్నశ్లోకగ్రంథభాగ మీభాషలోనే వ్రాయఁబడినది. ఇందుకు సందేహము లేదు. నానావిధదోషములతోఁ గూడిన సంస్కృతపదములు పాలీపదములు సంకరముగాఁ గలియుటచేఁ బుట్టినయొకవిధ మగుభాషలో నీశ్లోకగ్రంథభాగము వ్రాయఁబడినది. ఇట్టిభాష కిడఁదగిన దేశనామ మెద్దియుఁ గానరాదు. కట్టుపాటుతో సంస్కృతము కృషి చేయఁబడనిస్థలములలో నట్టియపభ్రంశభాష పుట్టింపఁబడవచ్చునని మనము తెలిసికొనఁగలము. సింధునదికిఁ బశ్చిమభాగమం దనఁగాఁ గాశ్మీరదేశమం దీసూత్రములు వ్రాయఁబడియుండు నని నానమ్మకము. ఏలయనఁగా నచ్చట నీసంస్కృతభాష మధ్యహిందూస్థానమందువలె నంత బాగుగఁ గృషి చేయఁబడదు. బౌద్ధమతము హిందూస్థానమం దభివృద్ధిలో నున్నసమయమం దీశ్లోకభాష పుట్టిన దనుట యసంభవముగాఁ గానవచ్చుచున్నది. ఏల యనఁగా నాదేశమం దుండుమతగురువులు సంస్కృతభాషనో లేక పాలీభాషనో కృషి చేసియుందురుగాని వీనిని విడిచి యింకొకదాని నెఱుంగరు. అని Bournouf పండితుఁడు Royal Asiatic Journal అనుమాసపత్రికలో గాథాభాషనుగుఱించి వ్రాసియున్నాఁడు. దీనిని Rajendra Lal Mitra అను మఱియొకమహాపండితుఁడు Indo-Aryans అను తనగ్రంథములో నిట్లు ఖండించియున్నాఁడు. "గాథలయం దున్నసంస్కృతభాషాశైలినిగుఱించి Bournouf పండితుఁడు చేసినయెన్నిక తప్పని నాయభిప్రాయము. గాథాకావ్యమం దున్నకవనశిల్పము, పదలాలిత్యము, కడు మెచ్చుకొనఁదగినది. ఇది వ్యాకరణనియమానభిజ్ఞులచే వ్రాయఁబడె నన్నచో నెవరు విశ్వసింతురు. ఆకావ్యకర్తలు గొప్పవైదుష్యము గలవారు. వీ రతిసూక్ష్మబుద్ధిగ్రాహ్యము లయినతర్కవేదాన్తాంశములను మిక్కిలి విశద మయినభాషలోఁ దెలియఁజేసియున్నారు. ఆర్యావృత్తములను దోటకవృత్తములను సొగసుగా రచించియున్నారు. ఇట్టిమహావిద్వాంసులు భూధాతువునకు లట్టులో రూపము తెలియంగరని చెప్పుటకంటె సాహసమేమున్నది. దేశీయములు గాని అపశబ్దములు గాని లేశము లేని శుద్ధమగుసంస్కృతభాషలో వ్రాయఁబడియుండుట, యీగాథలలో నానావిధాపశబ్దములు దేశీయములు లుండుట పరస్పరవిరుద్ధముగాఁ గానవచ్చును. ఈరెంటిని సమన్వయింపఁజేయుట మిక్కిలి దుష్కరము. సంస్కృతమం దసరిపూర్ణజ్ఞానము గలవారై సింధునదికిఁ బైఁగా నున్న దేశములో నున్నవారిచే నీసూత్రములు వ్రాయఁబడినచో వీనిలో నొకభాగ మన్నివిషయములయం దతిశుద్ధముగా నుండుట మఱి

యొకభాగము నానావిధదోషదుష్టముగా నుండుట యెట్లు సంభవించును. ఒక గ్రంథములోనే కొంతభాగము నిర్దుష్టముగాను మఱికొంతభాగము సదోషము గాను వ్రాయుటయం దాగ్రంథకర్తలయుద్దేశ మేమై యుండును? అని ప్రశ్నింపఁగా నీరెండుభాగములును భిన్నకాలికగ్రంథకర్తలచే వ్రాయఁబడిన వని సమాధానము చెప్పవలసియున్నది. అట్లయినచోఁ దప్పులభాషతో వ్రాయఁబడిన యీగ్రంథభాగమును శుద్ధమైనతమగ్రంథములతోఁ గలుపుట కాగ్రంథకర్త లెట్లొప్పుకొన్నారు? వారిమతభక్తి, వారికి మతమం దుండెడియాథార్థ్యజ్ఞానము, వారి కాగ్రంథమందుఁ గలప్రామాణ్యబుద్ధి మొదలగువానినిబట్టి వారు కలుపుకొన్నా రని మనము చెప్పవచ్చును. శాక్యమునికి సమకాలికులు స్తుతిపాఠకులు నగువందిజనులు బౌద్ధభక్తసమాజములయందు బుద్ధుఁ డుపన్యసించిన సూక్తములను, అతఁడొనర్చిన లోకోత్తరకర్మలను, జను లందఱుఁ దెలిసికొనఁగల సులభశైలితోఁ గూడినపద్యములచే వర్ణించి రనియు, బుద్ధునితరువాతివారి కీపద్యములు బుద్ధునివృత్తాంతమును దెలియఁజేయు పరమప్రామాణికగ్రంథ మయ్యెననియు మన మూహించుట న్యాయ్యముగా నుండును.

హిందూదేశమందు వందులు కూర్చినపాటలయందుఁ బద్యములయందు విశేషించి బౌద్ధగ్రంథములయందు జనులకుఁ గలగౌరవ మీయూహను బలపఱ్చుచున్నది. లలితవిస్తరమం దెల్లెడల గద్యప్రతిపాదితకథాంశములకు సందర్భానుసారముగా నీగాథలు "అత్రేదముచ్యతే" అనువాక్యముచే నవతరింపఁజేయఁబడుట పైయూహకు నమ్మఁదగినసాక్ష్య మిచ్చుచున్నది. బుద్ధఘోషుఁడు సింహళదేశపుభాషలో వ్రాయఁబడినపిటకత్రయమును పాలీభాషలోనికి మార్పఁగల నని చెప్పినపుడు అనూరాధాపురవిహారమం దున్నబౌద్ధాచార్యు లందఱు నీతనిపాండిత్యముఁ బరీక్షించుటకై రెండుగాథలఁ జదివి "వీనికి నీ వర్థమును జెప్పఁగలిగితివేని నీ వాగ్రంథరచనకు సమర్థుఁడ వని మేము నమ్ముదు" మని పలికి రఁట. ఈవృత్తాంతము మహావంశ మనుగ్రంథములో ముప్పదియేడవ యధ్యాయములో నున్నది.

బుద్ధుఁడు నిర్వాణము నొందినపిదప నాతనియందు దృఢభక్తి గలవారలందఱు నామతమును దేశమందు వ్యాపింపఁజేయుచు నతఁ డుపదేశించిన మతధర్మములను గద్యరూపముగాను బద్యరూపముగాను రచించిరి. ఈగాథ లట్టి బుద్ధభక్తులచే రచింపఁబడిన వని మన మొప్పుకొనక తప్పదు. పూర్వకాలమందు బౌద్ధమతమును బ్రవర్తింపఁజేసిన వారిచరిత్రమునుబట్టి విచారింపఁగా వా రధమ

జాతులవా రనియు, సంస్కృతములోఁ దప్పులు లేకుండఁ గవనముఁ జెప్పనేరని యసంస్కారు లనియు నూహించుట మిగుల నసమంజసముగాఁ గానవచ్చును. వారిలో ననేకులు మంచివైదుష్యము జ్ఞానము సామర్థ్యము గల బ్రాహ్మణులు, కొందఱు క్షత్రియులు, బౌద్ధమతగ్రంథములను వ్రాసినతరువాత, వారు పూర్వకాలపుగ్రంథకర్తలగ్రంథములనుండి కొన్నివచనములను బ్రమాణముగా నుదాహరించుట సహజమైనసంగతి గాని జాతియందుఁ బాండిత్యమందుఁ దమకంటె మిక్కిలి నికృష్టు లగువారు వ్రాసినవచనములను బ్రమాణముగా గ్రహింతురని తలంచుట యుక్తము కాదు. కావున గాథాకవనకర్తృత్వమును నిహీనజాతివారి కారోపించుట న్యాయ్యము కాదు. ఇట్లయినచో నీగాథాకవనమం దున్న యీతప్పులకుఁ గారణ మేమనఁగా నీగాథలు వ్రాయఁబడినకాలమం దున్నభాషావైచిత్రిని దెలియఁజేయు దేశీయములు, ఆర్షప్రయోగములు మొదలగువానిచే నీతప్పులు కలిగినవి. ఒకదానితో మఱియొకదానికి సందర్భము లేనికవనము చెప్పెడు నీసందులభాష ఐరోపాఖండమందుఁ గాని హిందూదేశమందుఁ గాని గ్రామ్యపదభూయిష్ఠమై యుండుట సుప్రసిద్ధమే. అప్పటి కప్పుడు పాటలను బద్యములను గవనముచెప్పువారిభాష నిర్దుష్టముగా నుండనేరదు. ఇట్టివాక్సరణియే పామరులకందఱకుహృద్యమై మనోరంజకముగా నుండునుగాని శుద్ధభాషానిబద్ధకావ్యపద్ధతి వారికి బధిరశంఖధ్వనిమాడ్కి నుండును. మనదేశమందు బిచ్చమెత్తుకొనుట కింటింటికిఁ దిరుగు బట్టులు చదువు పద్యములచేఁ బామరులు రంజిల్లినట్లు మనుచరిత్రాద్యుత్తమాంధ్రకావ్యములలోని పద్యములచే రంజిల్లుదురా? అట్లే యీగాథలుకూడ సులభముగా నర్థమయి సామాన్యజనులను రంజింపఁజేయుట కిట్టియసంస్కృతభాషలో వ్రాయఁబడిన వని మన మూహింపవలెను.

ప్రాకృతభాష.

ఈరీతిగాఁ బాలీగాథాభాషలఁ బరీక్షింపఁగా వానిలోఁ బదము లధికముగా శుద్ధసంస్కృతపదములుగా నున్నట్లు, శేషించినపదజాలము స్వరనాశనియమముల (laws of phonetic decay) ననుసరించి మార్పునొందినట్లు మనము తెలిసికొంటిమి. అశోకుని శాసనములలోఁ గొన్నిటియందు శుద్ధపాలీభాషయు మఱి కొన్నిటియందుఁ గొంచెము మార్పుఁజెందిన భాషయును గానవచ్చుచున్నది. మాతృభాష యగుసంస్కృతమునుండి పుట్టినను బై నుదాహరింపఁబడిన రెండు భాషలకంటె నధికతరవిపర్యయము నొందినమఱికొన్నిభాషల నిపుడు పరీక్షించి

చూతము. వీనికే ప్రాకృతము లని పేరు. జైనపండితుఁ డగు నాచార్య హేమచంద్రుఁడు "ప్రకృతే రాగతం ప్రాకృతమ్" ప్రకృతి యగుసంస్కృతము నుండి యీభాష పుట్టినది కావునఁ బ్రాకృత మనఁబడు నని ప్రాకృతశబ్దమునకు వ్యుత్పత్తిని జెప్పియున్నాఁడు. మొట్టమొదట సంస్కృతము నుండి యుత్పన్నము లయినమాహారాష్ట్రీ, శౌరసేనీ, మాగధీ మొదలగు నానావిధభాషలకుఁ బ్రాకృత మనునది సాధారణనామము. అధునికశబ్దశాస్త్రవేత్తలు (Philologists) ఈభాషలన్నియుఁ దిన్నఁగా సంస్కృతమునుండి సంజాతము లయినవో లేక తద్వికృతు లయిన మఱికొన్ని భాషలనుండి పుట్టినవో యనునీవిషయమును దృష్టికరముగా నిర్ణయింపఁ జాలకున్నారు. పాలీభాషను ద్వారముగాఁ జేసికొని యీ భాషలన్నియుఁ బుట్టిన వని కొందఱు. ఇవి యన్నియు సంస్కృతమునుండియే పుట్టినవని చెప్పుట న్యాయ్య మని మఱికొందఱు వివదించుచున్నారు. నేను లోఁగడఁ జెప్పిన ట్లార్యు లందఱు తమనివాసస్థాన మగు బ్రహ్మావర్తమునుండి చలింపక స్థిరముగా నచట నివసించియున్నంతకాలము వారిభాష కెవ్విధ మైనవిప్లుతియు సంభవింపలేదు. వారు భరతఖండములోని యితరభాగములకుఁ బోవుట యెప్పుడు ప్రారంభించిరో యప్పటినుండి వారు వెళ్లియున్నప్రదేశముల శీతోష్ణస్థితి, యితరహేతువులు మొదలగువానివలన వారిభాష వికరింపసాగెను. ఇట్లు పరస్పరసూక్ష్మభేదములతోఁ గూడినవియుఁ బ్రాకృత మని సాధారణనామము గలవియు నగు నవాంతరభాషలు కొన్ని పుట్టినవి. ఆర్యులు స్వస్థానమును విడిచి పరదేశాటనముల హెచ్చించినకొలఁది నీ భాషలసంఖ్య హెచ్చయ్యెను. ఇందుకు నిదర్శనముగాఁ బ్రాకృతవ్యాకరణములను వ్రాసినవారిలోఁ బ్రాచీనతముఁ డగువరరుచి తాను రచించిన ప్రాకృతప్రకాశికలో మాహారాష్ట్రీ, పైశాచీ, శౌరసేనీ, మాగధీ, అనునీ నాల్గుభాషలకే లక్షణముఁ జెప్పియున్నాఁడు. అర్వాచీనగ్రంథకర్త లగు త్రివిక్రముఁడు, మార్కండేయుఁడు, మొదలగువారు మాగధ్యవంతికా ప్రాచ్యా శౌరసేన్యర్ధ మాగధీ బాహ్లీకా దాక్షిణాత్యాచసప్త భాషాః ప్రకీర్తితాః॥ అని యేడుభాషలకు లక్షణము వ్రాసిరి. దీనినిబట్టిచూడఁగాఁ గాలక్రమమున నీభాషలసంఖ్య హెచ్చినట్లు కానవచ్చుచున్నది. ఆదిమనివాసులభాషాపదములు విదేశ భాషాపదములుఁ గాలక్రమమున నీభాషలోఁ బ్రవేశించినవి. ఈదిగువకాలమం దీప్రాకృతభాషలు "తద్భవస్తత్సమో దేశీత్యనేకః ప్రాకృతక్రమః" అని దండికావ్యాదర్శమందుఁ జెప్పినట్లు తద్భవ మనియుఁ, దత్సమ మనియు దేశి యనియు మూఁడుతరగతు లయ్యెను. తద్భవ మనఁగా

సంస్కృతమునుండి యవ్యవహితముగాఁ బుట్టినభాష, తత్సమ మనఁగా సాంస్కృతికస్వరూపము సర్వము కలశబ్దములు, దేశి యనఁగా దేశమందు వాడుకచేయఁబడుభాష. దీని కాదిమనివాసులభాషయే మూలము. ప్రాకృతభాష లన్నిటిలో "మహారాష్ట్రాశ్రయాంభాషాం ప్రకృష్టంప్రాకృతంవిదుః । సాగరస్సూక్తిరత్నానాం సేతుబంధాదియన్మయమ్" అని దండి చెప్పినట్లు ప్రాకృతభాష లన్నిటికంటె మహారాష్ట్రభాష శ్రేష్ఠమయినది. ఈభాషలోఁ బ్రవరసేనుఁ డనుకాశ్మీరదేశపురాజు సేతుబంధ మనుప్రాకృతకావ్యమును రచించెను. తక్కినప్రాకృతభాషలు కొన్ని యవాంతరసూక్ష్మభేదములను విడిచిపెట్టి తక్కినవిషయములయందు మహారాష్ట్రభాష ననుసరించునవి యైయున్నవి.

ప్రాకృతభాషకు వ్యాకరణములను వ్రాసినవారిని మార్కండేయకవీంద్రుఁడు తనప్రాకృతసర్వస్వమం దిట్లు వాక్రుచ్చుచున్నాఁడు, "శాకల్యభరతకోహళ వరరుచి భామహ వసంతరాజాద్యైః ప్రోక్తాన్గ్రంథాన్నానాలక్ష్యాణిచ నిపుణమాలోక్య, అవ్యాకీర్ణంవిశదంసారంస్వల్పాక్షరగ్రథితపద్యం, మార్కండేయకవీంద్రః ప్రాకృతసర్వస్వమారభతే" శాకల్యభరతకోహళభామహులు వ్రాసినగ్రంథము లెచ్చటను మనకుఁగానరావు వరరుచికృతప్రాకృతప్రకాశిక, మార్కండేయుని ప్రాకృతసర్వస్వము, వసంతరాజప్రణీతప్రాకృతసంజీవినిని మనమెఱుఁగుదుము. ఈ గ్రంథము లన్నింటిలో హేమచంద్రుఁడు వ్రాసిన ప్రాకృతవ్యాకరణము విపులతరముగా నున్నది. ఇతఁడు పదుమూఁడవయబ్దశతకమందు మిక్కిలి ప్రసిద్ధిని గాంచిన జైనపండితుఁడు. ఇతఁ డేడధ్యాయములు సంస్కృతశబ్దానుశాసనమును నెనిమిదవయధ్యాయములోఁ బ్రాకృతవ్యాకరణమును వ్రాసెను. ఇతఁడుతనగ్రంథముయొక్క యధ్యాయాంతములయందు "ఇత్యాచార్యహేమచంద్రవిరచితాయాం సిద్ధహేమచంద్రాభిధానస్వోపజ్ఞశబ్దానుశాసనవృత్తౌ" అని వ్రాసియున్నాఁడు. వరరుచి వ్యాకరణసూత్రసహాయనిర్వ్యపేక్షుఁడై తనగ్రంథమును స్వతంత్రముగా వ్రాసెను. ఆకాలమున కున్నప్రాకృతవాఙ్మయమువంతయును దనగ్రంథమందు సంగ్రహించెను. ఇతఁడు దేశినామమాల యనునొకనిఘంటుగ్రంథమునుగూడ వ్రాసెను. వరరుచి తనగ్రంథమందు మాహారాష్ట్రీ శౌరసేనీ, పైశాచీ, అపభ్రంశ, అనునాలుగుభాషల లక్షణములను జెప్పెను. హేమచంద్రుఁడుగూడ నట్లేవ్రాసెనుగాని మహారాష్ట్రభాషనుగుఱించి విశేషముగఁ జెప్పలేదు. వీరుభయులు శౌరసేనీభాష సంస్కృతమునుండి పుట్టినదనియును, మాగధీపైశాచీభాషలకు శౌరసేని ప్రకృతియనియుఁ జెప్పుటలో నేకీభవించు

చున్నారు. శౌరసేని పూర్ణముగాఁ బెరిఁగిన భాష. ఇది మిక్కిలి ప్రాచీనమైనది. నాగరకుల చేతను విద్యావంతుల చేతను వ్యవహరింపఁబడునది; మాగధీపైశాచీ భాషలు నికృష్టసాంఘికస్థితి గలజనులచే మాటాడఁబడునవి. ఇవికొంతమట్టుకు శౌరసేనీభాషాసాదృశ్యము గలిగినవి యయినుహారాష్ట్రభాషతోఁగంటె దీనితో నెక్కుడుసంబంధము గలిగియున్నవి. హేమచంద్రుఁడు చూళికాపైశాచి, అప భ్రంశ అను మఱి రెండుభాషలలక్షణమును జెప్పియున్నాఁడు. ఆభీరి గొల్లల భాషయని దండి వ్రాసెను. త్రివిక్రముఁ డను పేరు గలమఱియొకప్రాకృతవ్యాక రణకర్త తాను వ్రాసినప్రాకృతసూత్రవృత్తియం దీయాఱుభాషలనే వ్యాకరిం చెను. ఇతఁడు స్వగ్రంథోపోద్ఘాతమందు హేమచంద్రుని బేర్కొనియుండుట చేతను విశేషముగా నితఁడు వ్రాసినగ్రంథము హేమచంద్రునిగ్రంథమును బోలియుండుటచేతను వీ రుభయులు సమకాలికు లనికాని లేక త్రివిక్రముఁడు హేమచంద్రుని తరువాతివాఁ డనికాని యూహింపవచ్చును. చంద్రుఁ డను వాఁడు వ్రాసినషడ్భాషాచంద్రిక యనుమఱియొకప్రాకృతవ్యాకరణము కలదు గాని యది నిస్సారమైనది.

దండి చెప్పిన ట్లతివిస్తృతము సారవత్తరము నగువాఙ్మయమునుబట్టి మహా రాష్ట్రభాష కట్టిమహత్త్వము కలిగినది. కాళిదాసునియందు గ్రంథకర్తృత్వ మారోపించి ప్రవరసేనమహారాజు వ్రాసినరావణవధ యనునామాంతరము గల సేతుబంధకావ్యము మహారాష్ట్రభాషలో వ్రాయంబడి యున్నది. హర్షచరిత్ర ములో బాణుఁడు "కీర్తిః ప్రవరసేనస్య ప్రయాతా కుముదోజ్జ్వలా । సాగరస్య పరంపారం కపిసేనేవ సేతునా" అని శ్లాఘించియున్నాఁడు. కాశ్మీరదేశము నేలిన రాజులలో నలుగురు ప్రవరసేను లున్నట్లు కల్హణునిరాజతరంగిణివలనఁ దెలియ వచ్చుచున్నది. వీరిలో నేప్రవరసేనుఁ డీగ్రంథమును రచించెనో నిశ్చయింప శక్యము కాదు. శాతవాహనుఁ డను నామాంతరము గలశాలివాహనుఁడు వ్రాసినగాథాసప్తశతి (ఏడువందలప్రాకృతశ్లోకములు) అనుమఱియొకప్రాకృత కావ్యము కలదు. ఎనిమిదవశతాబ్దమందుఁ గాన్యకుబ్జాధిపతి యగుయశోవర్మ భూపాలుని యాస్థానమం దున్నవాక్పతిరా జనుమహాకవి రచించినగౌడవధ యనుప్రాకృతకావ్యము మఱియొకటి. ఇది సుమారు రెండువేలప్రాకృతశ్లోక ములు గలకావ్యము. ఇట్లనేకప్రాకృతకావ్యములు కలవు. గ్రంథవిస్తరభీతిచే వాని నన్నింటి నిచట వ్రాయుట మానితిని.

బౌద్ధులకుఁ బాలీ యెట్లు పవిత్ర మగుమతభాష యయియుండెనో

యక్లే జైనులకుఁ బ్రాకృతము మతభాష. జైనమతగ్రంథము లన్నియు నీప్రాకృతములోఁ వ్రాయఁబడియున్నవి. జైనమతగ్రంథము లేప్రాకృతభాషలోఁ వ్రాయఁబడెనో యాప్రాకృతభాష పాలీకిఁ దరువాతిది. శేషించినప్రాకృతభాషల కన్నింటికి మొదటిది. దీనికి జైనమాగధి యని పేరు. స్వమతగ్రంథనిష్ణాతుఁడు గొప్పప్రాకృతకవియు నగుహేమచంద్రుఁడు ప్రాకృతభాషలలోఁ బ్రధానతమ మగునీమహారాష్ట్రభాషను దనవ్యాకరణమందు విపులముగాఁ బ్రతిపాదించెను. ఇది తనమతభాషగావున దీనియందుఁ దన కున్నగౌరవమును బ్రకాశింపఁజేయుటకు బ్రాహ్మణులు సంస్కృతభాషకు జేరిడినట్లు "ఆర్షం ఋషీణామిద మార్షం। ఆర్షే ప్రాకృతం బహుళం భవతి, తదపి యథాస్థానం దర్శయిష్యామః ఆర్షేహి సర్వేవిధయో వికల్ప్యంతే" అని దీనినార్షమని వ్యవహరించెను. జైనమతగ్రంథములు వ్రాయఁబడియున్న యర్ధమాగధికిఁ బాలీకి మహారాష్ట్రభాషకుఁ గలభేద మల్ప మని యీదిగువ వ్రాయఁబడినరీతిగా హేమచంద్రుఁడు తనవ్యాకరణమందు వ్రాసియున్నాఁడు.

1. మహారాష్ట్రభాషలోఁ బదాదియందుండని క్, గ్, చ్, జ్, త్, ద్ మొదలగుహల్లులు లోపించి వానిస్థానమం దచ్చు నిలుచును. పాలీలో హల్లు లుండును. జైనప్రాకృతములో నచ్చునకు బదులుగా యకారము వ్రాయఁబడును.

	మహా రా.	పాలీ.	జైనప్రాకృత.
ఉ.	ఫురిఅ (స్ఫురిత)	ఫురిత.	ఫురియ.

2. మహారాష్ట్రములో నకారము ణకార మగును. పాలీలో మాఱదు. జైనప్రాకృతమందుఁ బదాది నున్నకార మట్టులే యుండును. ఉ. మాహారాష్ట్రీ సందాణిఅ (సందానిత). పాలీ - ఆలింపన (ఆదీపన). జైనప్రాకృతము - నగ్గో (నగ్నః)

3. అకారాంతశబ్దముల సప్తమ్యేకవచనప్రత్యయము సిం - లేక - స్సి. ఉ. దేవస్సి - దేవస్సిం. పాలీ—దేవమ్హి - దేవస్మి జైనప్రాకృతము—దేవమ్మి.

హల్లు లోపింపఁగా వచ్చినయకారమునకు బదులుగా వచ్చినయకార మిప్పటిదేశభాషలలోఁ గూడఁ గాన్పించుచున్నది. ఇది యుచ్చారణసౌష్ఠవము కొఱకయినది. ఉ. ప్రాకృ. పాఅ (పాద). మా. రా. పాయ - రాఅ (రాజన్) రాయ, సోఅర (సోదర) సోయర - ఈయకారము జైనగ్రంథములలోనే కాక గౌడవధకావ్యమందుఁగూడ ననేకస్థలములయందుఁ గానవచ్చుచున్నది. దీనికి హేమచంద్రుఁడు "అవర్ణేయశ్రుతిః" అని సూత్రించెను. జైనిఁ

జెప్పఁబడిన నకారము గౌడవధమహాకావ్యమందుఁ బలుచోట్ల ణకారము కాకుండఁ గనఁబడుచున్నది. ఉ. 241. ఆరోవేఇనకాయరగణనా ఏవచావం (ఆరోపయతినకాతరగణనయేచాపమ్). 245. మజ్జంతి తుహారిఊనాహా. (మజ్జంతితవరిపవో నాథ) ఈ నకారము ణకారము కావుటనుగుఱించి (వాదౌనోణః) అనుసూత్రముచేఁ బదాదినకారము వైకల్పికముగా ణకారమగునని చెప్పెను. మూఁడవదియగు సప్తమ్యేకవచనపు - సి - భాషయందున్న యొకవైచిత్రి యని మనము గ్రహింపవచ్చును. అంతమాత్రముచే నాభాషయొక్క ప్రాచీనత సూచింపఁబడదు. జైనగ్రంథముల భాషావైచిత్రిని హేమచంద్రుఁడు తనవ్యాకరణములో ననేకస్థలములయందుఁ గనఁబఱిచియున్నాఁడు. ఇట్లు హేమచంద్రుఁడు, తక్కుజైనాచార్యులు ప్రధానభాషయగు మహారాష్ట్రమునకుఁ దక్కిన ప్రాకృతభాషలకుఁ గలభేదమత్యల్ప మని వ్రాసియున్నారు. నాటకలక్షణనిరూపకు లగుసాహిత్యదర్పణకారుఁడు మొదలగువారు నాటకములయం దీభాషలకన్నిటికిఁ బ్రత్యేకముగా వినియోగము గనఁబఱిచిరి. “పురుషాణామనీచానాం సంస్కృతం స్యాత్కృతాత్మనామ్, శౌరసేనీ ప్రయోక్తవ్యా తాదృశీనాంచయోషితామ్,ఆసామేవతు గాథాసు మాహారాష్ట్రీం ప్రయోజయేత్,అత్రోక్తామాగధీభాషా రాజాంతఃపురచారిణామ్, చేటానాం రాజపుత్రాణాం శ్రేష్ఠినాంచార్ధ మాగధీ, ప్రాచ్యా విదూషకాదీనాం ధూర్తానాం స్యాదవంతికా, యోధనాగరకాదీనాం దాక్షిణాత్యాహి దీవ్యతామ్, శకారాణాం శకాదీనాం శాకారీం సంప్రయోజయేత్, బాహ్లీకభాషాదివ్యానాం ద్రావిడీ ద్రావిడాదిషు, ఆభీరేషు తథాభీరీ చాండాలీ పుల్కసాదిషు, ఆభీరీ శాబరీచాపి కాష్ఠపత్రోపజీవిషు తథైవాంగారకారాదౌ పైశాచీ స్యాత్పిశాచ వాక్, చేటీనామప్యనీచానామపి స్యాచ్ఛౌరసేనికా, బాలానాం షండకానాంచనీచగ్రహవిచారిణాం, ఉన్మత్తానామాతురాణాం సైవ స్యాత్సంస్కృతం క్వచిత్,ఐశ్వర్యేణ ప్రమత్తస్య దారిద్ర్యోపస్కృతస్యచ, భిక్షుబంధధరాదీనాం ప్రాకృతం సంప్రయోజయేత్, సంస్కృతం సంప్రయోక్తవ్యం లింగినీషూత్తమాసుచ, దేవీమంత్రిసుతావేశ్యాస్వపి కైశ్చిత్తథోదితం, కార్యతశ్చోత్తమాదీనాం కార్యోభాషావిపర్యయః, యోషిత్సఖీబాలవేశ్యాకితవాప్సరసాంతథా,వైదగ్ధ్యార్థంప్రదాతవ్యం సంస్కృతంచాంతరాంతరా, (సాహిత్యదర్పణము 6 పరిచ్ఛేదము.) అధునిక ప్రాకృతవైయాకరణులుకూడ నధికసంఖ్యగలభాషలను జెప్పుచున్నారు. నాటకలక్షణశాస్త్రకర్తలు విధించిన ప్రకార మీభాషలన్నియు నాటకములలో నుపయోగింపఁబడుచున్నవో లేవో

మనకుఁ దెలియదు. ఒకవేళన ట్లుపయోగింపఁబడినచో వీనికిఁ గలపరస్పర భేదము లిట్టివని విశదముగాఁ దెలియఁజేయుటకుఁ దగినసాహాయ్య మొనర్చు నాటకముల మంచిప్రతులు మనకు లేవు. అయినను బ్రాచీనులు వ్రాసినప్రాకృతవ్యాకరణసహాయమువలన నీభాషలలక్షణములను బూర్ణముగాను నిశ్చయముగాను దెలిసికొనఁ గలిగియున్నారము. హేమచంద్రుఁడు శాకుంతలము నుండి రాజభటులకు జాలరివానికి జరిగినసంవాదమును, ముద్రారాక్షసము నుండి క్షపణకునిసంభాషణమును, వేణీసంహారమునుండి రుధిరప్రియ యనురాక్షసియొక్క సంభాషణమును, మాగధీభాషాలక్షణమున కుదాహరణముగా నెత్తియున్నాఁడు. మాగధీభాష ప్రధానప్రాకృతమునుండియు, శౌరసేనీ భాష నుండియు నీదిగువవ్రాసిన విషయములలో భేదించుచున్నది. శౌరసేనీ మహారాష్ట్రభాషలలో రేఫ లకారముగాను సకారము శవర్ణముగాను సంస్కృతపదములలోని "స్థ" "ర్థ" "స్త" గాను, 'ష్ట' 'స్త'గాను మాఱును. ప్రస్ఖలతీత్యాది శబ్దములయం దున్నసకారము స్వసామ్యాపత్తి (assimilation) నొందదు. ఉ. ప్రస్ఖలతి-పస్ఖలది. పుంలింగశబ్దముల ప్రథమైకవచనము, ఓకారాంతమై యుండుటకు బదులుగా ఏకారాంతమై యుండును. ఈయోకారము ప్రాకృతభాష లన్నింటికి సాధారణ మైనప్రథమైకవచనప్రత్యయము; పుంలింగనపుంసకలింగశబ్దముల షష్ఠ్యేకవచన ప్రత్యయము ఆహ అనునది. ఉ. కమ్మాహ. అస్మచ్ఛబ్దప్రథమైకవచనము హగే. అనేకవిధము లగుభాషల మాటాడుననేకపాత్రలతోఁ గూడినమృచ్ఛకటికములోనిభాషల కీసూత్రోక్తలక్షణములను బట్టించినచోఁ జూరుదత్తునురితీయుచండాలురు, శకారుఁడు, వానికింకరుఁ డగుస్థావరకుఁడు వర్ధమానకుఁడు, కుంభీరకుఁడు మొదలగువారు మాటాడుభాష మాగధి యని మనము స్పష్టముగాఁ దెలిసికొనఁగలము. కాని సాహిత్యదర్పణకారునిమతము ననుసరించి చాండాలిక చాండాలురకు శాకారి శకారునకు స్థావరకవర్ధమానకకుంభీరకులకు నర్ధమాగధియు విధింపఁబడెను. ప్రబోధచంద్రోదయములో నర్ధమాగధికి విశేషముగా నుదాహరణములు దొరకును. మృచ్ఛకటికములో జూదరి యగు మాథురునిభాష యించుకంత వేఱుగానున్నది. వాఁడు మాటాడుమాటలలోఁ గొన్నిచోట్ల రేఫకు లకారము సకారమునకు శవర్ణము కనఁబడుచున్నది. ఈ మార్పు మఱికొన్నిచోట్లఁ గానరాదు. కొన్నిస్థలములయందు మాహారాష్ట్రీశౌరసేనీభాషలయందువలెఁ బ్రథమైకవచనము, ఓకారాంతముగాను మఱికొన్నిస్థలములయందు మాగధియందువలె ఏకారాంతముగాను, మఱికొన్నిస్థలముల

యం దపభ్రంశయందువలె, ఉకారాంతముగాను గానవచ్చుచున్నది. ఉ. రేఫకు లకారము "అలేసంవాహఅ" (అరేసంవాహక) సకారమునకుశవర్ణము ఉ. ఏశేకశ్యావి, ఏషకస్యాపి. ప్రథమైకవచనము ఉకారాంతము ఉ. ధుత్తుమాధురు అహంణిఉణు (ధూర్తోమాధురః అహంనిపుణః)

దర్పణకారుఁడు చెప్పినచిల్లరప్రాకృతభాషలకు హెచ్చుభేద మేమియు లేదు. ఇవి యన్నియును మాగధీభాషలోనివి. ఇందువలన హేమచంద్రుఁడు త్రివిక్రముఁడు లక్ష్మీధరుఁడు చెప్పినయీఅుభాషలే ముఖ్యమయినప్రాకృతభాష అని మనము నిశ్చయింపవచ్చును. ఇందుకు గౌడవధకావ్యములోని కొన్నివా క్యముల నుదాహరణార్థమయి యెత్తివ్రాయుచున్నాను.

౧. నిఅఆఏచిఅవాయాఇఅత్తణోగారవంనివేసెన్తా । జేయన్తిపసంసంచి యజయన్తిఇహా తేమహాకఇణో॥

ఛా. నిజయైవవాచయా ఆత్మనోగౌరవంనివేశయంతః । యేయాంతిప్ర శంసామేవ జయంతీ హ తే మహాకవయః॥

౨. దోగచ్ఛంమివిసోక్ఖాఇంతాణవిహా వేవిహోంతిదుక్ఖాఇం । కవ్వపర మత్థరసియాఇంజాణజాయంతిహిఅఆ॥

ఛా. దౌర్గత్యేపిసౌఖ్యానితేషాం విభ వేపి భవంతిదుఃఖాని । కావ్యపర మార్థరసికానియేషాం జాయం తేహృదయాని॥

3. సోహేఇనుహావేఇయఉవహుజ్జంతోలవోవిలచ్ఛీఏ । దేవీసరస్సఈ ఉణఅసమగ్గాకింపివిణడేఇ॥

ఛా. శోభయతిసుఖయతిచోపభుజ్యమానోలవోపిలక్ష్మ్యాః । దేవీసర స్వతీపునరసమగ్రాకిమపివిడంబయతి॥

ర. అత్థినియత్తియనీసేసభువణదురియాహినందియమహిందో । సిరిజసవ మ్మోత్తిదిసాపడిలగ్గగుణోమహీనాహో॥

ఛా. అస్తినివర్తితనిశ్శేషభువనదురితాభినందితమహేంద్రః । శ్రీయశోవర్మే తిదిశాప్రతిలగ్నగుణోమహీనాథః॥

లోగడ మనము పరీక్షించినపాలీభాషలో కంటెఁ బై నుదాహరించిన గౌడవధప్రాకృతశ్లోకములలో నెక్కుడుగా స్వరనాశము (Phonetic decay) వృద్ధి నొందినట్లు కానవచ్చుచున్నది. పాలీభాషలోఁ గలిగినమార్పు లాకా లపుస్థితిగతులనుబట్టియు మనుష్యులయొక్క యుచ్చారణ సౌష్ఠవమునుబట్టియుఁ గలిగిన దని యూహింపవచ్చును. కాని ప్రాకృతభాషలలో శబ్దజాలము చెడిన

క్రమము విచారింపఁగా నతివిస్తృతముగా నున్నది. పాలీభాషలోవలెఁ బ్రాకృత భాషలలోఁగూడఁ గలిగిన స్వరరూపాంతరాపత్తి (phonetic transformation) యించుకంతభేద మున్నను నేకరీతిగా నున్నది. ఎట్లన; ఘృత, తృణ, మృగ మొదలగుశబ్దములలో నున్నఋకార మకారముగా మాఱి ఘఅ, తణ, మయ అని యయినది. కృపా, హృదయ, కృశ, అనుశబ్దములలో నుండుఋకారమికారముగా మాఱి కివా, హిఅఅ, కిసఅని యయినది. పృథివీ, ప్రావృట్, వృద్ధ ఇత్యాదులయందు నాఋకార ముకార మయినది. ఉ పుహఈ, పాఉస, వుడ్ఢ - ఈఋకారము మఱియొకవర్ణముతోఁ గలియక స్వతంత్రముగా నున్నపుడు తఱచుగా 'రి' గామాఱును. ఉ. ఋద్ధి - రిద్ధి, ఋక్ష - రిచ్ఛ. పాలీలో నిట్లు మాఱదు. ఉ. ఋద్ధి - ఇద్ధి, ఋక్ష - అచ్ఛమొదలగునవి. పాలీలోవలెనే ఐఔ లిందులోఁ గూడ ఎఓలుగా మాఱును. ఉ. కైలాస - కేలాస, వైద్య - వేజ్జ, కైటభ - కేఢవ, యౌవన - జొవ్వణ, కౌముదీ - కోముఇ, కౌస్తుభ - కోత్థుహ. కాని, యీఐఔ లనేకశబ్దములయందు "అ ఇ", "అ ఉ"గాఁ గూడ మాఱును. ఉ. దైత్య - దఇచ్చ, భైరవ - భఇరవ, దైవత - దఇవఅ, సైవ్వర - సఇర, పౌర - పఉర, కౌశల - కఉసల, సౌధ - సఉహ, మౌళి - మఉళి.

ఈశబ్దములలోఁ గనఁబడినమార్పు బాగుగ నుచ్చరింపఁ జాలనిమనుష్యులు ద్విత్వాక్షరములను విడఁదీసి ప్రత్యేకముగా నుచ్చరించుటను బోలి యున్నది. ఐకారౌకారములలో మొదటిస్వర మగు "అ"కారము శీఘ్రముగా నుచ్చరింపఁబడుచున్నది. ప్రాతిశాఖ్యప్రణేతలు దానినర్ధమాత్ర యని వ్యవహరించిరి. ప్రాకృతభాషలో నది మాత్ర యని చెప్పంబడును. పాలీభాషలో వలెనే ద్విత్వాక్షరములకు ముందుండుదీర్ఘాచ్చులు హ్రస్వము లగును. హ్రస్వములగు ఎఒ లున్నందు కిదియే ప్రబలసాక్ష్య మయియున్నది. పాలీలో ద్విత్వాక్షరములకు ముందున్నహ్రస్వేకారోకారములు కొన్నిస్థలములయందు "ఎఒ" లుగా మాఱును. ఇందువలన నివి హ్రస్వము లని మన మూహింపవచ్చును. ద్విత్వాక్షరమునకు ముందుండుహ్రస్వేకారము పలుచోట్ల వైకల్పికముగా ఏకారముగాను, హ్రస్వోకారము నిత్యముగా ఓకారముగాను మాఱును. ఉ. పిణ్డ - పేణ్డ, పిష్ట - పేట్ఠ, నిద్రా - నేద్దా, తుండ - తోండ, ముణ్డ - మోణ్డ, పుష్కర - పొక్ఖర. ద్విత్వాక్షరమునకు ముం దుండనిఏకారము కొన్నిస్థలములయందు వైకల్పికముగా "ఇ"కార మగును. ఉ. వేదనా - విఅణా, వేఅణా. దేవర - దిఅర, దేఅర. ఈశబ్దములలో నున్నఎకారమిఁకముందు మన మాలో

చింపఁబోవుకొన్నియుపపత్తులవలన హ్రస్వముగా నుచ్చరింపఁబడును. అందువలన నికారముగా మాఱుచున్నది. ఒకానొకప్పు డెకారమునకుఁ గాని, ఓకారమునకుఁగాని వెనుక నుండుహల్వర్ణమునకు ద్విత్వము వచ్చును. ఉ. తైల - తెల్ల, ప్రేమన్ - పెమ్మ, స్రోతస్ - సోత్త, యావన - జొవ్వణ. అయ, అవ అనునవి పాలీలోకంటె నెక్కుడుగా ఏఓలుగా మాఱును. ణిచ్చునకు నాదేశముగా వచ్చు "అయ" అనునది "ఏ"కారముగా మాఱును. ఉ. కారయతి - కారేఇ, హాసయతి - హాసేఇ, కథయతి - కహేఇ.

పాలీలో శషసలు సకార మగును. మాగధిలో శవర్ణ మగును. ఉ. సారస - శాలస, పురుష - పులిశ; ప్రాకృతభాషలోఁ బాలీభాషయందువలె మూర్ధన్యళకారము లేదు. దానికి బదులుగా లకార ముపయోగింపఁబడుచున్నది. మఱికొన్నిస్థలములయందు సాంస్కృతికడకారము కానవచ్చును.

సంస్కృతము.	పాలీ.	ప్రాకృతము.	సంస్కృతము.	పాలీ.	ప్రాకృతము.
తటాక	తళాగ	తలాఅ.	గుడ	గుళ	గుడ, గుల.
గరుడ	గరుళ	గరుల.	నాడీ	నాళీ	ణాలీ, నాడీ.

సమీపమం దున్న రేఫను నిమిత్తముగాఁ జేసికొనికాని యది లేకుండఁగాని దంత్యవర్ణములు మూర్ధన్యములుగా మాఱుటలోఁ బాలీలోకంటె నెక్కుడుదాహరణములు ప్రాకృతభాషలలోఁ గానవచ్చుచున్నవి. తథలతో సంవదించుటత లనేకస్థలములయందు డఢలుగా మాఱును. ఉ. ప్రతిమా - పడిమా, ప్రతిహార - పడిహార, ప్రభృతి - పహుడి, పతన - పడణ, విభీతక - వహేడఅ, దోలా - డోలా, దమ్భ - డంభ, దభ్ర - డబ్భ, ప్రథమ - పఢమ, శిథిల - శిఢిల, ఔషధ - ఓసఢ.

పాలీలో నకారము కొన్నిచోట్ల ణకార మగును. ప్రాకృతములోఁ బ్రతిచోటఁ బదాదియం దుండనినకారము నిత్యముగాను బదాదియం దుండునది వైకల్పికముగాను ణకార మగును. ఉ. కనక - కణఅ, వదన - వఅణ, అపదాది. నర - ణర, నదీ - ణఈ, పదాది.

ఇందుకుఁ గేవలవిపరీతక్రమము పైశాచీభాషలోఁ గానవచ్చుచున్నది. ఇందులో నీమార్పు రాదు సరేకదా సాంస్కృతికపదములలో నుండునకారము గూడ ణకారముగా మాఱును. ఉ. గుణ - గున, గణ - గన.

సంయుక్తాక్షరములలోఁ గలుగుమార్పు పాలీలోను ప్రాకృతములోను నొక్కటియె. జ్ఞ, న్య అనునవి ప్రాకృతములలో "ణ్ణ"గా మాఱును. పాజ్ఞా

మారును. ఉ. జ్ఞాన - ణాణ, సంజ్ఞా - సణ్ణా, అన్య - అణ్ణ, శూన్య - సుణ్ణ, ర్య, జ్జగాను, హ్య, జ్ఝగాను మారును. ఉ. ఆర్య - అజ్జ. మధ్య - మజ్ఝ.

సంయుక్తములో నుండుదంత్యవర్ణము వకారానుగత మైనచో దాని కను రూప మయినతాలవ్యము వచ్చును. ఉ. భుక్త్వా - భోచ్చా, చత్వర - చచ్చర, పృథ్వీ - పిచ్ఛి, విద్వాన్ - విజ్జం, బుధ్వా - బుజ్ఝా, ధ్వజ - ఝఅ, ధ్వని - ఝుణీ, సాధ్వస - సజ్ఝస.

పాలీలోఁ జ్వరాదిశబ్దములయం దున్న "త్వ" మారదు. ద్వధ్వలు యథాక్రమముగా ద్ద, ద్ధ, గా మారును. పాలీలో "ర్శ, ర్ష" అనుసంయుక్తము లచ్చు మధ్యమునఁ బ్రవేశించుటచే వే అగును. ప్రాకృతములోఁగూడ నట్లే. ఉ. ఆదర్శ - ఆఅరిస, సుదర్శన - సుదరిశన, వర్ష - వరిస, అమర్ష - అమరిస.

ఇట్లు ప్రాకృతభాషలకుఁ బాలితో సమానముగా నుండుమార్పులఁ జర్చించి ప్రాకృతశబ్దములకుఁ గలుగుమార్పుల నిటఁ బైని విమర్శింతము. ఆ కాలమందు వ్యవహారములో నున్నసంస్కృతపదములను జనులు బాగుగ నుచ్చరింపలేకపోవుటచేఁ గలిగిన వర్ణలోప వర్ణాగమ వర్ణవ్యత్యయములవలనఁ బుట్టినయాప్రాకృతభాషలోఁ బాలీభాషకంటె మార్పులకు హెచ్చుగా నవ కాశ మున్నది. పాలీభాషలో మార్పు లల్పముగా నున్నవి.

౧. సంయుక్తాక్షరములముందటియికారోకారములు ప్రాప్తము లయిన "ఎకారోకారములు"గా మారును. ఈకారోకారములు "ఏకారోకార ములు"గా మారును. ఉ. పీయూష - పేఊస, ఆపీడ - ఆమేల, విభీతక - వహేడఅ, కీదృశ - కేరిస, ఈదృశ - ఏరిస.

౨. ఇఉలు కాదాచిత్కముగా అకారమగును. ఉ. హరిద్రా - అలద్దా.

౩. యకార మికార మగును. ఉ. వ్యజన - విఅణ, వ్యలీక - వివిఅ.

౪. సంస్కృతపదముల కంతమం దున్నవిసర్గకుఁ బ్రాకృతములో "ఓ" కారము వచ్చును. ఉ. దేవః - దేవో, పురతః - పురఓ.

౫. స్వప్నాదిశబ్దములలో నాదియం దున్నఅకారమున కికార మగును. ఉ. స్వప్నః - సివిణో, మరిచం - మిరిచం, దత్తం - దిణ్ణం.

౬. శయ్యాదులయందు మొదటియకారమునకు నేత్వము వచ్చును. ఉ. శయ్యా - సేజ్జా, కందుకం - గేందుకం.

౭. పదమధ్యమం దున్నవర్ణము లోపించుట ప్రాకృతపదములకు ముఖ్య మయిన లక్షణము. పదమధ్యమం దున్నకగచజతదపయవ లచ్చునకుఁ దరు

నాత నున్నయెడల లోపించును. ఉ. క—శకటం - సఅడం, గ—నగరం-ణఅరం, చ—వచనం - వఅణం, జ—గజః - గఓ, త—వితానం - విఆణం, ద—గదా - గఆ, ప—కపిః - కఈ, య—నయనం - ణఅణం, వ—లావణ్యం - లాఅణ్ణం.

౮. పూర్వోక్తము లగుకగచజాదివర్ణములు లోపింపఁగా మిగిలిన "అ" కారస్థానమందు యకార ముచ్చరింపవలయును. ఉ. వదనం-వఅణం-వయణం,

౯. పదాదియం దుండని ఖ, ఘ, థ, ధ, భలకు ముం దచ్చున్నయెడల హకార మాదేశ మగును. ఉ. ఖ—ముఖః - ముహో, మేఖలా - మేహలా; ఘ—మేఘః-మేహో, థ—నాథః-ణాహో, ధ—సాధుః-సాహు, భ—సభా-సహా.

౧౦. పదాదియం దుండని టకారము డకార మగును. ఉ. నటః - ణడో, విటపః - విడవో.

౧౧. ఠకారమునకు ఢకార మగును. ఉ. శఠః-సఢో, కమఠః-కమఢో.

౧౨. పకారమునకు వకారము వచ్చును. ఉ. శాపః - సావో; కపోలః - కవోలో.

౧౩. ఫకారము భకారహకారము లగును. ఉ. శేఫాలికా - సేభాలిఆ, సేహాలిఆ.

౧౪. బకారమునకు వకారము వచ్చును. ఉ. ఆలాబూ - ఆలావూ.

౧౫. కొన్నిచోట్ల క్షకారమునకు ఖకారము మఱికొన్నిచోట్ల ఛకారఝకారములును వచ్చును. ఉ. క్షీణం - ఖీణం, క్షయః - ఖఓ, క్షీయతే - ఝిజ్జఇ.

౧౬. అక్ష్యాదిశబ్దములలో - నున్నక్షకారమునకు చ్ఛకారమే వచ్చును గాని "ఖ" రాదు. ఉ. అక్షి - అచ్ఛి.

౧౭. క్మ, త్మ అనుసంయుక్తములు పకారముగా మాఱును. ఉ. రుక్మం - రుప్పం, ఆత్మా - అప్పా.

౧౮. నామవాచకములయం దున్న స్క, ష్క అనుసంయుక్తములకు ఖకారము వచ్చును. ఉ. పుష్కరం - పొక్ఖరం, నిష్కం-నిక్ఖం, స్కంధః-ఖంధో.

౧౯. హ్రస్వాక్షరమునకుఁ బరముగా నుండు థ్య, శ్చ, త్స, ప్స, అను వానికి "చ్ఛ" వచ్చును. ఉ. థ్య—పథ్య - పచ్ఛ, రథ్యా - రచ్ఛా, మిథ్యా - మిచ్ఛా; శ్చ—పశ్చిమం - పచ్ఛిమం, ఆశ్చర్యం - అచ్ఛేరం; త్స—ఉత్సాహః - ఉచ్ఛాహో, మత్సరః - మచ్ఛరో; ప్స—అప్సరా - అచ్ఛరా.

౨౦. ఈక్రింద వ్రాసినద్విత్వాక్షరముల కీయాదేశములు వచ్చును. ఉ. ధ్య—ధ్యానం - ఝాణం, మ్న—నిమ్నం - నిణ్ణం, జ్ఞ—ణ - ణాణం.

౨౧. ష్ప, ఫకారముగాను, శ్న ష్ణ, స్న, హ్న, హ్ణ, క్ష్ణ అనుద్విత్వాక్షరములు ణ్హగాను మాఱును. ఉ. ష్ప, ఫ—పుష్పం - పుప్ఫం, నిష్పేశః - నిప్ఫేశో; శ్న, ణ్హ—ప్రశ్నః - పణ్హో, ష్ణ—విష్ణుః - విణ్హూ, కృష్ణః - కణ్హో; స్న—జ్యోత్స్నా - జోణ్హా, స్న—స్నాయుః - ణ్హాఊ, హ్న—వహ్నిః - వణ్హీ, క్ష్ణం—శ్లక్ష్ణం - సణ్హం.

౨౨. "హ్య"అనుదానికి ఝ అనియు, హ్ల అనుదానిస్థానమందు ల్హ అనియు నాదేశము లగును. ఉ. గుహ్యం - గుజ్ఝో, సహ్యః - సజ్ఝో, కహ్లారం - కల్హారం, ప్రహ్లాదః పల్హాడ్.

౨౩. కొన్నిస్థలములయందు త్వ, థ్వ, ద్వ, ధ్వ, అనువానికి యథాక్రమముగా చ్చ, చ్ఛ, జ్జ, జ్ఝ అనునవి యాదేశ మగును. ఉ. త్వ—జ్ఞాత్వా - ణచ్చా, శ్రుత్వా - సొచ్చా; థ్వ—పృథ్వీ - పిచ్ఛీ, ద్వ—విద్వాన్ - విజ్జం, ధ్వ—బుధ్వా - బుజ్ఝా.

౨౪. ధూర్తాదిగణపఠితములగుశబ్దములను విడిచి యితరపదములయందుండు "ర్త" అనుదానికి టకారము వచ్చును. ఉ. కైవర్తః - కేవట్టో, నర్తకః - ణట్టఓ. ధూర్తాదిశబ్దములకు రాదు. ఉ. కీర్తిః - కిత్తీ, ధూర్తః - ధుత్తో.

మొదట హల్లులలోఁ గలిగినపూర్ణ మగుస్వరసమీకరణమునకుఁ (assimilation) దరువాత దీనికిఁ దోడుగాఁ బదములమధ్యను సంభవించిన హల్లోపమునకుఁ దగినకారణము భాషాచరిత్రమునుబట్టి విమర్శింపఁగా నీదిగువ వ్రాయఁబడినదియే ముఖ్యకారణ మని మన మూహించుకొనవచ్చును. ఆర్యులు పాంచాలమునుండి బయలుదేఱివచ్చి బ్రహ్మావర్తము కురుక్షేత్రము మొదలగు ప్రదేశములయందు స్థిరపడినతరువాత నొకసంఘముగా నేర్పడిరి. పాలీభాషను మాటలాడెడునాదిమనివాసు లగునొకజాతివారు వీరిసంఘములోఁ గలిసిరి. ఒకటిగా నేర్పడినయీయార్యజనసంఘము తూర్పువైపు దక్షిణమువైపు వ్యాపించినపుడు విజాతీయు లయినమఱికొందఱితోఁ గలిసికొనిరి. ఈసంఘములో నధమజాతులవారు మాటాడుభాష నూతనజాతివారిచే నేర్చుకొనఁబడి పాలీభాషా వస్థ నొందింపఁబడి యిపుడు మనము ప్రాకృతభాషలోఁ జూచుశబ్దరూపములుగా నపభ్రంశదశకుఁ దీసికొనిరాఁబడినది. అశోకునిశాసనములయందున్న ప్రాకృతభాషలో నిట్టివర్ణవ్యత్యయవర్ణలోపాదులు గానరావు. అశోకునికాలమునాఁటికిఁ బ్రాకృతభాష లింతవృద్ధిఁ బడయలే దని మన మనుకొనవలెనా? అశోకునికాలమునాఁటికిఁ బ్రాకృతభాషలు వృద్ధినొందసాగినను నీ యార్య

సంఘములోనివారిలో విద్వాంసులగువారు మాటలాడుభాషలో నీశాసనములు వ్రాయఁబడియున్నవి కాని వీరిలోఁ గ్రొత్తగాఁ జేరినయధమజాతివారు సంభాషించుభాషలో వ్రాయఁబడినవి కావు. క్రీస్తునకుఁ దరువాత ద్వితీయశతకమందు నాసక్కు (Nasik) లో నున్నపర్వతగుహాయందుఁ జెక్కఁబడిన ప్రాకృతశాసనములలో వర్ణభ్రంశాది వైచిత్రిని దెలిపెడు నుదాహరణములు కొన్ని కానవచ్చుచుండుటవలన నాకాలమునకుఁ బ్రాకృతభాష లుత్పన్నము అయినవిగాని యవి గ్రామ్యములుగాఁ బరిగణింపఁబడి యుపేక్షింపఁబడినవని తోఁచుచున్నది.

ప్రాకృతవ్యాకరణములతో సంబంధించిన నియమములు.

౧. ప్రాకృతభాషలో ఋ, ౠ, ఌ, ఐ, ఔలు తప్పఁ దక్కినయచ్చులు కలవు.

౨. ఙ, ఞ, శ, ష, స, యలు తప్పఁ దక్కినహల్లు లున్నవి.

౩. భిన్నవర్గీయము లగువర్ణములకుఁ బరస్పరసంయోగము లేదు. ఉ. త్క, ష్క, క్య, క్ర, ల్క మొదలగువానికి "క్క" యనియే రూప మగును.

౪. స్వరరహిత మయినవ్యంజనము లేదు. అనఁగా క్, ర్, ష్ మొదలగు పొల్లులు లేవు.

౫. ఈభాషలో ద్వివచనమును, చతుర్థీవిభక్తియును లేదు. చతుర్థికి బదులుగా షష్ఠీవిభక్తి వాడుకొనఁబడును.

౬. సమాసమం దచ్చులదీర్ఘమునకు హ్రస్వము, హ్రస్వమునకు దీర్ఘము వైకల్పికముగా నగును. ఉ. అంతావేఇ (అంతర్వేది) సత్తావీసా (సప్తవింశతిః) కొన్నిచోట్ల దీర్ఘము రాదు. ఉ. జువఇఅణో (యువతిజనః) మఱికొన్నిచోట్ల వికల్పము. ఉ. పఈహరం పఇహరం (ప్రతిగృహం) ణఈసోత్తం (నదీస్రోతః).

సంధి.—౧. సంస్కృతవ్యాకరణోక్త సంధిశాస్త్ర మంతయు నీప్రాకృతభాషలో వికల్పము. అనఁగా రెండుపదములకు సంధి వైకల్పికము. ఉ. దహీఈసరో, దహీసరో (దధీశ్వరః) వాసేసీ, వాసఇసీ (వ్యాసర్షిః).

౨. ఇకారోకారముల కసవర్ణాచ్చులతో సంధి కలియదు. ఉ. విఅ (ఇవ) మహూఇం (మధూని) సవర్ణాచ్చులతో సంధి కలుగును. ఉ. పుహవీసః (పృథివీశః).

౩. అచ్చు పరమయి యుండఁగా ఎకార ఓకారములకు సంధిరాదు. ఉ. దేవీఎత్థ (దేవ్యాఅత్ర) ఎఓఎత్థ (ఎకోఽత్ర).

౪. అచ్చునకు ఉద్వృత్తాచ్చు పరమైయుండఁగా సంధి రాదు. హల్లు లోపింపఁగా మిగిలినయచ్చున కుద్వృత్త మని పేరు. ఉ. ణిసాఅరో (నిశాచరః)

ఇచ్చట "చరః" అనుదానిలోని చకారము లోపింపఁగా మిగిలిన అకారమునకుద్వృత్తమని పేరు. ఈ అకారములో 'నిశా' అనుదానిలోనున్న యంత్యాకారమునకు ణిసారో అని సంధి కావలెను. అట్లు కాలేదు.

౫. తిబాదుల యచ్చున కచ్చుపరం బగుచుండఁగా సంధి రాదు. భవతి, గచ్ఛతీత్యాదులు తిబాదులు. వీని యికారముతో మఱియొక యికారమునకు సంధి రాదు. ఉ. హోఇ + ఇహ (భవతీహ).

౬. అచ్చున కచ్చు పరం బగునపుడు లోపము వైకల్పికముగా నగును. ఉ. తిఅసీసో, తిఅసఈసో (త్రిదశేశః) రాఉలం, రాఅఉలం (రాజకులం) తుహత్థం, తుహఅత్థం (తవార్థం) అంధారో, అంధఆరో (అంధకారః).

౭. పదాంతమం దున్నహల్లు లోపించును. ఉ. జావ (యావత్) తావ (తావత్).

౮. పదాన్తమం దున్నమకారనకారముల కనుస్వార మగును. ఉ. జలమ్ - జలం, కమలమ్ - కమలం.

౯. శ్రత్, ఉత్, అనువానిలో నంతమందున్న తకారమునకు లోపము రాదు. ఉ. శ్రద్ధా - సద్ధా, ఉన్నయం - ఉణయం.

౧౦. అంతర్, నిర్, దుర్, అనువానియొక్క కొనరేఫ కచ్చు పరంబగునపుడు లోపంబు గలుగదు. అంతరప్పా (అంతరాత్మా) ణిరంతరం (నిరంతరం) దురుత్తరం (దురుత్తరం).

౧౧. విద్యుచ్ఛబ్దంబునకుఁదక్కఁ దక్కినస్త్రీలింగశబ్దంబుల యంత్యహల్లున క్కాకారాదేశం బగును. ఉ. సంపద్ - సంపఆ, వాక్ - వాఆ, సరిత్ - సరిఆ.

౧౨. ఙ, మ, ఞ, ణ, న అనువానికి హల్లు పరమై యుండఁగా ననుస్వారము వచ్చును. ఉ. ఙ—పంత్తీ - పఙ్క్తిః, మ—సంపా - శమ్పా, ఞ—కంచుఓ - కఞ్చుకః, ణ—సంముహో - షణ్ముఖః, న—చందణో - చన్దనః.

౧౩. శషసలతోఁ గలసియున్న యరవశషసలకు లోపము రాఁగా మొదటి శషసలకు ముందున్న వర్ణముల యచ్చునకు దీర్ఘము వచ్చును. ఉ. య—పాసఇ - పశ్యతి, ర—వీసామః - విశ్రామః, వ—వీససఇ - విశ్వసితి, శ—దూసాసణో - దుశ్శాసనః, ష—సీసో - శిష్యః, స—నీసహో - నిస్సహః.

నామవాచకములు.

పాలీభాషలోవలెనే ప్రాకృతమందు ద్వివచనమును జతుర్థవిభక్తియు లేవు. ఇందులోఁ దృతీయాబహువచనప్రత్యయము హి అనునది. పాలీభాషలోని 'భి'

అనునది లోపించినది. ప్రాచీనప్రాకృతభాషలలో లోపించిన పంచమవిభక్తి బహువచనప్రత్యయము తృతీయాబహువచనప్రత్యయమగు 'హి' అనుదానితోను, సప్తమవిభక్తి ప్రత్యయమగు "సు" అనుదానితోను గలిపి "హింతో, సుంతో" అని చేయఁబడినది.

దో అను రూపాంతరము నొందిన 'తో' యనునది, దు యనునది నామవాచకములకుఁ బంచమవిభక్త్యేకవచనప్రత్యయముగాఁ జేర్పఁబడును. ఇది శౌరసేనీభాషాక్రమము. కాని దో, దు అనునవి శౌరసేనీప్రత్యయము లనియు, ఓ ఉ లు ప్రధానప్రాకృతభాషలోని వనియు నాచార్యహేమచంద్రుని యభిప్రాయము. అతఁడు "త్తో" అనునది ఏకవచనమునకు బహువచనమునకుఁ గూడఁ బోదుపైన ప్రత్యయ మనియు ఓ ఉలు బహువచనప్రత్యయము లనియుఁ జెప్పుచున్నాఁడు. ద్విత్వము లేని సంస్కృతభాషాశబ్దములకుఁ గూడఁ బ్రాకృతములోఁ గొన్నిచోట్ల ద్విత్వము గలుగును. కావున "త్తో" అనురూపము సిద్ధించినది. దో, దు, ఓ, ఉ, అనువానికి బహువచనబోధకత్వమును గల్పించుటయం దుపపత్తి యేమనఁగా సంస్కృతభాషలో నీ "తో" అనుప్రత్యయముతోఁ గూడిన నామవాచకము ఏకవచనమును బహువచనమును గూడఁ జెప్పును. ఉ. గ్రామతః అనునది గ్రామమునుండి గ్రామములనుండి యనికూడ యర్థమిచ్చును. సంస్కృతభాషలో షష్ఠ్యేకవచనవిభక్తి ప్రత్యయమగు "స్య" అనుదానివికృతియగు స్స అనునది పాలీలోవలెనే యకారాన్తము లగుపుంలింగ నపుంసకలింగనామవాచకముల కన్నింటికిఁ జేర్పఁబడును. సంస్కృతములో షష్ఠీవిభక్తిబహువచన ప్రత్యయమగు "నామ్" అనుదాని వికృతిరూపమగు "ణామ్"అనునది షష్ఠీవిభక్తిబహువచనప్రత్యయము, పాలీభాషలో వ్యవహరింపఁబడు స్మా, లేక మ్హాయనునది ప్రాకృతభాషలో నదృశ్య మయినది, స్మి లేక మ్హి యనునది "మ్మి" యొక్కస్థానము నాక్రమించినది. ఇదియును బుంలింగనపుంసకలింగనామవాచకములకు సప్తమీవిభక్త్యేకవచనముగా వ్యవహరింపఁబడుచున్నది. సంబోధనప్రథమావిభక్తి సంస్కృతపాలీభాషలలో నెట్లో యట్లే యీభాషయందుఁగూడనని యెఱుంగునది.

ప్రాకృతభాషలో నవర్ణాంతము లనియు, నివర్ణాంతము లనియు, నువర్ణాంతము లనియు, ఋవర్ణాంతము లనియు, హలంతము లనియు శబ్దము లయిదు తరగతులుగా విభజింపఁబడి యున్నవి.

అకారాంతపుంలింగశబ్దములు.

౧. అకారాంతపుంలింగముల ప్రథమైకవచనప్రత్యయ మగు "సు" అను దాని స్థానమందు ఓ వచ్చును. ఉ. దేవస్-దేవో.

౨. ప్రథమాబహువచనప్రత్యయ మగు "జస్", ద్వితీయాబహువచన ప్రత్యయ మగు "శస్", పంచమ్యేకవచనప్రత్యయ మగు "ఙస్", షష్ఠీబహువచనము "ఆమ్" అనునీప్రత్యయములు లోపించి యంత్యాకారమునకు దీర్ఘము వచ్చును.

౩. ద్వితీయావిభక్తిప్రత్యయ మగు "అమ్" లోపించును.

౪. తృతీయైకవచనప్రత్యయ మగు టా అను దానికి, షష్ఠీబహువచన ప్రత్యయ మగు "ఆమ్" అనుదానికి ణకారము వచ్చును.

౫. సప్తమ్యేకవచనమందు షష్ఠ్యేకవచనమందుఁ దప్పఁ దక్కినవిభక్తు లన్నిటియందు,అకారాంతశబ్దముల కొసనుండు అకారమున కేత్వంబుగలుగును.

౬. తృతీయాబహువచనప్రత్యయ మగు "భిస్" అనుదానికి "హి, హిమ్" అనునవి యాదేశ మగును.

౭. పంచమ్యేకవచనప్రత్యయ మగు "ఙస్" అనుదానికి బదులుగా త్తో, దో దు, హి, హిత్తో మొదలగునవి యాదేశము లగును.

౮. పంచమీబహువచనప్రత్యయ మగు భ్యస్ అనుదానిస్థానమందు త్తో, దో, దు, హి, హింతో, సుంతో అనునవి వచ్చును.

౯. ఙస్ అనెడిషష్ఠ్యేకవచనప్రత్యయమునకు 'స్స' అనునది యాదేశమగును.

౧౦. సప్తమ్యేకవచనప్రత్యయ మగు "ఙి" అనుదానికి బదులుగా ఎ, మ్మి అనునవి వచ్చును.

అకారాంతశబ్దముల ప్రథమాద్వితీయాతృతీయావిభక్తులు పాలీభాషలో వలెనే యుండును. కాని యిందులోఁ బ్రథమావిభక్తికి ద్వితీయావిభక్తికి నొక్కటియే రూపము. పాలీలోవలెనే ఆయ అనుచతుర్థీవిభక్తిప్రత్యయము కొన్నిపదములలోఁ గానవచ్చుచున్నది. పైనిఁ జెప్పఁబడిన ప్రత్యయములు గాక ప్రాచీన మగు పంచమ్యేకవచనప్రత్యయము మఱియొకటి పాలీలోవలెనే యిందులోఁ గూడఁ గానవచ్చుచున్నది. పాలీలో "ఆహి," అనుప్రత్యయము ఏకవచనమందు బహువచనమందుఁ గూడఁ జేర్పఁబడును. ఈ ఆహిప్రత్యయము సంస్కృతభాషలోఁ గూడ "ఉత్తరాహి, దక్షిణాహి, అనుశబ్దములయందుఁ బంచమ్యర్థమందుఁ గానవచ్చుచున్నది. ఇది తృతీయాబహువచనప్రత్యయమగు "భిస్"

ఈరీతిగా మాఱినదని మన మూహింపవలెను. సప్తమ్యేకవచనరూపము పాలీలో వలెనే ఎ అనునది.

అకారాంతపుంలింగ మగు—దేవశబ్దము.

ఏకవచనము.	బహువచనము.
ప్ర. దేవో	దేవా.
ద్వి. దేవం	దేవే, దేవా.
తృ. దేవేణ	దేవేహి, దేవేహిం.
పం. దేవత్తో, దేవాఓ దేవాఉ, దేవా హిత్తో	దేవాహింతో, దేవాసుంతో, దేవేహింతో.
ష. దేవస్స	దేవాణ, దేవాణం.
స. దేఏ, దేవేమ్మి	దేవేసుం, దేవేసు.
సం. దేవ, దేవో	దేవా.

౧. ఇదుదన్తముల అనఁగా ఇకారోకారాంతముల సు, జస్, భిస్, భ్యస్, సుప్, అను సీప్రత్యయములకు ముం దుండెడు నంత్యావర్ణమునకు దీర్ఘము వచ్చును.

౨. ప్రథమాబహువచనప్రత్యయ మగు జస్సునకు ఓకారముగాని ణో అనునదిగాని వచ్చును. మఱి కొన్నిచోట్ల జస్సు లోపించును.

౩. తృతీయాబహువచన ప్రత్యయ మగు శస్సునకు ణో వచ్చును. షష్ఠ్యేకవచనప్రత్యయ మగు జస్ అను దానికి "ణో" వైకల్పికముగా నగును.

౪. తృతీయైకవచనప్రత్యయ మగు టా అనుదానికి ణా వచ్చును. తక్కిన దంతయు అకారాంతములకువలెనే.

ఇకారాంత పుంలింగగిరిశబ్దము.

ప్ర. గిరీ	గిరిఓ. గిరిణో.
ద్వి. గిరిం	గిరిణో.
తృ. గిరిణా	గిరీహిం.
పం. గిరిదో	గిరీహింతో, గిరిసుంతో, ఇత్యాది.
ష. గిరిణో, గిరిస్స	గిరిణ, గిరిణం.
స. గిరిమ్మి	గిరీసు, గిరీసుం.

ఉకారాంత పుంలింగ గురుశబ్దము.

	ఏకవచనము.	బహువచనము.
ప్ర.	గురూ	గురూఓ, గురుణో.
ద్వి.	గురుం	గురుణో.
తృ.	గురుణా	గురూహిం.
పం.	గురుదో	గురుహింతో, ఇత్యాది.
ష.	గురుణో, గురుస్స	గురుణం, గురుణ.
స.	గురుమ్మి	గురుసు, గురుసుం.
సం.	గురూ	గురూఓ.

ఇకారాంతపుంలింగము లన్నియు గిరిశబ్దమువలెను, ఉకారాంతపుంలింగము లన్నియు గురుశబ్దమువలెను.

౧. ఋకారాంతపుంలింగశబ్దముల యంతమం దుండెడి ఋకారము సకలవిభక్తిప్రత్యయముల ముందఱ "ఆర" అని మాఱును. అందువలన ఋకారాన్తములకుఁ గూడ అకారాంతములకు వలెనే రూపములు.

౨. సు, అమ్, అనువానిముందఱఁ దప్పఁ దక్కిన సర్వవిభక్తిప్రత్యయముల ముందఱ నంత్యఋకారస్థానమందు వైకల్పికముగా ఉకారము వచ్చును. అందువలన ఉకారాంతశబ్దములకువలెనే రూపము లగును.

3. సంబోధనప్రథమావిభక్తియందు, కొనఋకారమునకు వైకల్పికముగా అకార మగును. ఉ. హేపిఅ, హేపిఅర (హేపితః.)

౪. విభక్తిప్రత్యయములముందర పితృ, భ్రాతృ, జామాతృశబ్దముల ఋకారమునకు "ఆర" అనునది వచ్చుటకు బదులుగా "అర" అని వచ్చును.

భర్తృశబ్దము—(పుంలింగము.)

ప్ర.	భత్తారో	భత్తుణో, భత్తారా.
ద్వి.	భత్తారం	భత్తుణో, భత్తారే.
తృ.	భత్తుణా, భత్తారేణ	భత్తారేహిం, భత్తుహిం.
పం.	భత్తారాదో, భత్తుణో	భత్తారహిం, భత్తుహింతో.
ష.	భత్తుణో, భత్తారస్స	భత్తుణం, భత్తారాణం.
స.	భత్తారే, భత్తారమ్మి, భత్తుమ్మి	భత్తుసు, భత్తారేసు.
సం.	హేభత్తార	హేభత్తారాః.

పితృశబ్దము.

	ఏకవచనము.	బహువచనము.
ప్ర.	పిఆ, పిఅరో	పిఅరా.
ద్వి.	పిఅరం, పిఅరో	పిఅరే, పిదుణో.
తృ.	పిఅరేణ, పిదుణా	పిఅరేహిం.
పం.	పిఅరాదో, పిదుణో	పిఅరహింతో, పిదూహింతో.
ష.	పిఅరస్స, పిదుణో	పిఅరాణం, పిదుణం.
స.	పిఅరే, పిఅరమ్మి, పిదుమ్మి	పిఅరేసు, పిదుసుం.
సం.	హేపిఅర, హేపిఅ	హేపిఅ, హేపిఅరా.

ప్రాకృతప్రకాశ, కల్పలత మొదలగు ప్రాకృతవ్యాకరణములయం దీకారాంతోకారాంత పుంలింగశబ్దముల రూపనిష్పత్తిని గుఱించి వేఱుగా నియమములు విధింపఁబడియుండలేదు, గావున నట్టివానికి ఇకారోకారాంత శబ్దములకువలెనే రూపము లని గ్రహింపవలయును. ఆచార్యహేమచంద్రుఁడు క్లీబంతము లగునీకారాంతోకారాంత శబ్దములకు సర్వవిభక్తులయందు హ్రస్వము కలుగు నని చెప్పెను.

స్త్రీలింగములు.

౧. స్త్రీలింగశబ్దనిరూపణముఁ బ్రారంభింపక మునుపు స్త్రీలింగప్రత్యయములు విచారింపఁబడును. అవి తఱుచుగా సంస్కృతభాషయందువలె నుండును. కొన్నిచోట్ల విశేషనియమములు విధింపఁబడినవి.

౨. పాణినిచే స్త్రీలింగములకు టిడ్ఢాణఞ్ ద్వయసచ్ దఘ్నచ్ మాత్రచ్ తయప్ ఠక్ ఠఞ్ కఞ్ క్వరపః (౪-౧-౧౫) అను సూత్రముచే విధింపఁబడిన ఙీప్ప్రత్యయము ప్రాకృతములో వికల్పము.

౩. జాతివాచకములకుఁ దప్పఁ దక్కిన స్త్రీలింగశబ్దముల కన్నిటికి ఙీప్ వైకల్పికముగా నగును. ఉ. కాలీ, కాలా ఇత్యాది, కుమార్యాదులకు నిత్యము; కుమారీ.

౪. ఛాయా, హరిద్రా శబ్దములకు ఙీప్ వైకల్పికము. ఉ. ఛాహా, ఛాహీ, హాలద్దా, హాలద్దీ.

౫. స్వసృ, దుహితృ, ననాంద్ృ మొదలగు ఋకారాంత స్త్రీలింగశబ్దములు స్వసా, దుహితా, మొదలగురూపముల నొంది సాంస్కృతికాకారాంత స్త్రీలింగశబ్దములవంటి రూపము గలిగియుండును.

౬. సర్వనామము లగు కిమ్, యత్, తత్ మొదలగువాని స్త్రీలింగ రూపములయందు జీప్, వైకల్పికము. ఉ. కీఓ, కాఓ.

౭. స్త్రీలింగమందు జస్, శస్, అనువాని స్థానమందు ఉత్, ఓత్ అనునవి వైకల్పికముగా నగును. హ్రస్వమునకు వైకల్పికముగా దీర్ఘమగును.

౮. టా, ఙస్, ఙి, అను ప్రత్యయములు అత్, యత్, ఇత్, లేక ఏత్ గా మాఱును. ఈ ప్రత్యయము ఆకారాంత స్త్రీలింగములయందు 'ఆత్ 'గా మాఱవు.

౯. స్త్రీలింగశబ్దముల కంతమందుండు హ్రస్వ చ్చన్నివిభక్తులయందు దీర్ఘమగును.

౧౦. ద్వితీయైకవచనప్రత్యయ మగు అమ్ అనుదానిముందఱ స్త్రీలింగ శబ్దముల కంతమందుండు దీర్ఘాచ్చుహ్రస్వ మగును.

౧౧. ఈకారాంత స్త్రీలింగములయందు సు(ప్రథమైకవచనప్రత్యయము) జస్ (ప్రథమా బహువచన ప్రత్యయము) శస్ (ద్వితీయాబహువచన ప్రత్యయము) అనువానిస్థానమం దాకారము వచ్చును.

౧౨. ఆప్ అను స్త్రీప్రత్యయముఁ జేర్చుటవలనఁ గలిగిన స్త్రీలింగశబ్దరూపముల చివరి యాకారమునకు సంబోధనలో ఏ వచ్చును. ఉ. హేమాలే.

౧౩. ఆప్ప్రత్యయాంతములు కాని యాకారాంత స్త్రీలింగశబ్దముల కీ సూత్రము పట్టదు. ఉ. హేపి ఉచ్చా.

ఆకారాంత స్త్రీలింగము—లతాశబ్దము.

ప్ర.	లదా	లదా, లదాఓ, లదాఉ.
ద్వి.	లదం	లదా, లదాఓ, లదాఉ.
తృ.	లదాఎ, లదాఇ, లదాఅ	లదాహి. లదాహిం.
పం.	లదాదో, లదాఎ	లదహింతో. లదసుంతో.
ష.	లదాఎ, లదాఇ, లదాఅ	లదాణం, లదాణ.
స.	లదాఎ, లదాఇ, లదాహ	లదాసు, లదాసుం.
సం.	హేలదే	లదాఓ.

ఇకారాంత స్త్రీలింగమగు బుద్ధిశబ్దము.

ప్ర.	బుద్ధీ	బుద్ధీ, బుద్ధిఓ, బుద్ధిఉ.
ద్వి.	బుద్ధిం	బుద్ధీ, బుద్ధిఓ, బుద్ధిఉ.
తృ.	బుద్ధీఎ, బుద్ధీఇ, బుద్ధీఆ, బుద్ధిఅ	బుద్ధీహి. బుద్ధీహిం.

	ఏకవచనము.	బహువచనము.
పం.	బుద్ధీఎ, బుద్ధీఇ	బుద్ధీహింతో, బుద్ధీసుంతో.
ష.	బుద్ధీఎ, బుద్ధీఇ, బుద్ధీఆ, బుద్ధీఅ	బుద్ధీణం, బుద్ధీణ.
స.	బుద్ధీఎ, బుద్ధీఇ, బుద్ధీఆ, బుద్ధీఅ	బుద్ధీసు, బుద్ధీసుం.

తక్కిన ఇకారాంత స్త్రీలింగము లన్నియు దీనివలెనే యని యెఱుంగవలయును.

ఉకారాంత స్త్రీలింగమగు—ధేనుశబ్దము.

ప్ర.	ధేణు	ధేణూ, ధేణూఓ, ధేణూఉ.
ద్వి.	ధేణుం	ధేణూ, ధేణూఓ, ధేణూఉ.
తృ.	ధేణూఎ, ధేణూఇ, ధేణూఆ, ధేణూఅ	ధేణూహి, ధేణూహిం.
పం.	ధేణూదో, ధేణూఇ, ఇత్యాది	ధేణూహింతో, ధేణూసుంతో.
ష.	ధేణూఎ, ధేణూఇ, ధేణూఆ, ధేణూఅ	ధేణూణం, ధేణూణ.
స.	ధేణూఎ, ధేణూఇ	ధేణూసు, ధేణూసుం.
సం.	ధేణు, ధేణూ.	

తక్కిన యుకారాంతస్త్రీలింగముల కీరీతిగానే రూపము లని యెఱుంగునది.

ఈకారాంతస్త్రీలింగము—నదీశబ్దము.

ప్ర.	నఈ, నఈఆ	నఈఓ, నఈఆ.
ద్వి.	నఇం, నఈ	నఈఓ, నఈఆ.
తృ.	నఈఎ ఇత్యాది	నఈహిం, నఈహి.
పం.	నఈఎ, నఈఆ, నఇదో ఇత్యాది	నఈ, నఈహింతో, నఈసుంతో.
ష.	నఈఎ	నఈణం, నఈణ.
స.	నఈఎ	నఈసు, నఈసుం.
సం.	నఇ, ఇత్యాది.	

ఈకారాంత స్త్రీలింగశబ్దము లన్నియు నిట్లే.

ఊకారాన్త స్త్రీలింగము—వధూశబ్దము,

ఏకవచనము.	బహువచనము.
ప్ర. వహూ	వహూ, వహూఓ.
ద్వి. వహుం	వహూ, వహూఓ ఇత్యాది.
తృ. వహూఏ, వహూఇ	వహూహి, వహూహిం.
పం. వహూదో, వహూఏ	వహూహింతో, వహూసుంతో.
ష. వహూఏ, వహూఇ	వహుణం, వహూణం.
స. వహూఏ, వహూఇ	వహూసు, వహూసుం.
సం. వహూ ఇత్యాది.	

ఋకారాంత స్త్రీలింగము—మాతృశబ్దము.

ప్ర. మాఆ	మాఆః.
ద్వి. మాఅం	మాఏ.
తృ. మాఆఇ, మాఆఅ	మాఏహిం, మాఏహి.
పం. మాఆదో, మాఆఏ	మాయాహింతో, మాయాసుంతో.
ష. మాఆఇ, మాఆఅ	మాఆణం, మాఆణ.
స. మాఆఇ, మాఆఅ	మాఆసుం, మాఆసు.
సం. మాఆ, ఇత్యాది.	

స్త్రీలింగ మగుగోశబ్దమునకు గావీ, గాఈ, అని రెండురూపములు కలవు వీని కీకారాంత స్త్రీలింగములకువలెనే రూపములు.

అకారాంతనపుంసకలింగశబ్దములు.

౧. ప్రథమవిభక్త్యేకవచనప్రత్యయ మగు "సు" అనుదానికి "మ్" వచ్చును.

౨. జస్, శస్ అనువాని స్థానమందు ఇన్, ఇమ్, లేక 'ణి' వచ్చును.

3. నపుంసకలింగశబ్దముల కన్నిటికి సంబోధన ప్రథమవిభక్తిప్రత్యయము లోపించును.

౪. శౌరసేనీభాషయందు జశ్శసులస్థానమందొక్క "ణి" అనునది యాదేశ మగును. అపభ్రంశభాషయందు జశ్శసులకు "ఇ" వచ్చును.

౫. సుప్రత్యయముముందు నపుంసకలింగశబ్దముల కంతమందుండు ఇకారమునకుఁగాని యుకారమునకుఁగాని దీర్ఘము గాదు.

అకారాంతనపుంసకలింగము—కులశబ్దము.

ఏకవచనము.	బహువచనము.
ప్ర. కులం	కులాణి, కులాఇం, కులాఇ.
ద్వి. కులం	కులాణి, కులాఇం, కులాఇ.
సం. హేకులం.	

దీనికి శేషించినరూపము లకారాంత పుంలింగశబ్దములకు వలెనే యని యెఱుంగవలయును.

ఇకారాంతనపుంసకలింగము—దధిశబ్దము.

ప్ర. దహిం, దహి	దహీణి, దహీఇం, దహీఇ.
ద్వి. దహిం, దహి	దహీణి, దహీఇ, దహీఇం.

శేషము పుంలింగమువలె.

ఉకారాంతనపుంసకలింగము—మధుశబ్దము.

ప్ర. మహుం, మహు	మహూణి, మహూఇం, మహూఇ.
ద్వి. మహుం, మహు	మహూణి, మహూఇం, మహూఇ.

సం. మహు, శేషము పుంలింగమువలెనే.

హలంతశబ్దములు.

రాజశబ్దమునకు నాలుగురూపములు కలవు. దీనిలో నుండుజకారము ణకారముగా మాఱును. సాంస్కృతికరూపమగురాజశబ్దము సప్తమివిభక్తియందుఁ బ్రథమబహువచనమందుఁ దప్పఁ దక్కిన యేకవచనములయం దంతట వాడుక చేయఁబడుచున్నది. ఉ. రాఇ, రాఇణో, రాఇణం, రణ్ణా, రణ్ణో, పాలీభాష లో నీరూపము సప్తమ్యేకవచనమందు షష్ఠీబహువచనమందుఁ గూడ వాడుక చేయఁబడుచున్నది. రెండవరూపము 'రాజ' అనునది. ఇది ప్రాకృతములో "రాఅ" అగును. ఈరూపము ప్రథమైకవచనమందుఁ దప్పఁ దక్కినవిభక్తుల యేకవచన బహువచనములయందు వాడఁబడుచున్నది. ప్రథమైకవచన బహు వచనములయందు ద్వితీయాబహువచనము తప్పఁ దక్కిన యన్నివిభక్తులయందుఁ బాలిలోఁగూడ నీరూపమే. అకారాంతశబ్దములకువలెనే దీనికి రూపములు. రాఆ, ప్రథమా బహువచనము. రాఅం, ద్వితీయైకవచనము. రాఏ, రాఆ ద్వితీయా బహువచనము. రాఏణ తృతీయైకవచనము. రాజాణ్ అనునది మూఁడవరూపము. ఇది ప్రాచీనప్రాకృతభాషలో షష్ఠ్యేకవచనముగా వాడుక చేయఁబడుచున్నది. ఇపుడు నూతనభాషలోఁ బ్రథమైకవచనమందుఁ దప్ప నితర

విభక్తులలోను నితర వచనములలోను "రాఇన" అనునది యుపయోగింపఁబడును. దీనికి "గుణిన్" మొదలగు నిన్నంతమైన శబ్దములకువలె రూపములు. రాయిణో ప్రథమాద్వితీయాబహువచనములు. రాయిణం ద్వితీయైకవచనము. రాయిణా తృతీయైకవచనము. 'రాజాన' అనునది నాలవరూపము. రాఅణ అనునీరూప మన్నివిభక్తులయందు నన్నివచనములయందు వాడుకొనఁబడుచున్నది. ఈ శబ్దరూపము పాలీభాషలో లేదు. కాని అత్తాణ అని యాత్మన్ శబ్దములోఁ గానవచ్చుచున్నది. ఆభాషలో నిది తృతీయాసప్తమీ బహువచనములయందు వ్యవహరింపఁబడుచున్నది. ప్రాకృతములో నన్నివిభక్తులయందున్నది. ఆత్మన్ శబ్ద మన్నంత మయినయితరశబ్దములు ప్రాకృతములో రాజన్ శబ్దమువలె రూపములు గలవి. శౌరసేనీభాషలో రాజశబ్దమునకు రాఅం, రాఅ" అని సంబోధనము. ఈ శబ్దరూపము మహారాష్ట్రభాషలో లేదు. శతృప్రత్యయముల కంతమందు "అంత" అనునది వచ్చును. వాని కకారాంత శబ్దములకువలెనే రూపములు. వత్, మత్ మొదలగు ప్రత్యయము లంతమందుఁ గలశబ్దములు, "వంత", "మంత" అని యగును. కొన నుండెడు తక్కిన హల్లులు లోపించును.

రాజన్ శబ్దము.

	ఏకవచనము.	బహువచనము.
ప్ర.	రాఆ	రాఆణో, రాఆ.

హేమచంద్రమతానుసారముగా నకారాంత పుంలింగశబ్దములకు వికల్పముగా అణాదేశ మగును.

	ఏకవచనము.	బహువచనము.
ద్వి.	రాఅం	రాఎ, రాఆణో.
తృ.	రణ్ణా[illegible] రాయిణా	రాఎహిం.
పం.	రాయాదో, రణ్ణో, రాఆదు, రాఇణో	రాఆహింతో. రాఇహింతో.
ష.	రణ్ణో, రాయిణో, రాఅస్స	రాఆణం, రాఇణం, రాఆణ.
స.	రాఅమ్మి, రాఎ, రాఇమ్మి	రాఎసు, రాఎసుం.
సం.	రాఆ, రాఅం ఇత్యాది.	

ఆత్మన్ శబ్దము.

	ఏకవచనము.	బహువచనము.
ప్ర.	అప్పా, అప్పాణో	అప్పాణా, అప్పాణో, అప్పా.
ద్వి.	అప్పాణం, అప్పం	అప్పాణే, అప్పణో.

	ఏకవచనము.	బహువచనము.
తృ.	అప్పాణేణ, అప్పణా	అప్పణేహిం, అప్పేహిం.
పం.	అప్పాణాఓ, అప్పణో అప్పాఓ, అప్పాదో	అప్పాణాహింతో. అప్పా హింతో.
ష.	అప్పాణస్స, అప్పణో	అప్పాణాణం, అప్పాణం.
స.	అప్పాణమ్మి, అప్పె	అప్పాణేసు, అప్పేసు.

యువన్, గ్రావన్, బ్రహ్మన్ ఇత్యాదిశబ్దముల కాత్మశబ్దమువలెనే రూపములు. ప్రాకృతకల్పలతికామతానుసారముగా భవత్, భగవత్, శబ్దముల యొక్క యంతమం దున్నతకారము లోపించి ప్రథమ విభక్త్యేకవచనములోను సంబోధన ప్రథమైకవచనమందు ననుస్వారము వచ్చును. ఉ. భవం (భవాన్) హేభవం (హేభవన్) భఅవం (భగవాన్) హేభఅవం (హే భగవన్.)

శౌరసేనీభాషలో నీనియమము మఘవచ్ఛబ్దమునకుఁగూడఁ జెల్లును. ప్రథమవిభక్త్యేకవచనమందు "దుర్వాసస్" శబ్దము దుర్వాసా అని యగును. ప్రాచ్యభాషలో భవచ్ఛబ్దస్త్రీలింగరూపము భోదీ అని యగును.

సర్వనామశబ్దములు.

ప్రాకృతములో సర్వనామములతో సంబంధించిన సాధారణనియమములు లేవు. నియమము లన్నియు విశేషస్వభావము గానే కానవచ్చుచున్నవి. అదన్త సర్వనామశబ్దములను సాధించుటకుఁ గొన్ని సాధారణనియమములు గలవు. అవియే యిచట వ్రాయఁబడుచున్నవి.

అదన్తసర్వనామనియమములు.

౧. పుంలింగమందు సర్వాదులజస్సునకు ఎకారము వచ్చును.

౨. సర్వాదిగణపఠితము లగు సర్వనామములకుఁ బుంలింగనపుంసకములలో ఆమ్ అనుదానిస్థానమందు "ఎసిమ్" అని యగును. "ఙి" అనుదానికి, స్సిమ్, మ్మి, త్థ, అనునవి వైకల్పికముగా వచ్చును.

సర్వ, విశ్వ, ఉభ, ఉభయ, డతర, డతమ, ఇతర, అన్యతర, త్వత్, త్వ, నేమ, సమ, సీమ, త్యద్, యద్, ఏతద్, ఇదమ్, అదస్, ఏక, ద్వి, యుష్మత్, అస్మద్, భవత్, కిమ్, ఇత్యాదులు సర్వాదులు.

పుంలింగ మగుసర్వశబ్దము.

ప్ర.	సవ్వో	సవ్వే.
ద్వి.	సవ్వం	సవ్వే.

ఏకవచనము.		బహువచనము.
తృ.	సవ్వేణ	సవ్వేహిం.
పం.	సవ్వదో, సవ్వత్తో	సవ్వేహింతో ఇత్యాది.
ష.	సవ్వస్స	సవ్వేసిం, సవ్వాణం.
స.	సవ్వస్సిం, సవ్వమ్మి, సవ్వత్థ, సవ్వహిం	సవ్వేసు, సవ్వేసుం.

సర్వాదులకు స్త్రీలింగమం దాకారాంతస్త్రీలింగశబ్దములకు వలెను, నపుంసకముల కకారాంతనపుంసకములకువలెను రూపము లని యెఱుంగునది. విశ్వాదిశబ్దముల కీవిధముననే రూపము లగునని యూహించుకొనవలయును. అపభ్రంశభాషయందు సర్వశబ్దమునకు "సాహ" అని రూప మగును.

పుంలింగయచ్ఛబ్దము.

ప్ర.	జో	జే.
ద్వి.	జం	జే.
తృ.	జేణ, జిణ	జేహిం.
పం.	జత్తో, జదో, జమ్హా, జాఓ	జాహింతో, జాసుంతో.
ష.	జస్స, జాస	జాణం, జేసిం.
స.	జస్సిం, జమ్మి, జహిం, జత్థ	జేసు.

యచ్ఛబ్దస్త్రీలింగమందు ఆమ్ (షష్ఠీబహువచనము) తప్పఁ దక్కిన యన్నివిభక్తులయందు "జీ" వైకల్పికముగా నగును. ఉ. జీ - జీయా, ఇత్యాది.

పుంలింగతచ్ఛబ్దము.

ప్ర.	సో	తే, దే.
ద్వి.	తం, ణం	తే, దే.
తృ.	తేణ, తిణా, ణేణ	తేహిం, ణేహిం, తాహిం.
పం.	తత్తో, తదో, తా, తమ్హా, తాఓ	తాహింతో ఇత్యాది.
ష.	తాస, సే, తస్స	తాణం, తేసిం, సి, దాణం.
స.	తస్సిం, తమ్మి, తత్థ, తహిం	తేసు ఇత్యాది.

తచ్ఛబ్దమునకు స్త్రీలింగప్రథమైకవచనమందు 'సా' అనియు, నపుంసకమందు "తం" అనియు నగును.

ఏతచ్ఛబ్ద పుంరూపములు.

ప్ర.	ఏస, ఏసో	ఏతే, ఏదే.
ద్వి.	ఏతం	ఏతే, ఏదే.
తృ.	ఏదిణా, ఏదేణ, ఏణం	ఏతేహిం, ఏదేహిం, ఏఏహిం.

ప్రాకృతభాషోత్పత్తి.

	ఏకవచనము.	బహువచనము.
పం.	ఏత్తో, ఏత్తాహో, ఏఆహో	ఏతేహింతో, ఏతేసుంతో.
ష.	ఏఅస్స, ఏదస్స, సే	సిం, ఏఏసిం, ఏదాణం.
స.	అయమ్మి, ఏత్థ, ఇఅమ్మి, ఏఅమ్మి, ఏఅస్సిం	ఏఏసు, ఏదేసు.

అదశ్శబ్ద పుంరూపములు.

ప్ర.	అమూ	అమూణో.
ద్వి.	అముం	అమూణో.
తృ.	అముణా	అమూహిం.
పం.	అమూఓ, అమూఉ	అమూహింతో.
ష.	అముణో, అముస్స	అమూణం.
స.	అముస్సి, అయమ్మి, ఇఅమ్మి	అమూసు.

ఇదంశబ్ద పుంరూపములు.

ప్ర.	ఇమో, అఅం	ఇమే.
ద్వి.	ఇమం, ణం	ఇమే.
తృ.	ఇమిణా, ఇమేణ, ణేణ	ఏహిం, ఇమేహిం, ణేహిం.
పం.	ఇదో, ఇమాదో, ఇత్తో	ఇమేహింతో.
ష.	అస్స, ఇమస్స, సే	ఇమాణం, సిం,
స.	అస్సిం, ఇమస్సిం, ఇహ, ణే	ఏసు.

యుష్మచ్ఛబ్దరూపములు.

ప్ర.	తుమం, తం, తుం, తువం, తుహ	తుజ్ఝ, తున్హ, తున్హే, ఉన్హే, తుమ్హే.
ద్వి.	తం, తుం, తువం, తుమం, తుహ, తుమే, తుఎ	వో, తుజ్ఝే, తుజ్ఝ, తున్హే, తుమ్హే.
తృ.	తుమం, తుమఇ, తుమఎ, తుమే, తుమాఇ, దే, తే, తఇ, తుఎ	తున్హేహిం, తుమ్హాహిం, ఉన్హేహి, ఉజ్ఝేహి, తుజ్ఝేహి.
పం.	తత్తో, తఇత్తో, తువత్తో, తుమత్తో, తుజ్ఝత్తో, తున్హత్తో, తుహాత్తో, తుమ్హాత్తో, తదో, తువదుహి, తుమహింతో	తున్హాహింతో, తుజ్ఝాహింతో, తుజ్ఝత్తో, తున్హత్తో, తేహింతో, డు హింతో

ఏకవచనము.		బహువచనము.
ష.	తుహ,తుజ్ఝ,తుమ్హ,తుఇ,తు, తె, తుహ్మ-తుహ, తుహం, తువ, తుమ, తుమే, తుమాఇ, తే, తుహ్మ	వో, భే, తుజ్ఝ, తుహ్మాణ, తువాణ, తుహ్మాణ, తుమాణ, తుహాణ, ఉహ్మాణ, ఇత్యాది.
స.	తఇ,తఏ,తుమఏ,తుమే,తుమాఇ, తుమ్మి, తుమమ్మి, తువమ్మి, తుహమ్మి,తుజ్ఝమ్మి,ఇత్యాది	తుసు,తుహ్మేసు,తుహ్మాసు,తుఇసు, తుపసు, తుహేసు, ఇత్యాది.

మాగధీభాషయందు యుష్మచ్ఛబ్దమునకు తుప్పం, తుహ్మి అని రెండు రూపము లాదేశముగా వచ్చును.

శౌరసేనీభాషయందు యుష్మచ్ఛబ్దరూపములు.

ప్ర. ద్వి.	తుమం	తుహ్మే.
తృ.	తుఏ	తుహ్మేహిం.
పం.	తుహ్మాదో	తుహ్మాహింతో.
ష.	తే, దే	తహ, తుహ్మ, తుహ్మాణం.
స.	తఇ	తుహ్మేసుం.

అపభ్రంశభాషయందు యుష్మచ్ఛబ్దరూపములు.

ప్ర.	తుహ	తుహ్మే, తుహ్మాఇం.
ద్వి.	తఇం, పఇం	తుహ్మేహిం; తుహ్మ.
పం.	తఉహాోంత, తద్రుహాోంద, (ఆమి) తుహ్మహం, సుపి (తుహ్మాసుం)	తుహ్మం.

కింశబ్దరూపములు (పుంలింగము.)

ప్ర.	కో	కే.
ద్వి.	కం	కే.
తృ.	కిణా, కేణ	కేహిం.
పం.	కీణో,కీస,కహ్మా. కత్తో,కదో	కేహింతో ఇత్యాది.
ష.	కాస, కస్స	కాస, కేసిం, కాణం.
స.	కహిం, కస్సిం, కమ్మి, కత్థ	కేసు ఇత్యాది.

కాహే, కాలా, కఇఆ అనురూపములు కాలార్థమునందు వాడుక చేయఁబడును.

అస్మచ్ఛబ్దరూపములు.

	ఏకవచనము.	బహువచనము.
ప్ర.	అహం, అహమ్మి, అమ్మి, అమ్హి, హం, అహయం, మ్మి	భే, వఅం, అమ్హ, అమ్హే, అమ్హో, మో.
ద్వి.	ణేణం, మి, అమ్మి, అమ్హం, మం, మమం, మిమం, అహం	అమ్హే, అమ్హా, ణో, ణే, అమ్హ.
తృ.	మిమే, మమం, మమఏ, మఏ, మమాఇ, మఇ, ఇణో, మఆి	అమ్హేహిం, అమ్హ, అమ్హాంహి, ణే.
పం.	మఇత్తో, మమత్తో, మత్తో, మహత్తో, మమహ్యాత్తో, మత్తదో, మమమహి, ఇత్యాది	మమత్తో, అమ్హత్తో, మమాహింతో, మమాసుంతో, మమేసుంతో, అమ్హేహింతో.
ష.	మే, మమ, మాఇ, మహ, మహం, మహ్యా, మహ్యాం, అమ్హ, అమ్హం	ణే, ణో, మహ్య, అమ్హ, అమ్హం, అమ్హే, మమ, అమ్హాణం.
స.	మి, మఇ, మమాఇ, మఏ, మే, అమ్హమ్మి, మమమ్మి, మహమ్మి	అమ్హేసు, మమేసు, మహేసు, మఏసు, అమ్హాసు, మమసు.

శౌరసేనీభాషయం దస్మచ్ఛబ్దరూపములు.

ప్ర.	హీ, అహం	అమ్హే, వయం.
ద్వి.	మం	అమ్హే.
తృ.	మఏ	అమ్హేహిం.
పం.	మత్తో, మమాదో	అమ్హేహింతో.
ష.	మే, మమ, మహ	అమ్హ, అమ్హాణం.
స.	మఇ, మఏ	అమ్హేసు.

మాగధీభాషయందు అహం అనుదానికి హగే - హకే అనురూపము దేశ మగును.

అపభ్రంశభాషలో అస్మచ్ఛబ్దరూపములు.

ప్ర.	హఉ	అమ్హే, అమ్హఇ.
ద్వి.	మఇ	అమ్హే, అమ్హఈ.
తృ.	మఇ	అమ్హేహి.
పం.	మహు, మహ్యా	అమ్హేహింతో.

	ఏకవచనము.	బహువచనము.
ష.	మహు, మహ్యా	అమ్హహే.
స.	మఇ	అమ్హాసు.

ద్విశబ్దరూపములు.

ప్ర—దో, దువే, దోణి, దేణి, దుణి, విణి. ద్వి—దో, దువే, దోణి, వేణి, దుణి, విణి. తృ—దోహిం, దోహి, విహి. పం—దోహింతో, వేహింతో. ష—దోణహం, దోణం, వేణం. స—దోసు, వేసు

త్రిశబ్దరూపములు.

ప్ర—తిణి. ద్వి—తిణి. తృ—తీహిం. పం—తీహింతో. ష—తిణం. స—తీసు.

చతుశ్శబ్దరూపములు.

ప్ర—చత్తారో, చఉరో. ద్వి—చత్తారో, చఉరో, చత్తారి. తృ—చఊహిం. పం—చఊహింతో. ష—చఉణ్హాం. స—చఉరు.

సంఖ్యావాచకము లగుశబ్దము లన్నియు నకారాంతములవలెనే విభక్తిరూపములఁ గలిగియుండును. పంచశబ్దమునకు స్త్రీలింగమందు "ఆప" అని రూప మగును.

తిజన్తములు.

౧. క్యజ్, యఙ్, మొదలగుప్రత్యయములనుగుఱించి యీప్రాకృతభాషలో విశేషనియమములు లేవు. హేమచంద్రుఁడు మాత్రము "క్యజోర్య లుక్" క్యజ్‌లో యకారము లోపించు నని చెప్పెను. ఉ. గురూఆఇ - (అగురుర్గురుర్భవతి).

౨. సంస్కృతభాషలో ధాతువులకు భ్వాది, అదాది, జుహోత్యాదిఅను గణభేద మున్నట్లు ప్రాకృతములో లేదు. అన్నిధాతువులు నేకరూపముగా నిష్పన్న మగును.

3. ఆత్మనేపదిపరస్మైపదిభేదము లేదు.

వర్తమానకాలప్రత్యయములు.

ప్ర. పురుషము	ఇ	న్తి, న్తె, ఇరే.
మ. పురుషము	సి	ఇత్థా, హ.
ఉ. పురుషము	మి	మో, ము, మా.

౪. అకారాంతము లగునాత్మనేపదిధాతువులకుఁ బ్రథమపురుషమధ్యమ పురుషంబులయందు ఇ, సి అనువానికి బదులుగా యథాసంఖ్యముగా ఏ, సే అనునవి వైకల్పికముగా నాదేశమగును. ఉ. తువరఏ - తువరసే, (త్వరతే - త్వరసే).

౫. ఉత్తమపురుషప్రత్యయ మగు "మి" అనునది పర మగునపు డకారాంతధాతువు లయకారమునకు వైకల్పికముగా ఆకారము వచ్చును. ఉ. హసామి, హసమి ఇత్యాదులు.

౬. మో, ము, మా అనునవి పరమయినపుడు ధాతువుయొక్క కొన యకారమునకు 'ఇ' గాని 'ఆ' గాని వచ్చును. ఉ. హసిమో, హసామో, హసిము, హసేము ఇత్యాదులు.

అకారాన్తధాతువులకు వర్తమానకాలమందు
భణధాతువు రూపములు.

ప్ర. పు. భణఇ, భణఏ	భణన్తి, భణన్తే, భణిరే.
మ. పు. భణసి, భణసే	భణఇ, భణిత్థా.
ఉ. పు. భణామి, భణము	భణామో, భణిమో, భణేమో.

అసధాతురూపములు.

ప్ర. పు. అచ్ఛఇ, అత్థి	అచ్ఛంతి, అత్థి.
మ. పు. సి, అచ్ఛసి, అత్థి	అత్థి, అచ్ఛిత్థా, అచ్ఛహ.
ఉ. పు. మ్హి, అత్థి, అచ్ఛామి	మ్హో, మ్హా ఇత్యాది.

౭. అకారాన్తధాతువుల కన్నివచనములయందు నన్నిపురుషములయందుఁ బ్రత్యయములకు మారుగా లఙ్, లిఙ్, లిట్టులయందు హీ, సీ, హీఅ అనునవి వచ్చును. ఉ కాసీ, కాహీ, కాహీఅ (అకార్షీత్, అకరోత్, చకార ఇత్యాది). ఠాసి, ఠాహీ, ఠాహీఅ (అస్థాత్, అతిష్ఠత్, తస్థౌ).

౮. హలంతధాతువులకు భూతార్థకములయం దనఁగా లఙ్, లిఙ్, లిట్టులయందు "ఇయ" అనునది వచ్చును. ఉ. గేణ్హీఅ (అగ్రహీత్, అగృహ్ణాత్, జగ్రాహ).

౯. అసభువి యనుధాతువునకు భూతార్థమందు "ఆసి" "అహేసి" అనునవి వచ్చును.

భవిష్యత్తులోఁ జేర్పఁబడు తిప్ మొదలగు ప్రత్యయముల కీదిగువ వ్రాసిన రూపములు వచ్చును.

ప్ర. పు.	హిఇ	హిన్తి, హిన్తే, హిరే.
మ. పు.	హిసి	హిత్థ, హిహ.
ఉ. పు.	హిమి, హామి, స్సామి, స్సమ్	హిస్సా, హిహా.

లృట్టులో ధాతురూపములలో భూధాతువు.

ప్ర. పు.	హోహిఇ, (భవిష్యతి, భవితా వా)	హోహిన్తి, (భవిష్యన్తి, భవితారో వా),
మ. పు.	హోహిహి, (భవిష్యసి)	హోహిత్థా, హోహిహా, (భవిష్యథ.)
ఉ. పు.	హోహిమి, హోస్సామి, హోస్సం, (భవిష్యామి)	హోహామో, హోస్సామో, (భవిష్యామః.)

కృధాతురూపములు.

ప్ర. పు.	కాహిఇ, (కరిష్యతి, కర్తా అకరిష్యత్)	కాహిన్తి, (కరిష్యన్తి, కర్తారః, అకరిష్యన్త.)
మ. పు.	కాహిసి, (కరిష్యసి).	కాహిత్థా, (కరిష్యథ.)
ఉ. పు.	కాహం, కాహిమి	కాఇమో.

హసధాతురూపములు.

ప్ర. పు.	హసిహి	హసిహిన్తి.
మ. పు.	హసిహిసి	హసిహిత్థా.
ఉ. పు.	హసిస్సం	హసిస్సామో, హసిహామో.

శ్రుధాతురూపములు.

ప్ర. పు.	సోచ్ఛిఇ, సోచ్ఛిహిఇ, (శ్రోష్యతి)	సోచ్ఛిన్తి, సోచ్ఛిహిన్తి, (శ్రోష్యంతి.)
మ. పు.	సోచ్ఛిసి, సోచ్ఛిహిసి, (శ్రోష్యసి)	సోచ్ఛిత్థా (శ్రోష్యథ.)
ఉ. పు.	సోచ్ఛమ్, (శ్రోష్యామి)	సోచ్ఛిమో, సోచ్ఛిహిమో, (శ్రోష్యామః.)

లోట్, విధిలిఙ్

ప్ర.	పు.	ఉ	న్తు.
మ.	పు.	సు, హి	హ.
ఉ.	పు.	ము	మో.

హసధాతురూపములు.

ప్ర.	పు.	హసఉ, (హసతు, హసేత్)	హసన్తు, హసేన్తు, (హసన్తు, హసేయుః.)
మ.	పు.	హససు, హసఇ, హస, హసేజ్జసు, హసేజ్జహి, హసేజ్జే, (హస, హసేః)	హసహ, (హసత, హసేత)
ఉ.	పు.	హసను,(హసాని,హసేయం)	హసామో,(హసామ,హసేమ.)

౧. వర్తమానము, భవిష్యత్తు, విధిలిఙ్, లోట్, వీనియందు వచ్చు ప్రత్యయములకు జ్జ, జ్జా అను నాదేశములు వికల్పముగా నగును. హేమచన్ద్ర మతానుసారముగా నీసూత్ర మదన్తధాతువులకే చెల్లును. ఉ. హసేజ్జ-హసేజ్జా, (హసతి - హసిష్యతి, హసతు - హసేత్, ఇత్యాది.)

౨. వర్తమానమందు, భవిష్యత్తునందు, విధిలిఙ్ లోట్టులయందు ధాతువునకుఁ బ్రత్యయమునకుమధ్యను జ్జ, జ్జాఅను నాదేశములు వికల్పముగా నగును. ఉ. హోజ్జఇ - హోజ్జాఇ, (భవతి - భవిష్యతి, భవతు - భూయాదిత్యాది.)

3. శతృప్రత్యయమునకు "న్త" అనియు, శానచ్ప్రత్యయమునకు "మాణ" అనియు నాదేశ మగును. ఉ. పఢన్తో - పఢమాణో, హసన్తో - హసమాణో, (పఠన్ - హసన్.)

౪. స్త్రీలింగమందు శతృశానచుల కీకారాదేశ మగును. ఉ. న్తీ - మాణాచ.

౫. వర్తమానము, విధిలిఙ్, శతృ అనువానికిఁ బరముగా నున్నయాకారమునకు వైకల్పికముగా నెకారాదేశ మగును. ఉ. హసేఇ - హసఇ, (హసతి) హసేఉ - హసఉ (హసేత్) శతృ - హసేన్తో, హసంతో (హసన్) కొన్నిచోట్ల నీయేకారము రాదు. ఉ. జఅఇ (జయతి) మఱికొన్నిస్థలములయందాకారము వచ్చును. ఉ. సుణాఉ (శృణోతు.)

భావకర్మార్థములు.

౧. భావకర్మార్థములయందు విధింపఁబడిన "యక్", అనుదానిస్థావమందు ఇఅ ఇజ్జ అనునవి యాదేశ మగును. ఉ. హసిఅఇ-హసిజ్జఇ (హస్యతే).

౨. భావకర్త్రార్థములయందు "దృశ్" ధాతువునకు "దీశ" అనియు, వచ్ ధాతువునకు "వుచ్చ" అనియు నాదేశ మగును. ఉ. దీసఇ (దృశ్యతే) వుచ్చఇ (ఉచ్యతే)

౩. క్త్వా, తుమ్, తవ్య, భవిష్యత్, వీనియందుఁ బ్రత్యయము పరమయి యుండఁగా నాకారమునకు నెకారము నికారము వచ్చును. ఉ. హసేఊణ, హసిఊణ, (హసిత్వా) హసేఉం, హసిఉం, (హసితుం) హసేఅవ్వం, హసిఅవ్వం, (హసితవ్యం.)

౪. క్తప్రత్యయము పరమై యుండఁగా నాకారమునకు నికార మగును. ఉ. హసిఅం (హసితం.)

ణిజన్తము.

౧. 'ణి' యొక్క స్థానమందు ఏత్, ఆవ, ఆవె, అత్, అనునవి యాదేశ మగును.

౨. క్తప్రత్యయమునందు, భావకర్త్రార్థములయందు విధింపఁబడిన ప్రత్యయము పరమయియుండఁగా "ణి"కి లోపము కలుగును. అట్లు లోపము రాని సమయమున "అవి"అను నాదేశము కలుగును. ఉ. కారిఅం, కరావిఅం, (కారితం) హాసిఅం, హసావిఅం (హసితం) సోసిఅం, సోసవిఅం, (శోషితం) కారీఅఇ, కరావీఅఇ, కారిజ్జఇ, కరావిజ్జఇ, (కార్యతే.)

-ఇట్లు ప్రాకృతభాషావ్యాసము ముగిసినది.

తేటగీతము.

విజయనగరాధినాథ శ్రీవిజయరామ, గజపతీంద్రవినిర్మిత గడన కెక్కు
నాంగ్లభాషాకళాశాల నమరభాష, బాలురకు నేర్పునేపుఁ బడసినాఁడ
మేడెపల్లన్వవాయుఁడ మితమతుండ, వేంకటాచార్యుఁడ బుధపదహితనతుఁడఁ
బ్రాకృతంబున జ్ఞానంబుఁ బడయఁగోరు, వారి కీకిట లఘురీతి వ్యాస మొకటి
వ్రాసి యర్పించితిని సుధీవ్రాత మిందుఁ, దప్పులను దిద్ద వేఁడెద దయను బూని.

మేడేపల్లి వేంకటరమణాచార్యులు.